సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శనివారం 19 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 201
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్

### సీఎం రేవంత్‌పై కేటీఆర్ మరోమారు విమర్శలు

ఖమ్మం,జూలై18(సాక్ష్యం): తనపై టన్నుల కొద్దీ కేసులు పెట్టారని.. చివరికి గుండు సూదంత ఆధారం చూపలేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఖమ్మంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ నేతలతో కలిసి మాట్లాడారు. ధైర్యం ఉంటే ఏం ఆధారాలు ఉన్నాయో బయట పెట్టాలని డిమాండ్

మిగతా 2 లో..



## కర్నాటక సిఎం సిద్ధరామయ్య కీలక నిర్ణయం

### అభివృద్ధి కింద ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్

బెంగళూరు,జులై18(సాక్ష్యం): కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్ విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారు. దీంతో ఎమ్మెల్యేలంతా ఆనందంగా ఉన్నారు. నియోజకవర్గంలో తమ కోరుకున్న విధంగా

మిగతా 2 లో..



# పాలమూరుకు అన్యాయం





- ఉమ్మడి ఎపికన్నా.. కేసీఆర్ హయాంలోనే దోపిడీ
- పాలమూరు ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడు
- అక్కున చేర్చుకుని ఎంపిగా గెలిపిస్తే మోసం చేసిండు
- కేసీఆర్ మోసపూరిత విధానాల వల్లనే పాలమూరు వెనకబాటు
- శ్రీశైలం నిర్వాసితులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- కాళేశ్వరం మూడేళ్లకే కూలడం నిర్లక్ష్యం కాదా
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- కేసీఆర్ పాలనపై ఘాటు విమర్శలు చేసిన సీఎం రేవంత్

కొల్లాపూర్,జులై 18(సాక్ష్యం): తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. పాలమూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా

మిగతా 2 లో..

## రాసిపెట్టుకో.. మరో పదేళ్లు మాదే అధికారం

### పాలమూరు ప్రాజెక్టులను పూర్తిచేసి చూపిస్తా

### పాలమూరును పచ్చగా చేసిచూపించే బాధ్యత తీసుకున్నా

### కొల్హాపూర్ పర్యటనలో సీఎం రేవంత్ ఉద్ఘాటన

కొల్హాపూర్,జులై 18(సాక్ష్యం): పదేళ్లపాటు తానే అధికారంలో ఉంటానని, పాలమూరుప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు- దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

మిగతా 2 లో..

# మూమునూరు ఎయిర్‌పోర్టుకు సహకరించని కేసీఆర్

- వేగంగా కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ పనులు
- నేడుపనుల పరిశీలనకు వస్తున్న మంత్రి అశ్వినీ వైష్ణవ్
- యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిసి పొడిగింపునకు ఆమోదం
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది. కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్ల నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నామని అన్నారు.

హైదరాబాద్,జులై 18(సాక్ష్యం): హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ కూడా రూ.200 కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు- పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయి. జోధ్‌పూర్, కచ్, అహ్మదాబాద్‌కు నేరుగా రైలు సర్వీసులు వస్తాయి. ఎంఎంటీఎస్‌ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించాం. ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆ నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాం నుంచి వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ కావాలని అనేక పోరాటాలు జరిగాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తుచేశారు. కోచ్ ఫ్యాక్టరీ సమస్య

మిగతా 3 లో..

## ఛత్తీస్‌ఘడ్ మద్యం కుంభకోణం కేసు

### మాజీ సీఎం బఘేల్ నివాసంలో ఈడీ సోదాలు

### సీఎం తనయుడు చైతన్య బఘేల్ అరెస్ట్



రాయ్‌పుర్,జూలై18(సాక్ష్యం): ఛత్తీస్‌గఢ్‌లో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులో ఇడి దూకుడు పెంచింది. ఈ క్రమంలో మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపేశ్ బఘేల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ గట్టి షాకిచ్చింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయన కుమారుడు చైతన్య బఘేల్‌ను ఈడీ శుక్రవారం అరెస్టు చేసింది. ఉదయం బఘేల్ నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు.. అనంతరం చైతన్యను కస్టడీలోకి తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్

మిగతా 3 లో..


# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

### లోతట్టు ప్రాంతాలు జలమయం



హైదరాబాద్,జులై 18(సాక్ష్యం): నగరంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నగరం మొత్తం మేఘావృత్తం అయింది. కాసేపటికే భారీ వాన కురిసింది. దీంతో ప్రధాన రహదారులన్ని జలమయం అయ్యాయి. ఫలితంగా రోడ్లపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. ఉప్పల్‌లో రోడ్డుపైకి భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఉప్పల్ స్టేడియం నుంచి హబ్సిగూడ వరకూ ట్రాఫిక్ నిలిచిపోయింది. యూసుఫ్‌గూడ, కృష్ణానగర్ ప్రాంతాల్లో కొన్ని చోట్ల మ్యాన్‌హోల్స్ తెరుచుకున్నాయి. కాగా, జిహెచ్‌ఎంసి పరిధిలో రాత్రి వరకూ భారీ వర్షం కురిసే

మిగతా 3 లో..




# జలవివాదాలపై విషం చిమ్ముతున్న బీఆర్ఎస్



- సమస్య పరిష్కారానికి కేంద్రం కట్టుబడి ఉంది
- ఫోన్ ట్యాపింగ్‌తో జల్సాలు చేసిన కేసీఆర్
- విరుచుకుపడ్డ కేంద్రమంత్రి బండి

జనగామ,జులై 18(సాక్ష్యం): జలవివాదాలు పరిష్కరించాలని కేంద్రం చొరవ తీసుకుంటే బిఆర్ఎస్ విషం చిమ్ముతోందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ జల వివాదం పరిష్కంచాలని ప్రయత్నిస్తే తప్పుపడుతున్నారని మండిపడ్డారు. నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతామని స్పష్టం చేశారు. ఈ సమస్యను జల వివాదం కమిటీ- పరిష్కరిస్తుందని చెప్పుకొచ్చారు. నీటికి సంబంధించి

మిగతా 2 లో..

## బీసీ సీఎంను చేసే దమ్ముందా?

- అలా చేస్తే.. నేనూ రాజీనామా చేస్తా
- సీఎం రేవంత్‌కు బీజేపీ అధ్యక్షుడు రామ్ సవాల్

మెదక్,జులై 18(సాక్ష్యం): బీజేపీ బీసీల పార్టీ అని, ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా బీసీ వర్గానికి చెందినవారని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్

మిగతా 2 లో..



# సంపాదకీయం

## భేతాళ కథల్లా బిఆర్ఎస్ అవినీతి!

కాళేశ్వరంపై కట్టుకథలు...ఫోన్ ట్యాపింగ్‌పై పిట్టకథలు....కారు రేసింగ్‌పై దబాయింపులు..అప్పులపై కాలర్ ఎగిరేతలు...ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అవినీతి కథలు భేతాళ కథల్లా తోసుకుని వస్తున్నాయి. కెసిఆర్ కుటుంబ పాలనలో జరిగిన అవినీతి లేదు. వారి బాగోతం అంతాఇంతా కాదు. అవన్నీ పక్కన పెట్టి మళ్లీ అధికారంలోకి రావడమెలా అన్నదే ఇప్పుడు వారు వేసుకున్న స్కెచ్. ప్రజలను మరోమారు బురిడీ కొట్టించాలి. తెలంగాణ సెంటిమెంట్‌ను రగిలించాలి. ఈ పద్దతిలో బిఆర్ఎస్ రాజకీయాలు నడుస్తున్నాయి. పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, అక్రమంగా వేలకోట్లు సంపాదించి...రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. రేవంత్‌ను విమర్శించడం, కాంగ్రెస్‌ను విమర్శించడంపనిగా పెట్టుకున్నారు. గంటకో అంశంతో తెరపైకి వస్తున్నారు. ఓ వైపు కెటిఆర్, మరోవైపు హరీష్ రావు..మధ్యలో కొందరు అప్పుడప్పుడూ వస్తుంటారు. వీరికంతా ఒకటే..విమర్శలతో ప్రభుత్వాన్ని ఇద్దాం చేయాలి. మరీముఖ్యంగా గద్దెనెక్కాలి అన్న యావ. మరీముఖ్యంగా కెటిఆర్ ఈ విషయంలో చాలా తొందరగా ఉన్నారు. అందుకే మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతితో మునిగి తేలిన వారికి అధికారలేమి ఒక్కపోతగా మారింది. దీనిని భరించలేక పోతున్నారు. 18 నెలలు దాటడంతో ఇంకెంతకాలం అన్న రీతిలో అసహనపాలు పడుతున్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. కాంగ్రెస్ అవినీతి చేస్తే విమర్శించాల్సిందే. కానీ అవినీతిపరులు కాదు. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. విచారణలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. వాటికి సమాధానం చెప్పే దైర్యం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత నాటి కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయం అందించాలని సర్కార్ నిర్ణయించి అమలు చేస్తోంది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. అప్పుడే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తాముంటే బంగారం తాపడం చేస్తే.. కాంగ్రెస్ వాళ్లు కరగనాకేసినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్న విషయాన్ని గమనించడం లేదు. అధికారమత్తులో పదవారికి ప్రజల ఈసడింపులు కనిపించడం లేదు. ఉతికి ఆరేసినట్లు ఓడించినా బుద్ది తెచ్చుకోవడం లేదు. కొందరు ఎమ్మెల్యేలు జారుకున్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆదిని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్ల అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచారణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై విచారణ జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమన్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా కమిషన్ ముందు తన వాదన వినిపించ వచ్చు. కాళేశ్వరం అవినీతితో ఇప్పటికే ఇంజనీర్లు పట్టుబడ్డారు. వారే వేలకోట్లు పోగేస్తే..ఇక అసలునాయకులు ఎంత బొక్కారో ప్రజలు గమనించాలి. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఇక్కడ కాంగ్రెస్‌తో ప్రేమతో పట్టం కట్టలేదని గుర్తించాలి. ముందుగా అర్థంచేసుకోవాలి బిఆర్ఎస్‌ను సాగనంపే ప్రక్రియలో కాంగ్రెస్‌కు ఓటేశారు. ఈ విషయం తెలుసుకోకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఏకకాలంలో రుణమాఫీ చేసి చూపారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. అది కూడా అరకొర రైతులకే లబ్ది చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది. రైతు బీమా కింద నగదును అందజేశారంటే ఎంతమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారో అర్థం అవుతుంది. ఇంతేగాక రైతులకు సంకెళ్లు వేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది.ప్రాజెక్టుల రీడిజైన్, నూతన ప్రాజెక్టుల నిర్మాణాల పేరిట రైతుల నుంచి భూములు లాక్కుని వారిని బజారున పడేసిన పాపం కూడా బీఆర్ఎస్‌కే దక్కుతుంది. నష్ట పరిహారం అడిగితే లాఠీలతో సమాధానం చెప్పిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారు. అదేమంటే ఆస్తులు సమకూర్చామని చెబుతున్నారు. ఆస్తులు మాత్రం కెసిఆర్ కుటుంబసభ్యులు సమకూర్చుకున్నట్లుగా ఉంది. అప్పులను తగ్గించుకుంటూ..వడ్డీల భారన్నా తగ్గించేలా ప్రణాళికలు వేయాల్సిందే. అలా చేయకుంటే కాంగ్రెస్ కూడా మూల్యం చెల్లించుకోక తప్పదు. అప్పులు తగ్గించుకునే క్రమంలో కొన్న పథకాల అమలును కూడా సమీక్షించాలి. గుదిబండ పథకాలకు పాతరేయకుంటే తెలంగాణ మరింతగా అప్పుల్లో కూరుకుపోగలదు.

## దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం

**మహిళలకు ఈ ప్రభుత్వ హయాంలోనే ప్రతిరోజ బతుకమ్మ పండుగే,**

**మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి**

**మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 18 (సాక్ష్యం న్యూస్): మహబూబాబాద్ పట్టణంలోని యశోద గార్డెన్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు, బ్యాంకు లింకేజ్, రుణాలు లోన్ బీమా పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యమని అన్నారు. ఇందులో భాగంగా మహిళలకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, బస్సులు, పెట్రోల్ పంపుల నిర్వహణ బాధ్యత, అప్పగించి వారికి తోడ్పాటునందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ నియోజకవర్గంలో 4 మండల సమాఖ్యలు, 204 గ్రామా సంఘాలు, 5243 స్వయం సహాయక బృందాలకు 55,278 మంది సభ్యులతో ఏర్పాటు చేయడం జరిగింది.





బ్యాంకు లింకేజ్ ద్వారా (3033) గ్రూపులకు 241.58 కోట్ల రూపాయల ఋణాలు మంజూరి (10652) గ్రూపులకు 11.58 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు మంజూరి చేయడమైనదని, 2410 ఎంటర్ ప్రైజెస్ ఏర్పాటు చేయడమైనదని, 4 ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ లు ఏర్పాటు చేయడమైనదని 1 మిల్క్ పార్లరు, మొబైల్ ఫిష్ విక్రయ కేంద్రం ఏర్పాటు చేయడమైనదని, 1 ఆర్.టి.సి బస్సు మహబూబాబాద్ మండలానికి మంజూరి అయినదని నెలకు రూ. 69,468/- అద్దె సంబంధిత మండల సమాఖ్యకు చెల్లించుట జరుగుతున్నదని, (35,206) స్కూల్ యూనిఫాంలు (241) మంది మహిళా టైలర్లతో కుట్టించడం జరిగిందని, లోన్ బీమా క్రింద (31) క్లెయిమ్ లకు గాను 27.43 లక్షల రూపాయలు మంజూరి చేయడమైనదని, సంఘ సభ్యురాలు ఏదైనా కారణంచే చనిపోయిన ఆమె అప్పు గరిష్టంగా 2.00 లక్షల వరకు మాఫీ చేయబడునని ప్రమాద భీమా క్రింద (4) క్లెయిమ్ కు గాను రూ.40.00 లక్షలు మంజూరి చేయడమైనదని (సంఘ సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోయిన / శాశ్వత అంగవైకల్యం (100%) జరిగితే, రూ.10.00 లక్షల వరకు మంజూరిచేయబడునని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ గా మహిళా సంఘ సభ్యులను నియమించి (34) స్కూల్లలో 2.98 కోట్ల రూపాయలకు సంబంధించిన నిర్మాణ , నిర్వహణ పనులను అప్పగించడం జరిగిందన్నారు. 14 మార్కెటింగ్ సెంటర్ల ద్వారా రబీ-2025 సీజన్లో 1.54 లక్షల క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేయడం ద్వారా 50.84 లక్షల రూపాయల కమిషన్ పొందడం జరిగినదని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డీఓ కృష్ణవేణి, డి.ఆర్.డి.ఓ మధుసూదన రాజు, స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్, ఎం.పి.డి.ఓ తదితరులు పాల్గొన్నారు.

## రాసిపెట్టుకో.. మరో పదేళ్లు మాదే అధికారం

మొదటిపేజీ తరువాయి..

చంద్రబాబు నాయుడును రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను రద్దు చేసుకోవాలని, అందుకు సహకరించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. సహకారం లేకపోతే పోరాటం తప్పదని సీఎం హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం నా బాధ్యత అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాదు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ గుండె, నీ కొడుకు గుండె మీద కూడా రాసుకోవాలని.. మరో పదేళ్లు నేనే సీఎంగా ఉంటానని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. నీకు దుఃఖ మొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం. కానీ తెలంగాణ ప్రజల కోసం మేము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలంగా మారి, రైతుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని జటప్రోలులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా, పాలమూరు ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఈ సందర్భంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ స్కూల్ విద్యార్థులకు ఆధునిక విద్య, సౌకర్యాలతో ఉజ్వల భవిష్యత్తును అందించనుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిగా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్‌లోగా భూసేకరణ పూర్తి చేసి, కృష్ణా జలాలను పొలాలకు తీసుకొస్తామని అన్నారు. మా పొలాల్లో కృష్ణా నీళ్లు పారుతుంటే, కొందరు దీనిని ఓర్చుకోలేకపోతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు విషం చిమ్ముతున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. పాలమూరు పచ్చగా మారితే, రైతులు సంతోషంగా ఉంటారని, అది కొందరికి కడుపుమంటగా ఉందని రేవంత్ అన్నారు. పాలమూరు పచ్చగా మారాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్యం కోసం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రైతులకు రుణమాఫీ, మహిళలకు సాధికారత, ప్రాజెక్టుల పూర్తితో పాలమూరు కొత్త ఒరవడిని సాధిస్తుందని రేవంత్ హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు- సీఎం రేవంత్ తెలిపారు. 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేశామని, వరి పండించిన రైతులకు బోనస్ కూడా ఇస్తున్నామని చెప్పారు.

# పాలమూరుకు అన్యాయం

మొదటిపేజీ తరువాయి..

కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. కేసీఆర్ మోసపూరిత పాలన వల్లే పాలమూరు ప్రాంతం వెనుకబడింది. 98వ జీవోలో నిర్వాసితుల సమస్యను ఆయన పట్టించుకోలేదు. శ్రీశైలం ప్రాజెక్టు కారణంగా ఇళ్లు కోల్పోయిన ప్రజలకు సాయం చేస్తానని చెప్పి మోసం చేశాడని అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చి, దానిని కూడా విస్మరించారని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ సరైన చర్యలు తీసుకోలేదని, 2019లో కాళేశ్వరం నిర్మించి 2023లో కూలిపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. జూరాల రిపేర్లను పట్టించుకోకపోవడాన్ని కూడా విమర్శించారు. పాలమూరులోని దళిత, ఆదివాసీ పిల్లల విద్య కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను నిర్మిస్తున్నాం. ఈ ప్రాంత అభివృద్ధి మా ప్రాధాన్యం అని సిఎం అన్నారు. కాంగ్రెస్ 14 సీట్లు గెలిచి ఉంటే మరిన్ని మంత్రిత్వ స్థానాలు వచ్చేవని చెప్పారు. కేసీఆర్ పాలనలో పాలమూరుకు అన్యాయం జరిగిందని ఆయన మరోసారి స్పష్టం చేశారు. 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే పాలమూరు పచ్చబడేది, కానీ ఆయన 10 ఏళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపారు. సీఎం అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమిటి.. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ ఎందుకు మాట తప్పారు. అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా? ఇప్పుడు దుఃఖం వస్తోందని కేసీఆర్ అంటున్నారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు- వస్తుంటే దుఃఖం వస్తోందా? పాలమూరు బిడ్డ 20 ఏళ్లు సీఎంగా ఉండాలని ఈ జిల్లా కంకణం కట్టుకున్నందుకు దుఃఖమొచ్చిందా? పాలమూరు వాసులు చేపలు పట్టుకోవాలి.. చెప్పులు కుట్టుకోవాలా? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలా? పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు? కేసీఆర్‌కి మద్దతిస్తున్న ఆ పార్టీ జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలి. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు- ఖర్చు చేశారు. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్నగుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడని అంటూ ఘాటు విమర్శలుచేశారు.

## లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్

మొదటిపేజీ తరువాయి..

చేశారు. దుబాయ్‌లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం. దురలవాట్లకు ప్రజలు దూరంగా ఉండాలి. నేను జీవితంలో ఏనాడూ సిగరెట్ కూడా తాగలేదు. సీఎం రేవంత్‌రెడ్డి నాపై ఎన్నో ఆరోపణలు చేశారు. నేను ఏం చేసినా.. బాజాప్త చేస్తా. నేను ఏపీ మంత్రి లోకేశ్‌ను కలవలేదు.. ఒక వేళ కలిసినా తప్పేంటి? నారా లోకేశ్ నాకు మంచి మిత్రుడు.. ఆయనతో సత్సంబంధాలు ఉన్నాయి. ఆయన పక్క రాష్ట్రం మంత్రి.. నాకు తమ్ముడి లాంటి వారు. డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. రేవంత్‌రెడ్డి 20 నెలల్లో చేసింది శూన్యం. నా విషయంలో ఓసారి డ్రగ్స్ అంటారు, ఓ సారి కార్ రేసింగ్ అంటున్నారు. రేవంత్‌రెడ్డి వల్ల యూట్యూబర్లకు మినహా ఎవరికీ లాభం చేకూరలేదు. గాసిప్‌ల మాయలో పడి.. ఆరు గ్యారంటీలను మర్చిపోదామా? బనకచర్ల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి అడ్డంగా దొరికిపోయారు. ఢిల్లీ భేటీ అజెండాలో బనకచర్ల అంశమే లేదన్నారు. ఢిల్లీ కేంద్రంగా రాష్ట్రానికి మరోసారి ద్రోహం చేశారు. చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నారు. 420 హామీల విషయంలో కాంగ్రెస్‌తో ఫుట్‌బాల్ ఆడటం ఖాయం అని కేటీఆర్ అన్నారు. శుక్రవారం కెటిఆర్ ఖమ్మం జిల్లాలో పర్యటించారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ కార్యకర్తలతో ఏర్పాటు- చేసిన సమావేశంలో పాల్గొన్నారు.


सेन्ट्रल बैंक ऑफ़ इंडिया | Central Bank of India

మోండ బ్రాంచ్, మారుతీ స్ట్రీట్, మోండ, సికింద్రాబాద్, తెలంగాణ రాష్ట్రం-03.
మొబైల్: 6304903734, ఇ-మెయిల్: bmhyde0815@centralbank.co.in

**స్వాధీనతా ప్రకటన**

**SARFAESI రూల్ (రూల్ 8(1)) క్రింద**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) మరియు 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మోండ బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది: 02.05.2025తో జారీ చేసిన డిమాండ్ నోటీసు** ప్రకారము **రుణగ్రహీత శ్రీ మొహమ్మద్ జహంగీర్ మరియు సహ-రుణగ్రహీతలుశ్రీ మొహమ్మద్ బుర్హాన్ మరియు శ్రీ మొహమ్మద్ గౌసుద్దీన్** వారిని నోటీసులో తెలిపిన రుణబకాయి మొత్తం **రూ. 14,88,422/- (రూపాయలు పద్నాలుగు లక్షల ఎనభై ఎనిమిది వేల నాలుగు వందల ఇరవై రెండు మాత్రమే) (02.05.2025 నాటికి చెల్లించాల్సిన అసలు మరియు వడ్డీ క్రింద వర్తిస్తుంది) + 02.05.2025** నుండి వర్తింపుతో తదుపరి వడ్డీ & అనుషంగిక చార్జీలతో నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **18.07.2025న** స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనీయు ఒక వేళ జరిపినట్లయితే **సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తం **రూ. 14,88,422/- (రూపాయలు పద్నాలుగు లక్షల ఎనభై ఎనిమిది వేల నాలుగు వందల ఇరవై రెండు మాత్రమే) (02.05.2025 నాటికి చెల్లించాల్సిన అసలు మరియు వడ్డీ క్రింద వర్తిస్తుంది) + 02.05.2025** నుండి దానిపై వడ్డీ మరియు అనుషంగిక ఖర్చుల క్రింద వర్తించును. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ**

శ్రీ మొహమ్మద్ జహంగీర్ తండ్రి మొహమ్మద్ మహబూబ్ కు చెంది యుండి సికింద్రాబాద్, చిలకలగూడ వద్ద 179.36 చ॥గ॥లు లేదా 149.94 చ॥మీ॥ల విస్తీర్ణములోని నివాస ఇం.నెం. 11-4-445 & 446గా గల ఆస్తి యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: రోడ్డు.

తేది: 18.07.2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ — సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## కర్నాటక సిఎం సిద్దరామయ్య కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

పనులు చేసుకోవచ్చని భావిస్తున్నారు. అయితే పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు. తమ నియోజవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు సరిపోవడం లేదని కర్ణాటక పార్టీ ఇంఛార్జి రణదీప్ సూర్జేవాలా వద్ద ఇటీ-వల ఎమ్మెల్యేలు మొరపెట్టు-కున్నారు. బెంగళూరులోని పార్టీ ఆఫీస్‌లో విడివిడిగా ఒక్కో ఎమ్మెల్యే ఆయనతో మాట్లాడారు. నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు కుంటు-పడుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని సూర్జేవాలా సీఎం, డిప్యూటీ- సీఎం డీకే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు-తెలుస్తోంది. దీనిపై అంతర్గతంగా జరిగిన చర్చ అనంతరం.. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేటాయింపుల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. దీంతో ప్రతి ఎమ్మెల్యే రూ.50 కోట్ల గ్రాంట్‌ను పొందనున్నారు.ఇదిలా ఉంటే.. నిధుల విడుదలలో జాప్యంపై ఎమ్మెల్యేల్లో కొద్దికాలంగా తీవ్ర అసహనం నెలకొంది. ఈ విషయమై గత నెల కాగ్వాడ్ ఎమ్మెల్యే రాజు కగే.. సొంత ప్రభుత్వంపై బహిరంగంగా అసహనం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదని, ఈ వైఫల్యంపై తాను నిరాశ చెందానని విమర్శలు చేశారు. అలాగే రాజీనామాకు సిద్ధపడ్డారు. ఈ క్రమంలోనే తాజా నిర్ణయం వెలువడింది. ఇదిలా ఉంటే.. కొద్దిరోజులుగా కర్ణాటక రాజకీయాలు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని ప్రచారం జరుగుతుండటం, అగ్రనాయకులు వాటిని తోసిపుచ్చుతున్న పరిణామాలు చోటుచేసుకుం టున్నాయి. మరోపక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు కోసం ముఖ్యమంత్రి, డిప్యూటీ- సీఎంలు బేరసారాలు మొదలుపెట్టారని భాజపా ఆరోపిస్తోంది.

## జలవివాదాలపై విషం చిమ్ముతున్న బీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణకు అన్యాయం జరగనివ్వమని వెల్లడించారు. బీఆర్ఎస్ వాళ్లు మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పుడు కిషన్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్లు- అనుమానం వస్తోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌తో కేసీఆర్ జల్సాలు చేశారని విరుచుకుపడ్డారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తాం చర్చిద్దామా అంటూ బండి సవాల్ విసిరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. రెండు పార్టీల నేతలు తిట్టు-కోవడమే పనిగా పెట్టు-కున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీ-సీలే తమ ప్రచార కర్తలని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని.. గ్రామీణ వ్యవస్థ సర్వనాశనం అవుతోందని అన్నారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడిన-ల్గ÷టెందంటూ వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి. తెలంగాణకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి రేపు (శనివారం) వస్తున్నారని, వ్యాగన్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని తెలిపారు. అన్ని స్కామ్‌లు పక్కకు పోయాయని.. ఏ ఒక్క స్కామ్‌లోనూ కేసీఆర్ కుటు-ంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు ఒక్కటే అని.. 'నువ్వు కొట్టినట్టు- చెయ్ నేను ఏడ్చినట్టు- చేస్తా' అనే ధోరణిలో ఉన్నారంటూ కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బీసీలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. 42 శాతంలో 10 శాతం ముస్లింలే ఉన్నారని.. ఇప్పటికే ఉన్న 23 శాతంలో అదనంగా ఇచ్చేది ఐదు శాతమే అని అన్నారు. బీసీలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ప్రజాప్రతినిధులు కావాల్సిన బీసీల స్థానాల్లో ఎంఐఎం వాళ్లు అయ్యారన్నారు.


MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179

**రిజిష్టర్డ్ కార్యాలయం:** IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
**కార్పొరేట్ కార్యాలయం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. **ఫోన్ నంబర్:** 022-66211000, **వెబ్‌సైట్:** www.manappuramhomefin.com

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కోసం)

అయితే, కింద సంతకంకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) కింద **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** (MAHOFIN) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లోని నిబంధన 9తో సహా సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మరియు దానిపై వడ్డీ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న నిబంధనలలోని *[చట్టం] 9వ నియమంతో చదవబడిన సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని **సింబాలిక్** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు క్రింద పేర్కొన్న విధంగా సంబంధిత ప్రతి ఆస్తికి మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి:

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | డిమాండ్ నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|
| 1 | చంద శ్రీలత<br>చంద రవితేజ<br>/MHL01090017634/<br>కరీంనగర్ | సీతా నగర్ కాలనీ, గోదావరిఖని ప్రాంతం, గ్రామం-రామగుండం మండలం, పెద్దపల్లి జిల్లా, తెలంగాణ, పిన్: 505209 MCH నం. 8 4 218/1 (Ptin నెం.1104235551) & 8 4 218/2 (Ptin నెం. 1104023559) మొత్తం వైశాల్యం 195.39 చదరపు గజాలు అంటే 163.54 చదరపు మీటర్లకు సమానం, తూర్పు-నంద రాజేశం ఇం.నం. 8-4-220 & కట్ల మొండయ్య ఇం.నం. 8-4-223 పడమర-పూనమ్ రమేష్ ఇం. నం. 8-4-216 & కల్వల రామయ్య ఇం.నం. 8-4-215 & వనపర్తి నర్సయ్య ఇం.నం. 8-4-214 దక్షిణం-రోడ్ & కాటు మొండయ్య ఇం.నం. 8-4-223 ఉత్తరం-బొడ్ల రమేష్ ఇం.నం. 8-4-247 ఇల్లు | 18-04-2025 & రూ. 562639/- | 16-07-2025 |
| 2 | మల్యాల రాజవ్వ<br>మల్యాల రవీందర్<br>మల్యాల సుధాకర్<br>/MHL01090025223/<br>కరీంనగర్ | నమిలిగుండుపల్లి గ్రామం, నూకలమర్రి రెవెన్యూ గ్రామం, వేములవాడ గ్రామీణ మండలం, రాజన్న సిర్సిల్ల జిల్లా, పి.ఓ. నూకలమర్రి, కరీంనగర్, తెలంగాణ, పిన్. 505524 ఇంటి బేరింగ్ డోర్ నెం. 1-13, ప్లింత్ ఏరియా 520చ.అడుగులు విస్తీర్ణం మొత్తం 250.66 చదరపు గజాలు లేదా 210.55 చదరపు మీటర్లు తూర్పు-మల్యాల లక్ష్మిరాజన్ ఇల్లు, పడమర-రోడ్డు, దక్షిణం-రోడ్డు, ఉత్తరం-రోడ్డు | 18-04-2025 & రూ. 783103/- | 16-07-2025 |
| 3 | అల్లెపు అనిత<br>అల్లెపు లక్ష్మి నర్సింహులు<br>/MLAP0109041421/<br>కరీంనగర్ | లింగన్నపేట గ్రామం, గంభీరావుపేట మండలం, జిల్లా-రాజన్న సిరిసిల్ల, పి.ఓ. లింగన్నపేట్, తెలంగాణ, పిన్: 505304 ఇంటి డోర్ నెం.5 56/A విస్తీర్ణం 149.82 చదరపు గజాల మొత్తం తూర్పు-జిపి రోడ్, పడమర-అల్లెపు నర్సయ్య (వెండర్) యొక్క ఓపెన్ ప్యాలెస్, దక్షిణం-అల్లెపు నర్సయ్య (వెండర్) యొక్క ఓపెన్ ప్యాలెస్, ఉత్తరం-అల్లెపు నర్సయ్య (వెండర్) యొక్క ఓపెన్ ప్యాలెస్ | 18-04-2025 & రూ. 498529/- | 16-07-2025 |

తేది: 19 జులై 2025 |ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్


## బీసీ సీఎంను చేసే దమ్ముందా?

మొదటిపేజీ తరువాయి..

బీసీని ముఖ్యమంత్రిగా నియమించాలి, అలా చేస్తే తాను కూడా పదవికి రాజీనామా చేస్తానని రామచందర్ రావు సవాల్ విసిరారు. కేంద్ర క్యాబినెట్‌లో 20 మంది బీసీలు ఉన్నారని గుర్తు చేశారు. బీసీల రిజర్వేషన్లకు 42 శాతం మద్దతు ఇస్తామని, ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొస్తే బీజేపీ సహకరిస్తుందని స్పష్టం చేశారు. బీసీల బిల్లులో 10 మంది ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తే బీసీలకు నష్టం జరుగుతుందని హెచ్చరించారు. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా నర్సాపూర్‌లో జరిగిన కార్యక్రమంలోమాట్లాడారు. అంతకుముందు ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రరావు వెంట ఎంపి రఘునందనరావు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రామచంద్రరావు మాట్లాడుతూ.. మతప్రాధాన్యత రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని తెలిపారు. దేశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుందని, బీజేపీ అవినీతి రహిత పాలన సాగిస్తోందని రామచందర్ రావు అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీకి పునర్వైభవం తీసుకురావాలని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. బీజేపీ కేవలం పట్టణాల్లోనే కాదు, గ్రామాల్లో కూడా బలంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఇప్పటివరకు 12 లక్షల కోట్ల రూపాయలు ఇచ్చిందని, బీజేపీ ఒక్క పైసా ఇవ్వలేదన్న ఆరోపణలు కావాలని చేస్తున్నారని రామచందర్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 మోసపు హామీలతో అధికారంలోకి వచ్చి, ఆరు గ్యారెంటీ-లను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని రామచందర్ రావు ఆరోపించారు. గత ప్రభుత్వం లో ఉమ్మడి మెదక్ జిల్లాకు ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి ఉన్నా అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు.


PhoenixARC

**ఫీనిక్స్ ARC ప్రైవేట్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: 3వ అంతస్తు, వాలెస్ టవర్స్ (గతంలో శివ్ బిల్డింగ్ అని పిలుస్తారు), 139/140/B/1, సహార్ మరియు వెస్ట్రన్ ఎక్స్‌ప్రెస్ హైవే క్రాసింగ్, విలే పార్లే (తూర్పు), ముంబై - 400 057

**సర్ఫేసీ చట్టం, 2002లోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు**

క్రింద పేర్కొన్న రుణగ్రహీత, సహ-రుణగ్రహీత అయిన మీరు ఇక్కడ వివరించబడిన మీ స్థిరాస్తిని (సెక్యూరిటీలు) తనఖా పెట్టడం ద్వారా మోతీలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి రుణం/సౌకర్యం (లు) పొందారు. మీ డిఫాల్ట్‌ల ఫలితంగా, మీ రుణ ఖాతాలను నిరర్థక ఆస్తులుగా వర్గీకరించారు మరియు తరువాత క్రింద పేర్కొన్న ప్రత్యేక అసైన్‌మెంట్ డీడ్‌ల ప్రకారం, వాటిని ఫీనిక్స్ ARC ప్రైవేట్ (క్రింద పేర్కొన్న విధంగా వివిధ ట్రస్ట్ వివరాల ట్రస్టీగా వ్యవహరిస్తున్నారు) (ఫీనిక్స్)కి/అనుకూలంగా కేటాయించారు. మీరు అమలు చేసిన పత్రం ప్రకారం, పేర్కొన్న రుణం(లు) పొందడానికి స్థిరాస్తికి సంబంధించి సృష్టించబడిన అంతర్లీన భద్రతా వడ్డీతో మీ నుండి స్వీకరించదగిన అన్ని హక్కులు, టైటిల్, ఇంటరెస్ట్, ప్రయోజనాలు, బకాయిలు. ఈ కేటాయింపుకు అనుగుణంగా మరియు బకాయిల రికవరీ కోసం, ఫీనిక్స్ 03-06-2025 తేదీన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ది యాక్ట్), సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. దీని విషయాలను సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 లోని నియమం 3(1) తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం మీకు సేవ చేయడం ద్వారా ప్రచురించబడుతున్నాయి. ట్రస్ట్‌లు, రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు, తనఖా పెట్టిన ఆస్తులు, బకాయిలు, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు అక్కడ క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి:

| ట్రస్ట్ పేరు | రుణ ఖాతా సంఖ్య /రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు | సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరాలు | 31-05-2025 నాటికి ప్రధాన బకాయిలు | 31-05-2025 నాటికి గడువు ముగిసిన EMI + ఇతర ఛార్జీలు | 31-05-2025 నాటికి మొత్తం బకాయిలు |
|---|---|---|---|---|---|
| Phoenix Trust - FY 20-21 | Lan: LXGUN00317- 180060998<br>రుణగ్రహీత: నాగేశ్వరరావు దేవసహాయం పగిడిపల్లి<br>సహ-రుణగ్రహీత: జయమ్మ నాగేశ్వరరావు పగిడిపల్లి | డి.నెం.347-1A1 వార్డ్ నెం.1 Asst. నెం. 102700915 డోర్ నెం.6-6-77 క్రిస్టియన్ పేట్ సత్తినపల్లి గ్రామం గుంటూరు సత్తెనపల్లె గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522403 | రూ. 12,45,300/- | రూ. 28,88,750/- | రూ. 41,34,050/- |

కాబట్టి మీరు రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు/హామీదారులు పైన పేర్కొన్న డిమాండ్ చేసిన మొత్తాన్ని పైన పేర్కొన్న విధంగా అదనపు వడ్డీతో ఈ నోటీసు అందిన 60 (అరవై) రోజులలోపు పూర్తిగా చెల్లించాలి, లేకుంటే క్రింద సంతకం దారు పైన పేర్కొన్న సెక్యూరిటీలను అమలు చేయడానికి చట్టం కింద చర్య తీసుకోవలసి ఉంటుంది. చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై మీ దృష్టి దృష్టి సారించాలని కోరుతున్నాము, దీని కారణంగా మీరు పైన పేర్కొన్న నిబంధనలో నిర్దేశించిన వ్యవధిలోపు సెక్యూర్డ్ ఆస్తిని రీడీమ్ చేసుకునే స్వేచ్ఛను కలిగి ఉన్నారు. పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, మా అనుమతి లేకుండా పైన పేర్కొన్న సెక్యూరిటీలను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా బదిలీ చేయకుండా మీరు నిరోధించబడ్డారని దయచేసి గమనించండి.

స్థలం : ఆంధ్రప్రదేశ్ తేదీ: 19.07.2025 — ఫీనిక్స్ ఏఆర్‌సి ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా అధీకృత అధికారి
*అనువాదంలో తేడా ఉంటే, ఇంగ్లీష్ వెర్షన్ చెల్లుబాటు అవుతుంది.

## ఇంజనీరింగ్ విద్య కోర్సు లోని బీసీ, ఈ బీసీ విద్యార్థులకు 10వేల ర్యాంకు, సీలింగ్ ఎత్తి వేయాలని రాష్ట్ర టిఎస్ సి హెచ్ఈ కి బీసీఎస్ఎఫ్ వినతిపత్రం

సికింద్రాబాద్, సాక్షం జులై 18

ఓయూ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యా కోర్సుల్లో ప్రభుత్వం నుండి



బోధన ఫీజులు, స్కాలర్షిప్ లలో ఎస్సీ, ఎస్టీ మైనారిటీ విద్యార్థుల కు ర్యాంకులతో సంబంధం లేకుండా పూర్తి స్థాయిలో బోధన ఫీజులను చెల్లిస్తుంది. అదేవిధంగా బీసీ, ఈ బీసీ విద్యార్థుల కు ర్యాంకు సీలింగ్ ఎత్తివేసి పూర్తి స్థాయిలో బోధన ఫీజులు చెల్లించేలా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు..బీసీ, ఈ బీసీ ఉ మ్మడి రాష్ట్రము లో తీసుకొచ్చిన ఎంసెట్ లో 10 వేలలోపు ర్యాంకు, ఈసెట్ లో వెయ్యి లోపు ర్యాంకు పరిమితి నిబంధన కొనసాగుతుందని వారు తెలిపారు. ఇంజనీరింగ్ 10వేల లోపు ర్యాంకు సాధించిన నిరుపేద బీ సి, ఈబిసి లకు మాత్రమే వారు చేరిన కళాశాల లో ఎంత ఫీజు ఉంటే అంతా మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తుంది. ఆపైన ర్యాంకులు వచ్చిన వారికీ వారు చేరిన కళాశాల లో ఫీజు ఎంత ఉన్నప్పటికీ కనీస ఫీజుగా, ఉన్న రూ. 35 వేల సర్కారు రీయింబర్స్‌మెంట్ చేస్తుంది. రాష్ట్రము లో 148 కళాశాలు ఉండగా నాలుగు ఐదు, మినహా అన్నింటా ప్రభుత్వం నిర్ణయించిన కనీసం మొత్తం కన్నా ఎక్కువ ఫీజులు ఉన్నాయి. గరిష్ట ఫీజు రూ. 1.65 లక్షలు గా ఉంది. మధ్యస్థాయి కళాశాల లో 60 వేల నుంచి రూ. లక్ష వరకు ఫీజులు ఉన్నాయి. ఏటా ఈ కళాశాల లో చేరుతున్న దాదాపు 35–40 వేల మంది బీసీ, ఈ బీసీ విద్యార్థులపై ఆమేరకు బోధన ఫీజులు భారం పడుతుంది. లేదంటే సాధారణ కళాశాల లలో చేరాల్సి వస్తుంది. ఇంజనీరింగ్ నాలుగు సంవత్సరాలనుండి పరిగణలోకి తీసుకుంటే దాదాపు 1.5 లక్షల మంది బీసీ, ఈబీసీ ఇబ్బంది పడుతున్నారు. ఈ కార్యక్రమం లో భూషన్, చందు, గణేష్, సురేష్, అఖి సురేష్, శ్రీధర్, మధు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌ఘడ్ మద్యం కుంభకోణం కేసు

మొదటిపేజీ తరువాయి..

మద్యం కుంభకోణం తో రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందనే ఆరోపణలు ఉ న్నాయి. ఇందులో చైతన్య బఘేల్ పాత్ర ఉందని అభియోగాలు వచ్చాయి. దీనిపై కేసు నమోదు చేసిన ఈడీ.. మద్యం సిండికేట్‌కు రూ.రెండు వేల కోట్ల మేర లబ్ధి చేకూరిందని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి గతంలో బఘేల్ నివాసంలో సోదాలు నిర్వహించిన దర్యాప్తు సంస్థ.. శుక్రవారం మరోసారి తనిఖీలు చేపట్టింది. ఈ ఉదయం దుర్గ్ జిల్లాలోని భిలాయ్ ప్రాంతంలో గల బఘేల్ నివాసానికి ఈడీ అధికారులు చేరుకున్నారు. కేసుకు సంబంధించి కొత్త ఆధారాలు లభించడంతో మాజీ సీఎం నివాసంలో సోదాలు చేపట్టారు. అయితే, ఈ సమయంలో చైతన్య బఘేల్ అధికారులకు సహకరించకపోవడంతో ఆయనను అరెస్టు చేసినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. శుక్రవారం ఉదయం నుంచి బఘేల్ నివాసం వద్ద పెద్ద ఎత్తున పోలీసు సిబ్బంది మోహరించారు. పార్టీ కార్యకర్తలు భారీగా చేరుకొని ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా.. పుట్టిన రోజు నాడే చైతన్యను ఈడీ అధికారులు అరెస్టు చేయడం గమనార్హం. దీనిపై ఆయన తండ్రి భూపేశ్ స్పందించారు. 'రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు నేడు చివరి రోజు. అదానీ సంస్థ కోసం చెట్ల- కూలుస్తున్న అంశాన్ని నేడు లేవనెత్తాల్సి ఉంది. దాంతో ఈడీని పంపించారు. నా కుమారుడి పుట్టిన రోజున మంచి బహుమతి ఇచ్చారని మాజీ సీఎం మండిపడ్డారు.

## మూమునూరు ఎయిర్‌పోర్టుకు సహకరించని కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

పరిష్కారం కాబోతుందని తెలిపారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కి ప్రధాని మోదీ భూమి పూజ చేశారని.. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ 60 శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ శనివారం రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పురోగతిని పరిశీలిస్తారని చెప్పారు. రైలు ఇంజన్, కోచ్, వ్యాగన్స్ ఉత్పత్తి అయ్యేలా ప్లాన్ చేస్తున్నామని.. ముందుగా రైలు ఇంజన్ తయారీ చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి అన్నారు. రాదు అనుకున్న పరిశ్రమను మోదీ తెలంగాణకు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వరంగల్‌కు మెగా టెక్స్ టైల్ పార్క్ తీసుకురావడం జరిగిందన్నారు. హైదరాబాద్‌తో పాటు- వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ అభివృద్ధి చెందాలనిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాలకుల మాత్రం హైదరాబాద్ చుట్టే ఆలోచన చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. వరంగల్ విమానాశ్రయానికి భూమి సేకరించి ఇవ్వాలని కేసీఆర్‌కు అనేక లేఖలు రాసినట్లు- తెలిపారు. కేసీఆర్ రాళ్లు వేయడం, విమర్శించడం తప్ప.. భూమి సేకరించి ఇవ్వలేదని విమర్శించారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ వచ్చే ఏడాది ఉత్పత్తి ప్రారంభించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వరంగల్‌లో అధునాతనమైన కోచ్‌లు తయారు చేసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. సుమారు మూడు వేల మందికి ఉపాధి అవకాశం దొరుకుతుందన్నారు. ఇక్కడ నివసించే రాజస్థాన్ ప్రజలు రైలు కావాలని కోరుతున్నారని.. రాజస్థాన్‌కు –ట్రైన్ ప్రారంభిస్తున్నామన్నారు. ఎంఎంటీఎస్ రెండో ఫేజ్ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందానికి కట్టుబడి లేదని అన్నారు.యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్‌ను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ జనవరిలో భక్తులకు అంకితం చేస్తామని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా వచ్చే సంవత్సరం ప్రజలకు అంకితం చేస్తామని ప్రకటించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. తెలంగాణకు మోదీ ఏమి చేశారన్న వాళ్లు వినాలి.. కళ్లతో చూడాలన్నారు. ప్రధాని శంకుస్థాపనకు వస్తే రాకుండా ఆ నాటి ముఖ్యమంత్రి ఫాం హౌస్‌లో పడుకున్నారని మండిపడ్డారు. తెలంగాణలోని అన్ని రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫై సదుపాయం కల్పిస్తున్నామన్నారు.. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటే జోక్యం చేసుకుంది అంటున్నారని.. జోక్యం చేసుకోకపోతే.. ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారని కేంద్రమంత్రి అన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులను కూర్చోపెట్టాలని బాధ్యత మాపై ఉందన్నారు. జలశక్తి మంత్రిత్వశాఖ ఇద్దరు ముఖ్యమంత్రులను పిలిచిందని స్పష్టం చేశారు. బనకచర్ల సమస్య పరిష్కారం కోసం పిలిచినామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక పాలసీ.. అధికారంలో లేనప్పుడు మరొక పాలసీ అవలంబిస్తోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక పాత్రలు పోషించారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రానికి జోక్యం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిందని.. ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశం బీఆర్ఎస్ తప్పు పట్టడం ఏంటి అంటూ ప్రశ్నించారు. ఒక రాష్ట్రానికి అనుకూలంగా.. మరొక రాష్ట్రానికి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వలేమన్నారు. కృష్ణా, గోదావరి జలాలపైన ఇద్దరు ముఖ్యమంత్రులు వేరు వేరు ఎజెండాలతో వచ్చారని చెప్పారు. గోదావరి జలాల వినియోగంపైన రేవంత్ రెడ్డి ఏదైనా కార్యాచరణ రూపొందించారా అని ప్రశ్నించారు.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి..

అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. భాగ్యనగర వాసులంతా అప్రమత్తంగా ఉ ండాలని హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, మెహిదీపట్నం, మణికొండ, టోలిచౌకి, షేక్‌పేట్, గోల్కొండ, అత్తాపూర్, లంగర్‌హౌస్, బంజారాహిల్స్, తార్నాక, ఓయూ, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కూకట్‌పల్లి, కేపీహెచ్బీ, నిజాంపేట్, మియాపూర్, మూసాపేట్ సహా బాలానగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డలో భారీ వర్షం కురుస్తోంది. అలాగే మాదాపూర్, హై–టె–క్ సిటీ–, కొండాపూర్, శేరిలింగంపల్లి, హకీంపేట్, కంటోన్మెంట్, ఖైరతాబాద్‌లోనూ భారీగా వర్షం పడుతోంది. ఆయా ప్రాంతాల్లో జనం అవస్థలు పడుతున్నారు. మరోవైపు



వాహనదారులు తీవ్ర ఇక్కట్లు– పడుతున్నారు. లోతట్టు– ప్రాంతాల్లో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోయి.. పలువురు మెట్రో పిల్లర్ల కింద తలదాచుకున్నారు. కాగా, వర్షం నేపథ్యంలో అధికారులను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. వర్షం తగ్గేంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు సూచనలు చేసింది. ఇలా ఉండగా, తెలంగాణలో రెండు రోజులపాటు– భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం వరకూ తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో వానలు కురవనున్నట్లు– వెల్లడించింది. హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, కరీంనగర్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వరంగల్, హనుమకొండ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. వాతావరణ శాఖ. గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉ ందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.


केनरा बैंक Canara Bank (A Government of India Undertaking)

**కెనరా బ్యాంక్, ఏఆర్ఎం బ్రాంచ్ I**
2వ అంతస్తు, నం.86, స్పెన్సర్స్ టవర్, ఎం.జి. రోడ్, బెంగళూరు-560001

**అమ్మకపు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు

ఇందుమూలంగా సాధారణ ప్రజలకు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్(లు)లకు తెలియజేయునది ఏమనగా **1. మెస్సర్స్ కశ్యప్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్,** నం. 216/1, I ఫ్లోర్, 3వ స్టేజ్, 100 అడుగుల రింగ్ రోడ్, BSK III స్టేజ్,, బెంగళూరు-560085 **2. సంతోష్ ఎల్.ఎస్,** నం. 537, జ్యేష్ట, 3వ ప్రధాన రహదారి, హొసకెరెహళ్లి క్రాస్, BSK III స్టేజ్, గిరినగర్, బెంగళూరు-560085. **3. శ్రీరంగ రాజు LV,** నం. 537, జ్యేష్ట, 3వ మెయిన్ రోడ్, హొసకెరెహళ్లి క్రాస్, BSK III స్టేజ్, గిరినగర్, బెంగళూరు-560085. **4. భారతి బి ఆర్,** నెం. 537, జ్యేష్ట, 3వ మెయిన్ రోడ్, హొసకెరెహళ్లి క్రాస్, BSK III స్టేజ్, గిరినగర్, బెంగళూరు-560085 **5. శ్రీమతి వాణి .M,** నం. 537, జ్యేష్ట, 3వ మెయిన్ రోడ్, హొసకెరెహళ్లి క్రాస్, BSK III స్టేజ్, గిరినగర్, బెంగళూరు-560085 **6. శ్రీ అశోక్ రాజ్ .ఎ,** నెం. 8, 13వ క్రాస్, రమేష్ నగర్, మారతహళ్లి, బెంగళూరు-560037. **7. శ్రీమతి జోసీ మెట్లెడ,** నెం. 8, 13వ క్రాస్, రమేష్ నగర్, మారతహళ్లి, బెంగళూరు-560037. **8. వెంకటేశ్వర రవి ప్రసాద్ .జె,** హెచ్ నెం. 51/936-సి, కొత్త బస్ స్టాండ్ ఎదురుగా, బళ్లారి రోడ్డు, కర్నూలు-518001. **9. బసవర పటేల్,** నెం. 32, శంకర్ 4వ క్రాస్, 1వ మెయిన్ ఆర్ కె గార్డెన్, న్యూ బిఇఎల్ రోడ్డు, బెంగళూరు-560054. **10. జె. గోపాల్,** నెం. 51/92, కొత్త బస్ స్టాండ్ ఎదురుగా, బళ్లారి రోడ్డు, కర్నూలు-518001. **11. భాస్కర్ .జె,** నెం. 51/913-ఎ, ఎదురుగా. కొత్త బస్టాండ్, బళ్లారి రోడ్, కర్నూలు-518001. **12. శ్రీ జె. సుధాకర్ తండ్రి జూటూరు చిన్న శేషయ్య శెట్టి,** నం. 51/1967-A7, ఇల్లూరు నగర్, కర్నూలు-518001 నుండి కెనరా బ్యాంక్ యొక్క ARM-1 బ్రాంచ్‌కు చెల్లించాల్సిన అదనపు వడ్డీ మరియు ఖర్చుతో పాటుగా రికవరీ కోసం 30.06.2025 నాటికి **రూ. 87,96,47,010.11/-** సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన, అధీకృత అధికారి సింబాలిక్ స్వాధీనం చేసుకున్న క్రింద వివరించిన స్థిరాస్తిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితో ఉందో అది" ప్రాతిపదికన **22.08.2025** (ఉదయం 10.30 నుండి ఉదయం 11.00 వరకు) విక్రయించబడుతుంది.

**21.08.2025, 5.00 తేదీ లేదా అంతకు ముందు,** చలాన్‌లో పేర్కొన్న విధంగా ఖాతా వివరాలలో RTGS/NEFT ద్వారా EMDని జమ చేయడానికి **M/s. PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్** (https://baanknet. com/) పోర్టల్ యొక్క E-వాలెట్ ద్వారా లేదా అందులో చలాన్‌నుజనరేట్ చేయడం ద్వారా ఇఎండిని జయ చేయవచ్చు.

(రూ. లక్షల్లో)

| లాట్ | స్థిర/చరాస్తుల వివరాలు | రిజర్వ్ ధర | ఇఎండి | ఇంక్రిమెంటల్ విలువ రూ. |
|---|---|---|---|---|
| 1 | **శ్రీ అశోక్ రాజ్ మరియు శ్రీమతి జాయిస్ మెట్టెల్డా** పేరిట తలకావేరి నగర్, విభూతిపుర గ్రామం, K R పురం హొబ్లి, బెంగళూరు తూర్పు తాలూకా, BBMP వార్డ్ నం. 81, విజ్ఞాననగర బెంగళూరు-560 037. EMT యొక్క ఖాళీగా ఉన్న నివాస స్థలం నం. 46A, 45/A, 44/A, C.A.C. ఖాతా నం. 57, 56,55, సైట్ విస్తీర్ణం 9489 చదరపు అడుగులు. **ప్రాపర్టీ యొక్క కో-ఆర్డినేట్స్ లాటిట్యూడ్- 12.57562N లాంగిట్యూడ్- 77.40565E** | 528.91 | 52.90 | 1.00 |
| 2 | **శ్రీ అశోక్ రాజ్ మరియు శ్రీమతి జాయిస్ మెట్టెల్డా** పేరిట తలకావేరి నగర్, విభూతిపుర గ్రామం, కె ఆర్ పురం హొబ్లి, బెంగళూరు తూర్పు తాలూకా, బిబిఎంపి వార్డ్ నం. 81, బెంగళూరు-560037, EMT యొక్క ఖాళీగా ఉన్న నివాస స్థలం నం. 43/A, 42/A, 41/a, 40/a, 39/a, C.A.C. యొక్క జగతబి 54,53,52,51,50, సైట్ విస్తీర్ణం 5205 చదరపు అడుగులు. **ప్రాపర్టీ యొక్క కో-ఆర్డినేట్స్ లాటిట్యూడ్- 12.57562N లాంగిట్యూడ్- 77.40565E** | 290.12 | 29.01 | 1.00 |
| 3 | **జె గోపాల్, జె భాస్కర్, జె సుధాకర్, జె వెంకటేశ్వర రవి ప్రసాద్** ఉమ్మడి పేర్లతో న్యూ ఎపిఎస్ఆర్టిఎస్ బస్టాండ్ ఎదురుగా, బళ్లారి రోడ్డు, కర్నూలు 51వ వార్డులోని సర్వే నంబర్లు 403/2A3, 404B/2C & 404/A3లోని D నంబర్ 51/936 G వద్ద EMT యొక్క వాణిజ్య భవనం. సైట్ విస్తీర్ణం 3702.28 చదరపు అడుగులు. **ప్రాపర్టీ యొక్క కో-ఆర్డినేట్స్ లాటిట్యూడ్- 15.8255150 లాంగిట్యూడ్-- 78.0279510** | 1111.50 | 111.15 | 1.00 |
| 4 | **జె గోపాల్, జె భాస్కర్, జె సుధాకర్, జె వెంకటేశ్వర రవి ప్రసాద్** ఉమ్మడి పేర్లతో న్యూ ఎపిఎస్ఆర్టిఎస్ బస్టాండ్ ఎదురుగా, బళ్లారి రోడ్డు, కర్నూలు 51వ వార్డులోని సర్వే నంబర్లు 403/2A3, 404B/2C & 404/A3లోని D నంబర్ 51/936 A వద్ద EMT యొక్క వాణిజ్య భవనం. సైట్ మొత్తం కార్పెట్ ఏరియా 6529.50 చ.అడుగులు. **ప్రాపర్టీ యొక్క కో-ఆర్డినేట్స్ లాటిట్యూడ్- 15.825509 లాంగిట్యూడ్-- 78.028149** | 810.74 | 81.07 | 1.00 |

**తెలిసిన భారాలు, ఏవైనా ఉంటే:** బ్యాంకుకు తెలియవు.
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ **(www.canarabank.com)** లేదా మెస్సర్స్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (https://baanknet.com/) యొక్క ఇ-వాలెట్ పోర్టల్‌లో అందించిన "ఇ-వేలం" లింక్‌ను చూడండి మరియు ఏదైనా పని దినంలో కార్యాలయ వేళల్లో ARM-1 బ్రాంచ్, బెంగళూరు, కెనరా బ్యాంక్, ఫోన్ నంబర్ 08025310066, 9483544116 మరియు 9901642631లను సంప్రదించవచ్చు.

**తేది: 17.07.2025**
**ప్రదేశం: బెంగళూరు**

**సం/- అధీకృత అధికారి**
**కెనరా బ్యాంక్**



**ICICI Home Finance** | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా

బ్రాంచ్ ఆఫీస్: డి. నెం:1-1-130, 1వ అంతస్తు, వినాయక్ నగర్, నిజామాబాద్, తెలంగాణ- 503003
బ్రాంచ్ ఆఫీస్: 2వ అంతస్తులోని పార్ట్ ఎ, MIG, ధర్మారెడ్డి కాలనీ, JNTU ఎదురుగా, KPHB, హైదరాబాద్- 500072
బ్రాంచ్ ఆఫీస్: షాప్ నెం: 4, A బ్లాక్, గుప్తా స్క్వేర్, 60 అడుగుల రోడ్డు కర్నూలు రోడ్డు, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్- 523002
బ్రాంచ్ ఆఫీస్: షాప్ నెం. 8 & 9, 1వ అంతస్తు, ICICI బ్యాంక్ లిమిటెడ్ పక్కన, పార్క్ రోడ్డు, కర్నూలు- 518001

**[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల అమ్మకపు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేది & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | మహ్మద్ యూనస్ షరీఫ్ (రుణగ్రహీత) రేష్మా సుల్తానా (సహ-రుణగ్రహీత) LAN No. LHDSK00001491797 | తెలంగాణ రాష్ట్రంలోని కట్టల్‌మండి నాంపల్లి స్టేషన్ రోడ్ హైదరాబాద్‌లో ఉన్న ఇంటి ప్రాపర్టీ మునిసిపల్ నెం. 5-4- 780/5 (పిటిన్ నెం. 1080510572) యొక్క యావత్తు | రూ. 33,81, 805.00/- జూన్ 17, 2025 | రూ. 37,74, 600/- / రూ. 3,77, 460/- | ఆగస్టు 12, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | ఆగస్టు 19, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 2. | రూపేష్ శర్మ (రుణగ్రహీత) శర్మ సంతోష్ దత్తరాంజీ (సహరుణగ్రహీత) LAN No. NHADI00001262535 | ఇంటి నెం. 1-2-68/డి/1 వార్డ్ నెం. 1 బ్లాక్ నెం. 2 శాంతి నగర్ ఆదిలాబాద్ పిన్-504306 | రూ. 19,16, 783.00/- జూన్ 17, 2025 | రూ.20, 95,244/- / రూ.2,09, 524/- | ఆగస్టు 12, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | ఆగస్టు 19, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 3. | వెంకట సుబ్బరాజు రుద్రరాజు (రుణగ్రహీత)రుద్రరాజు కృష్ణంరాజు(సహరుణగ్రహీత) LAN No. LHKKY00001401992 | ఆర్‌సిసి రూఫ్డ్ సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ నెం. 301, మూడవ అంతస్తు, ఇంటి నెం. 5-301, కాసా ఎన్‌క్లేవ్‌లోని ప్లాట్ నెం. 88 పార్ట్ (నార్త్ పార్ట్) సౌత్ పార్ట్ 89/ఎ మరియు 89/బిలో సర్వే నెం. 165 మరియు 166 శ్రీ కృష్ణ నగర్, కిష్టారెడ్డిపేట గ్రామం హైదరాబాద్, అమీన్‌పూర్ మండలం, తెలంగాణ-502000 | రూ. 33,54, 021.00/- జూన్ 17, 2025 | రూ. 32,40, 000/- / రూ. 3,24, 000/- | ఆగస్టు 12, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | ఆగస్టు 19, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 4. | దూదేకుల రామిజ (రుణగ్రహీత) దూదేకుల షషావలి (సహ-రుణగ్రహీత)దూదేకుల షరీఫా బీ (సహ-రుణగ్రహీత) LAN No. LHKNO00001508577/ LHKNO00001508980 | సర్వే నెం. 7B2A2B వార్డ్ నెం. 69లోని జోహరాపురం గ్రామం కర్నూలు మండలం మరియు జిల్లా ఆంధ్ర ప్రదేశ్‌లోని కర్నూలు ఆంధ్రప్రదేశ్- 518001 డి నెం. 69/619-ఎలో ఉన్న నివాస గృహం యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్ | రూ. 20,58, 152.02/- జూన్ 17, 2025 | రూ. 21,66, 300/- / రూ. 2,16, 630/- | ఆగస్టు 12, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | ఆగస్టు 19, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 5. | చేబ్రోలు ఆనంద్ సురేష్‌బాబు (రుణగ్రహీత) చేబ్రోలు అనిత (సహ-రుణగ్రహీత) LAN No. LHGTR00001444739 & LHGTR00001445603 | డోర్ నెం. 1-289, అసెస్‌మెంట్ నెం. 542, సర్వే నెం. 165/ఎలో, వేమవరం జిపి,, బల్లికురువ మండలం, మార్టూరు ఉప జిల్లా, ఒంగోలు, ప్రకాశం ఆంధ్రప్రదేశ్- 523113 | రూ. 16,92, 252.00/- జూన్ 17, 2025 | రూ. 16,35, 300/- / రూ. 1,63, 530/- | ఆగస్టు 12, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | ఆగస్టు 19, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు ఆగస్టు 18, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో ఆగస్టు 18, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ ఇ ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో ఆగస్టు 18 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : జులై 19, 2025
ప్రదేశం :హైదరాబాద్, ఆదిలాబాద్, కర్నూల్, ప్రకాశం

**అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
CIN Number:- U65922MH1999PLC120106


## మల్నాడ్ కేసులో యజమానులకు చుక్కెదురు

హైదరాబాద్,జులై 18(సాక్షం): మల్నాడు రెస్టారెంట్ డ్రగ్ పార్టీ కేసులో పబ్ యజమానులకు చుక్కెదురైంది. ఈగల్ టీమ్ మూడు పబ్బుల యజమానులపైన కేసులు నమోదు చేసింది. మల్నాడు రెస్టారెంట్ సూర్యతో ముగ్గురు పబ్ యజమాలతో సంబంధాలు ఉన్నట్లు– తెలిసింది. మూడు పబ్ యజమాలతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లుగా ఈగల్ టీం గుర్తించింది. పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం ప్రత్యేక ఏర్పాట్లు– చేసినట్లు బట్టబయలైంది. దీంతో వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానుల పైన కేసు నమోదు చేశారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లు– సూర్య పేర్కొన్నాడు. క్వాక్ పబ్ రాజా శేఖర్, కోరా పబ్ పృథ్వి వీరమాచినేని, బ్రాడ్ వే పబ్ ఓనర్ రోహిత్ మాదిశెట్టి ఎఫ్ఐఆర్ నమోదైంది.


**LIC HFL** LIC HOUSING FINANCE LTD With you, for your dream home

**ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
బ్యాక్ ఆఫీస్, 201, 2వ అంతస్తు, క్రిషీ సఫైర్, మాదాపూర్, హైటెక్ సిటీ, మెయిన్ రోడ్, హైదరాబాద్-500081, ఫోన్ నెం. 040-40052223

**డిమాండ్ నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీజు జారీ చేయడమైనది.**
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా మీ అభ్యర్థన మేరకు (ఈ క్రింద తెలిపిన కాలమ్ నెం. 2లోని వ్యక్తులకు) **ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారు కాలమ్ నెం. 3లో పొందుపర్చిన వివరముల ప్రకారం షెడ్యూల్ ఆస్తులపై హౌసింగ్ లోన్ ముంజూరు చేయడమైనది. **ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి మీరు చెల్లించవలసిన బకాయిలు చెల్లించుటలో విఫలమైనందున మీ రుణ ఖాతాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు జారీ చేసిన సూచనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది. ఇందుకు సంబంధించి బకాయి చెల్లించమని కోరుతూ రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపిన **డిమాండ్ నోటీసులు** బట్వాడా కాకుండానే మాకు తిరిగి వచ్చినవి. కావున సదరు నోటీసును ఈ పత్రికా ప్రచురణ ద్వారా తెలియజేయుచున్నాము.
ఒక వేళ మీరు (ఈ క్రింద తెలిపిన కాలమ్ నెం. 2లోని వ్యక్తులు) SARFAESI యాక్ట్ 2002లోని **సెక్షన్ 13(2)** క్రింద తెలిపిన విధంగా కాలమ్ నెం. 4లోని బకాయి మొత్తమును & భవిష్య వడ్డీ, అనుషంగిక ఖర్చులు, చార్జీలతో సహా ఈ నోటీసు తేదీ నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించుటలో విఫలమైనట్లయితే **ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి SARFAESI యాక్ట్ సెక్షన్ 13(4) క్రింద మరియు వర్తించు ఇతర నిబంధనల క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను వినియోగించుకొనెదరు. **ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారు చట్టములోని ఏదైనా ఇతర నిబంధనల క్రింద అవసరమని భావిస్తే సదరు ఇతర చర్యలు లేదా లీగల్ ప్రొసీడింగ్స్ చేపట్టుటకు ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీతల పేరు & చిరునామాలు | తనఖాపెట్టిన ఆస్తులు | రావలసిన బకాయి మొత్తము (రూ.లలో) |
|---|---|---|---|
| 1 | **శ్రీమతి ధరావత్ సర్మి (దరఖాస్తుదారు) భర్త డి భద్రు,** నివాసం: ఇం.నెం. 1-9-66/1/2, పోలీస్ కాలనీ, జూలైవాడ, హనుమకొండ, వరంగల్ - 506001. ధరావత్ సర్మి, ప్లాట్ నెం. 63/ఎ, ఇం.నెం. 3-41/2, పరిమళ కాలనీ, వడ్డేపల్లి, కోమటిపల్లి, వరంగల్-506001. **ధరావత్ భద్రు (సహ-దరఖాస్తుదారు) తండ్రి డి. హనుమ,** ఇం.నెం. 1-9-66/1/2, పోలీస్ కాలనీ, జూలైవాడ, హనుమకొండ, వరంగల్ - 506001. ధరావత్ భద్రు, తహశీల్దార్ ఆఫీస్ నెల్లికుదూర్, వరంగల్- 506368. ధరావత్ భద్రు, ప్లాట్ నెం. 63/ఎ, ఇం.నెం. 3-41/2, పరిమళ కాలనీ, వడ్డేపల్లి, కోమటిపల్లి, వరంగల్-506001. **రుణ ఖాతా నెం. 711600001525, డిమాండ్ నోటీసు తేది: 23.06.2025** | వరంగల్ (అర్బన్), జాయింట్ సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలో, వరంగల్ జిల్లా, కోమటిపల్లి గ్రామ పంచాయతీ బోర్డ్, వడ్డేపల్లి, పరిమళ కాలనీ వద్ద సర్వే నెంలు. 10 మరియు 12లో 200 చ॥గ॥లు లేదా 167.22చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 63/ఎలో 975.25 చ॥అ॥ల ప్లింత్ ఏరియాలోని ఖాళీ స్థలంలోని ఇం.నెం. 3-141/2 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 64, పడమర: ప్లాట్ నెం. 63, ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 55. | **తేది: 25.06.2025 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 9,86,059.66 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 2. | **శ్రీమతి కాట్రగడ్డ స్నేహ సాయి (దరఖాస్తుదారు), తండ్రి శ్రీ జితేంద్ర కుమార్ కాట్రగడ్డ,** ఫ్లాట్ నెం. సి-804, శ్రీ సాయి రామ్ టవర్స్, హఫీజ్‌పేట్, మియాపూర్, హైదరాబాద్-500049. శ్రీమతి కాట్రగడ్డ స్నేహ సాయి, టెక్ మహీంద్రా, సర్వే నెం. 64, యూనిట్ నెం. 12, ప్లాట్ నెం. 35 & 36. హైటెక్ సిటీ లేఅవుట్, జూబ్లీ ఎన్‌క్లేవ్, మాదాపూర్, తెలంగాణ 500081. శ్రీమతి కాట్రగడ్డ స్నేహ సాయి, ప్లాట్ నెం. 58లోని విల్లా, "బ్లూ లోటస్ విల్లాస్", సర్వే నెంలు. 103, 106, 107, 122 & 124, భానూర్ గ్రామం, పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా-502305. శ్రీమతి కాట్రగడ్డ స్నేహ సాయి, భర్త శ్రీ వెంకట నవీన్ మండవ. ఫ్లాట్ నెం. 202. జీ హబిటాట్, మంజీర పైప్‌లైన్ రోడ్, మదీనగూడ, హైదరాబాద్-500049. శ్రీమతి కాట్రగడ్డ స్నేహ సాయి భర్త శ్రీ వెంకట నవీన్ మండవ, ఇం.నెం. 11-01. మెయిన్ రోడ్, నాగవలంక, కృష్ణా జిల్లా-521120 **రుణ ఖాతా నెం. 712700003615. డిమాండ్ నోటీసు తేది: 27.06.2025** | శ్రీమతి కాట్రగడ్డ స్నేహ సాయి కి చెందిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 33894/2022, తేది: 30.09.2022 ద్వారా నమోదు చేయబడి రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సంగారెడ్డి, సంగారెడ్డి జెడ్‌పిపి, పటాన్‌చెరు ఎంపిపి, తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మం॥, జి.పి. భానూర్ క్రింద, భానూర్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 103, 106, 107, 122 & 124 లలో 220 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 183.35 చ॥మీ॥7ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 58లోని "బ్లూ లోటస్ విల్లాస్" అను పేరు గల వెంచర్ వద్ద 2446 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (గ్రౌండ్ & మొదటి అంతస్తులు కలిగినవి)గా గల విల్లా యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: విల్లా నెం. 57, దక్షిణం: విల్లా నెం. 59, తూర్పు: విల్లా నెం. 41, పడమర: 33' వెడల్పు రోడ్డు. | **తేది: 27.06.2025 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 1,12,52,454.46 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 3 | **శ్రీమతి ప్రాంకుశం శోబా రాణి (దరఖాస్తుదారు) తండ్రి ప్రాంకుశం,** నివాసం: ఇం.నెం. 2-1-149/ఎ, మాధవ నగర్, రోడ్ నెం. 3, గోపాల్‌పూర్, హన్మకొండ-506002. శ్రీమతి ప్రాంకుశం శోబా రాణి తండ్రి ప్రాంకుశం, యూత్ స్పోర్ట్స్ ఆఫీస్, ములుగు రోడ్, వరంగల్-506002. శ్రీమతి ప్రాంకుశం శోబా రాణి తండ్రి ప్రాంకుశం, నివాసం: లస్కర్ సింగారం యొక్క సర్వే నెం. 265/బి, ఇం.నెం. 2-1-149/1 దగ్గర, విద్యారంగపురి, కె.వి.సి. కాజీపేట్ రోడ్, హన్మకొండ, వరంగల్-506001. శ్రీ తిరునగరి మధుసూదన్ స్వామి (సహ-దరఖాస్తుదారు)తండ్రి వెంకటేశ్వర్లు, నివాసం: ఇం.నెం. 2-04-1214/3, విధాత్రి అపార్ట్‌మెంట్, విద్యానగర్, హన్మకొండ, వరంగల్-506001. శ్రీ తిరునగరి మధుసూదన్ స్వామి తండ్రి వెంకటేశ్వర్లు, హెడ్‌మాస్టర్, జెడ్‌పి హై స్కూల్ బాయ్స్, హుస్నాబాద్, కరీంనగర్-505467. శ్రీ తిరునగరి మధుసూదన్ స్వామి తండ్రి వెంకటేశ్వర్లు, నివాసం: లస్కర్ సింగారం యొక్క సర్వే నెం. 265/బి, ఇం.నెం. 2-1-149/1 దగ్గర, విద్యారంగపురి, కె.వి.సి. కాజీపేట్ రోడ్, హన్మకొండ, వరంగల్-506001. **రుణ ఖాతా నెం. 711600004112. డిమాండ్ నోటీసు తేది: 25.06.2025** | వరంగల్ అర్బన్, జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ అధికార పరిధిలో రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క విస్తరించిన పరిమితుల్లో, హన్మకొండ మం॥, లస్కర్ సింగారం రెవెన్యూ గ్రా॥లోని సర్వే నెం. 265/బి లో 206.50 చ॥గ॥లు లేదా 173.88 చ॥మీ॥ల విస్తీర్ణములోని ప్లాట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కె సాంబ లక్ష్మి భర్త పాపయ్య యొక్క ఇం.నెం. 2-1-149/1, పడమర: డి వెంకటేశ్వర్లు యొక్క ఇం.నెం. 2-1-149/3, ఉత్తరం: ఎ కవిత యొక్క ఇం.నెం. 2-1-145/1, దక్షిణం: 25' వెడల్పు రోడ్డు. | **తేది: 25.06.2025 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 24,97,368.19 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 4 | **శ్రీమతి లంక బాల త్రిపుర సుందరి (దరఖాస్తుదారు)** భర్త లంక గాంధీ, నివాసం: ఇం.నెం. 14-224/1, ప్లాట్ నెం. 59 తూర్పు భాగము మరియు 62 తూర్పు భాగము, రాఘవ నగర్, జైల్ కాలనీ, మీర్‌పేట్, రంగారెడ్డి-500097. శ్రీమతి లంక బాల త్రిపుర సుందరి, ఒరాకిల్ ఇండి ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం. 18 & 19, హైటెక్‌సిటీ, హైదరాబాద్-500081. **రుణ ఖాతా నెం. 710100014487. డిమాండ్ నోటీసు తేది: 25.06.2025** | మీర్‌పేట మున్సిపాలిటీ క్రింద, రంగారెడ్డి జిల్లా, బలాపూర్ మం॥, మీర్‌పేట్ గ్రా॥, జైల్ కాలనీ వద్ద సర్వే నెం. 12 భాగములో 180 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 150.50 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెంలు. 59 తూర్పు భాగము మరియు 62 తూర్పు భాగములో 1070 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో పాటు ఆర్.సి.సి. రూఫ్ కలిగిన ఇం.నెం. 14-224/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 62 దక్షిణ భాగము, తూర్పు: ప్లాట్ నెంలు. 60 మరియు 61, పడమర: ప్లాట్ నెంలు. 59 మరియు 62 పడమటి భాగము. **మొత్తం కాంప్లెక్స్ యొక్క సరిహద్దులు:** ఉత్తరం: 30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: రోడ్డు, తూర్పు: ప్లాట్ నెంలు. 228 & 223 లోని పొరుగువారి ఇల్లు, పడమర: ప్లాట్న ఎం. 221లోని ఇం.నెం. 1-5-444 యొక్క భాగము (పాత నెం. 4-1-100/1/221) మరియు ప్లాట్ నెం.230 లోని పొరుగువారి ఇల్లు. | **తేది: 25.06.2025 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 45,59,771.02 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 5 | **శ్రీ శ్రీనివాస్ పథేం (దరఖాస్తుదారు)** తండ్రి పి పడగయ్య, నివాసం: ఇం.నెం. 1-5-331/31/1, ఎస్‌టి మిచెల్ స్కూల్ దగ్గర, ఓల్డ్ అల్వాల్, హైదరాబాద్-500010. శ్రీ శ్రీనివాస్ పథేం, ఎంపిడిఓ పంచాయత్‌రాజ్ శాఖ, తొగుట, సిద్దిపేట-502372. శ్రీ శ్రీనివాస్ పథేం, ఇం.నెం. 5-334/31, ప్లాట్ నెం. 31 పార్ట్, జొన్నబండ, ఓల్డ్ అల్వాల్, హైదరాబాద్-500010. పథేం మాధవి (సహ-దరఖాస్తుదారు), నివాసం: ఇం.నెం. 1-5-331/31/1, ఎస్‌టి మిచెల్ స్కూల్ దగ్గర, ఓల్డ్ అల్వాల్, హైదరాబాద్-500010. పథేం మాధవి, ఇం.నెం. 5-334/31, ప్లాట్ నెం. 31 పార్ట్, జొన్నబండ, ఓల్డ్ అల్వాల్, హైదరాబాద్-500010. పథెం శ్రీజ, నివాసం: ఇం.నెం. 1-5-331/31/1, ఎస్‌టి మిచెల్ స్కూల్ దగ్గర, ఓల్డ్ అల్వాల్, హైదరాబాద్-500010. పథెం శ్రీజ, ఎంపిడిఓ, పంచాయత్‌రాజ్ శాఖ, తొగుట, సిద్దిపేట- 502372. **రుణ ఖాతా నెం. 712800001456, 1488. డిమాండ్ నోటీసు తేది: 25.06.2025** | రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి మం॥, అల్వాల్ సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, అల్వాల్ గ్రా॥, ఓల్డ్ అల్వాల్, జొన్నబండ వద్ద సర్వే నెంలు. 17, 18, 19, 24, 25 & 34 లలో 150.00 చ॥గ॥లు లేదా 125.4 చ॥మీ॥ల (300 చ॥గ॥లలోనిది) విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 31 భాగములోని నివాస ఇం.నెం. 5-334/31 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 32 భాగము, దక్షిణం: 30'0" వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 31 భాగము, పడమర: 25'0" వెడల్పు రోడ్డు. | **తేది: 25.06.2025 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 44,73,855.52 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 6 | **పాపయ్య చెన్నబోయిన (దరఖాస్తుదారు),** ఇం.నెం. 1-6-141/9/2/1/1/ఎ, సర్వే నెం. 272, విద్యా నగర్, ఎల్ఐసి ఆఫీస్ వెనుక-సూర్యాపేట, సూర్యాపేట, తెలంగాణ-508213. పాపయ్య చెన్నబోయిన, బిపిఎం, సూర్యాపేట బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్, సూర్యాపేట, తెలంగాణ-508213. టెలి-7396088424 (ఎ1పి2). **రుణ ఖాతా నెం. 712000000307. డిమాండ్ నోటీసు తేది: 26.06.2025** | నల్గొండ జిల్లా, సబ్ రిజిస్ట్రార్ సూర్యాపేట, నల్గొండ రిజిస్ట్రేషన్ పరిధి క్రింద, సూర్యాపేట మున్సిపాలిటీ, బెచిరాగ్ మాధవర్ రెవెన్యూ గ్రామ శివారు వద్ద 238 చ॥గ॥లు లేదా 193.98 చ॥మీ॥ల విస్తీర్ణములోని ప్లాట్‌లోని గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కట్ట రామ స్వామి యొక్క భూమి, పడమర: టి జనార్ధన్ రావ్ యొక్క భూమి, ఉత్తరం: సీతయ్య యొక్క భూమి, దక్షిణం: 10'-0 అడుగుల రోడ్డు. | **తేది: 26.07.2025 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 2,44,878.98 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 7 | **విరాజకుమారి పెండ్యాల (దరఖాస్తుదారు),** ఇం.నెం. 6-2-65, 2వ అంతస్తు, 2వ బస్ డిపో లైన్ ఎదురుగా, కాకాజీ కాలనీ, హన్మకొండ, వరంగల్, తెలంగాణ-506002. విరాజకుమారి పెండ్యాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గోపాల్‌పూర్, హన్మకొండ, వరంగల్, తెలంగాణ-506001. విరాజకుమారి పెండ్యాల, ఫ్లాట్ నెం. 504, 2వ అంతస్తు, ఇం.నెం. 2-4-370/504, రామ్‌నగర్ టవర్స్, రామ్‌నగర్, హన్మకొండ, వరంగల్, తెలంగాణ-506001. **రుణ ఖాతా నెం. 711600004680. డిమాండ్ నోటీసు తేది: 30.06.2025** | మున్సిపల్ కార్పొరేషన్ వరంగల్, బ్లాక్ నెం. 4, వార్డు నెం. 2, వరంగల్ సిటీ మరియు జిల్లా, హన్మకొండ, రామ్‌నగర్ (లస్కర్ సింగారం) వద్ద మొత్తం ఏరియా 4082.87 చ॥గ॥లలో 55.00 చ॥గ॥ల అవిభాజ్యవాటా కలిగి "రామ్‌నగర్ టవర్స్"లోని 1043.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, కామన్ ఏరియాలు మరియు బాల్కనీలు కలిగిన 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 504లోని మున్సిపల్ కార్పొరేషన్ ఇం.నెం. 2-4-370/504 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కాలువ మరియు ఆ తరువాత ఫ్లాట్ నెం. 505, దక్షిణం: కాలువ మరియు ఆ తరువాత ఫ్లాట్ నెం. 503, తూర్పు: కామన్ ప్యాసేజ్/కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం/ఖాళీ గ్రౌండ్. | **తేది: 30.06.2025 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 27,55,764.47 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 8 | **వినయ్ కుమార్ దండి (దరఖాస్తుదారు),** ఎంఐజి I-80 ఎన్‌హెచ్‌బి కాలనీ, నిజామాబాద్, తెలంగాణ-503001, మొబైల్: 9440939012, వినయ్ కుమార్ దండి, చీఫ్ ఇంజనీర్ కార్యాలయము, నీటిపారుదల శాఖ, మంచిర్యాల, పెద్దపల్లి, తెలంగాణ-505172. వినయ్ కుమార్ దండి, ప్లాట్ నెం 15 భాగం, మానిక్ భండర్ గ్రామం శివార్, మల్కూర్ మండల్, నిజామాబాద్-503002. దండి ప్రమీల (సహ-దరఖాస్తుదారు), ఎంఐజి I-80 ఎన్‌హెచ్‌బి కాలనీ, నిజామాబాద్, తెలంగాణ-503001, దండి ప్రమీల, ప్లాట్ నెం 15 భాగం, మానిక్ భండర్ గ్రామం శివార్, మల్కూర్ మండల్, నిజామాబాద్-503002. **రుణ ఖాతా నెం. 712400004312. డిమాండ్ నోటీసు తేది: 21.06.2025** | రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ మరియు నిజామాబాద్ రూరల్, రిజిస్ట్రేషన్ సబ్‌జిల్లా ఇటీవల నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిమితుల్లో విలీనం చేయబడి, మాణిక్‌భండర్ గ్రామం యొక్క గ్రామపంచాయతీ పరిధిలో, నిజామాబాద్ జిల్లా, మల్కూర్ మం॥, మానిక్ బండర్ గ్రామ శివారు వద్ద సర్వే నెంలు. 662 & 664 లలో జిపిఎల్.పి.నెం. 54/06/హెచ్‌ఆర్‌ఓ/హెచ్1 ప్రకారం (దక్షిణం వైపు) ప్లాట్ నెం. 15 భాగములో కొత్తగా నిర్మించిన ఆర్.సి.సి. రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ ఇంటి కాళీ స్థలం, ఇంకా ఇంటి నంబర్ కేటాయించబడలేదు. మొత్తం ఏరియా (186.55) చ॥గ॥లు లేదా (157.65) చ॥మీ॥లు, ఆర్.సి.సి. రూఫ్ బిల్టప్ ఏరియా (1600.00) చ॥అ॥లు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 15 భాగము, దక్షిణం: పొరుగువారి ప్లాటు, తూర్పు: ప్లాట్ నెం. 21, పడమర: 33'-0" వెడల్పు రోడ్డు. | **తేది: 19.06.2025 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 58,60,803.08 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 9 | **ఎట్టి జ్యోతి (దరఖాస్తుదారు),** ఇం.నెం. 1-47/1, నల్లాపూర్, తాడ్వాయి, వరంగల్-506001. ఎట్టి జ్యోతి, ప్లాట్ నెం. 48 పార్ట్ & 50 పార్ట్, సర్వే నెం. 1237, బోర్డు పైడిపల్లి గ్రామం, వరంగల్-506006. ఎట్టి సారయ్య (సహ-దరఖాస్తుదారు), ఇం.నెం. 1-47/1, నల్లాపూర్, తాడ్వాయి, వరంగల్-506001. ఎట్టి సారయ్య, ప్రభుత్వ పాఠశాల ఎ హెచ్ ఎస్, కల్యాపల్లి, తాడ్వాయి మండల్, వరంగల్-506344. మొబైల్: 9490582460. ఎట్టి సారయ్య, ప్లాట్ నెం. 48 పార్ట్ & 50 పార్ట్, సర్వే నెం. 1237, బోర్డు పైడిపల్లి గ్రామం, వరంగల్-506006. **రుణ ఖాతా నెం. 711600004909. డిమాండ్ నోటీసు తేది: 30.06.2025** | గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క విస్తరించిన పరిమితుల పరిధిలో, మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు జాయింట్ సబ్-రిజిస్ట్రార్, వరంగల్ (అర్బన్) అధికార పరిధిలో, వరంగల్ జిల్లా (అర్బన్), వరంగల్ మం॥ (ఇంతకుముందు హన్మకొండ మం॥), పైడిపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 1237లో 146.00 చ॥గ॥లు లేదా 122.07 చ॥మీ॥ల విస్తీర్ణము (మొత్తం విస్తీర్ణము 300.00 చ॥గ॥లు లేదా 250.83 చ॥మీ॥లు) కలిగిన ప్లాట్ నెం. 48 & 50 (భాగము)లో 718.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో కవర్‌చేయబడిన ఖాళీ స్థలంలోని ఆర్.సి.సి. గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 49, పడమర: ఇతరుల యొక్క ప్లాట్ నెం. 48 (భాగము) మరియు 50 (భాగము), ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: రాం బాబు యొక్క ప్లాట్ నెం. 50 (భాగము). | **తేది: 30.06.2025 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 25,24,770.45 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 10 | **చామంతుల ప్రవళిక (దరఖాస్తుదారు),** ఇం.నెం. 1-9-44, స్టేషన్ రోడ్, కామారెడ్డి, నిజామాబాద్, తెలంగాణ-503111. చామంతుల ప్రవళిక, ప్లాట్ 3, తూర్పు భాగం, స్నేహపురి కాలనీ, అశోక్ నగర్ కాలనీ, స్నేహపురి పార్క్ దగ్గర, కామారెడ్డి, తెలంగాణ-503111. వినోద్ కుమార్ వేముల (సహ-దరఖాస్తుదారు), ఇం.నెం. 1-9-44, స్టేషన్ రోడ్, కామారెడ్డి, నిజామాబాద్, తెలంగాణ-503111. వినోద్ కుమార్ వేముల, ఎస్‌పి ఆఫీస్, కామారెడ్డి, కలెక్టరేట్ దగ్గర, నిజామాబాద్, తెలంగాణ-503111. వినోద్ కుమార్ వేముల, ప్లాట్ 3, తూర్పు భాగం, స్నేహపురి కాలనీ, అశోక్ నగర్ కాలనీ, స్నేహపురి పార్క్ దగ్గర, కామారెడ్డి, తెలంగాణ-503111. **రుణ ఖాతా నెం. 712400003922, 712400004614. డిమాండ్ నోటీసు తేది: 30.06.2025** | సర్వే నెం. 804/82లో ఉత్తరం నుండి దక్షిణం వరకు: 60.0 అడుగులు మరియు తూర్పు నుండి పడమర వరకు 17.5 అడుగులు మరియు మొత్తం 1050.0 చ॥అ॥లు (116.66 చ॥గ॥లు) దానికి సమానమైన 97.5 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నంబర్ 3 యొక్క తూర్పు భాగంలోని ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 771.2 చ॥అ॥లు ఎరుపు రంగు అనుబంధ ప్రణాళికలో చూపబడిన నిర్మించిన మొత్తం ఆర్‌సిసి ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్లాట్ నెం. 9, దక్షిణం: 40.0 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ఖాళీ ప్లాట్ నెం. 4, పడమర: ఖాళీ ప్లాట్ నెం. 3 యొక్క మిగిలిన పడమటి భాగం. | **తేది: 30.06.2025 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 36,26,716.25 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 11 | **మెర్గు యాదగిరి (దరఖాస్తుదారు),** ఇం.నెం. 3-5, దామ్మన్నపేట్ గ్రామం, వర్ధన్నపేట్, వరంగల్- 506313. మెర్గు యాదగిరి, టిఎస్ పోలీస్ 5వ బి ఎన్, మమ్నూర్, వరంగల్, తెలంగాణ-506002. మెర్గు యాదగిరి, ప్లాట్ నెం. 1 (పార్ట్) & 2 (పార్ట్), సర్వే నెం. 865 & 867, వరంగల్ ఫోర్ట్, బద్రకాలి నగర్, ఖిలా, వరంగల్-506004. మెరుగు నాగలక్ష్మి (సహ-దరఖాస్తుదారు), ఇం.నెం. 3-5, దామ్మన్నపేట్ గ్రామం, వర్ధన్నపేట్, వరంగల్- 506313. మెరుగు నాగలక్ష్మి, ప్లాట్ నెం. 1 (పార్ట్) & 2 (పార్ట్), సర్వే నెం. 865 & 867, వరంగల్ ఫోర్ట్, బద్రకాలి నగర్, ఖిలా, వరంగల్- 506004. **రుణ ఖాతా నెం. 711600010710. డిమాండ్ నోటీసు తేది: 30.06.2025** | సబ్ రిజిస్ట్రార్ వరంగల్ ఫోర్ట్ అధికార పరిధిలో రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వరంగల్ సిటీ & జిల్లా (ఇంతకుముందు వరంగల్ మం॥), వరంగల్ మం॥, ఖిలా (ఫోర్ట్) ఫోర్ట్ వరంగల్ రెవెన్యూ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 1346 & 1349 (పాతది), కొత్త నెంలు. 865 & 867 లలో 157.50 చ॥గ॥లు దానికి సమానమైన 131.68 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెంలు. 1 (భాగము) & 2 (భాగము)లో 807.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో ఖాళీ స్థలంలో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో కూడిన ఆర్.సి.సి.రూఫ్ నిర్మాణము కలిగిన భవనము యావదాస్తి. సరిహద్దులం తూర్పు: పి. పద్మ (అమ్మకందారు) యొక్క ప్లాట్ నెం. 1 (భాగము) & 2 (భాగము), పడమర: పి. పద్మ (అమ్మకందారు) యొక్క ప్లాట్ నెం. 1 (భాగము) & 2 (భాగము), ఉత్తరం: ప్రతిపాదిత 30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: హుస్సేన్ యొక్క ఖాళీ స్థలం. | **తేది: 30.06.2025 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 49,53,753.60 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 12 | **ప్రదీప్ పోలు (దరఖాస్తుదారు),** ఇం.నెం. 2-10-764, జ్యోతి నగర్, కరీంనగర్, తెలంగాణ-505215. ప్రదీప్ పోలు, జిల్లా స్పెషల్ బ్రాంచ్, కేరాఫ్ రూరల్ పోలీస్ స్టేషన్ జగిత్యాల్, కరీంనగర్-505001. ప్రదీప్ పోలు, ఫ్లాట్ నెం. 303, 3వ అంతస్తు, డిఎన్ఎస్ రెసిడెన్సీ, ప్లాట్ నెం. 8, రామచంద్రాపూర్ కాలనీ, కరీంనగర్, తెలంగాణ - 505472. **రుణ ఖాతా నెం. 712600007334. డిమాండ్ నోటీసు తేది: 30.06.2025** | కరీంనగర్ జిల్లా రిజిస్ట్రేషన్ (ఇం.నెం. 8-3-294/4/ఎ దగ్గర) మరియు సబ్ జిల్లా అధికార పరిధి క్రింద, మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్ పరిధిలో కరీంనగర్ టౌన్‌లోని రాంపూర్ ఏరియా, రామచంద్రాపురం కాలనీ ప్రాంతం వద్ద సర్వే నెం. 961 లో మొత్తం 847.76 చ॥గ॥లు లేదా 708.72 చ॥మీ॥లలో 44.00 చ॥గ॥ల అవిభాజ్యవాటా కలిగిన డిఎన్ఆర్ రెసిడెన్సీకి సంబంధిన ప్లాట్ నెం. 8 యావదాస్తి. **మొత్తం భూమి మరియు భవనము యొక్క సరిహద్దులు:** తూర్పు: ఖాళీ ప్రదేశం మరియు వామన శర్మ మరియు ఇతరుల యొక్క ఇం.నెం. 8-3-294/4/ఎ, పడమర: డి వెంకట మూర్తి యొక్క సర్వే నెం. 962/బిలోని ప్లాట్ నెం. 32, ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇం.నెం. 8-3-287/ఎ/3 మరియు ఇతరుల ఖాళీ ప్రదేశం. **షెడ్యూల్ బి:** కరీంనగర్ జిల్లా రిజిస్ట్రేషన్ మరియు సబ్ జిల్లా అధికార పరిధి క్రింద, మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్ పరిధిలో ఇక్కడ జోడించిన దాని ప్రకారం కరీంనగర్ టౌన్‌లోని రాంపూర్ ఏరియా, రామచంద్రాపురం కాలనీ ప్రాంతం వద్ద సర్వే నెం. 961 లోని ప్లాట్ నెం. 8,"డిఎన్ఆర్ రెసిడెన్సీ" అను అపార్ట్‌మెంట్ భవనములో 1165 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలతో కలుపుకొని) స్టిల్ట్ ఫ్లోర్‌లో 60 చ॥అ॥ల కార్ పార్కింగ్ ప్రాంతంతో పాటు, ఆర్.సి.సి.తో నిర్మించబడిన మూడవ అంతస్తులో నివాస ఫ్లాట్ నెం. 303 యావదాస్తి. ఫ్లాట్ కొరకు సరిహద్దులు: తూర్పు: కారిడార్ మరియు స్టెయిర్‌కేస్, తరువాత ఫ్లాట్ నెం. 302, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఖాళీ ప్రదేశం, తరువాత ఫ్లాట్ నెం. 304, దక్షిణం: ఖాళీ ప్రదేశం. | **తేది: 30.06.2025 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 35,73,221.67 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |

**తేది: 16.07.2025, ప్రదేశం: హైదరాబాద్** **సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

## టీడబ్ల్యూజేఎఫ్‌ను బలోపేతం చేయండి

**–రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

తుంగతుర్తి, జూలై 18: జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ను బలోపేతం చేయాలని ఫెడరేషన్



రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సంఘంలోని బాధ్యులంతా సమిష్టిగా ఎప్పటికప్పుడు జర్నలిస్టులకు అండగా ఉండాలని, సమస్యలపై స్పందించాలని అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆయన స్థానిక ఫెడరేషన్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు. స్థానిక జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు జిల్లా కమిటీ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్వాయి జానయ్య, గుండగాని జమున, జిల్లా సంయుక్త కార్యదర్శి, నియోజకవర్గం అడ్ హక్ కమిటీ కన్వీనర్ వంగాల వెంకన్న, సభ్యులు బండి కిరణ్, షేక్ జాని, సీనియర్ జర్నలిస్టు నాంపల్లి శ్రీనివాస్, వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు

చిట్యాల జులై 18(సాక్ష్యం): మాజీ విద్యుత్ శాఖ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను చిట్యాలలో బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి



శేపూరి రవీందర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యుత్ శాఖ మంత్రిగా జిల్లాకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, నాయకులు కోనేటి ఎల్లయ్య, జిట్టా శేఖర్ ఆవుల ఆనంద్, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, కమ్మంపాటి నరసింహ, రామగిరి జనార్దన్ రావు, మదూరి రవీందర్ రావు, పోలోజు కన్నయ్యచారి, కూనూరు శంకర్, రాములు, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో సుదర్శన క్రియ

చిట్యాల జులై 18(సాక్ష్యం): యోగా ప్రాణామాయం ధ్యానం సుదర్శన క్రియ వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని నిద్ర నాణ్యత కూడా పెరుగుతుందని శ్రీనివాసరావు గురూజీ అన్నారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు సారథ్యంలో చిట్యాల లోని ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర డైరీ చైర్మన్ గుత్తా అమిత్





రెడ్డి సహకారంతో శుక్రవారం ప్రారంభమైన మెడిటేషన్, సుదర్శన క్రియ శిక్షణ తరగతులకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా తరగతికి హాజరైన వారికి పలు ఆరోగ్య విషయాల పట్ల అవగాహన కల్పించారు. మానసిక ప్రశాంతత పెరిగి ఆరోగ్యం సిద్ధిస్తుందని అన్నారు. కింద కూర్చోలేని వారు కూడా కుర్చీలో కూర్చొని యోగ చేయవచ్చని సూచించారు. బైపాస్, స్టంట్ చేయించుకున్న వారు సైతం తరగతులకు హాజరై తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచు కోవచ్చని అన్నారు. మన అందరి లక్ష్యం మాత్రల ఉపయోగం లేని జీవితం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి మొక్కల పంపిణీ

చిట్యాల జులై 18(సాక్ష్యం): చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో 2025-26 వన మహోత్సవం సందర్భంగా ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున గ్రామంలో ఇంటింటికి పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి రమేష్ లు పంపిణీ చేసి మొక్కలు బ్రతికే విధంగా చూడాలని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోలగొని స్వామి, కాంగ్రెస్ పార్టీగ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, నాయకులు పల్లపు బుద్ధుడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్ట్ లపై సమీక్ష నిర్వహించిన భట్టి విక్రమార్క

**పవర్ ప్రాజెక్ట్ యూనిట్లను ఆలస్యం కాకుండా చూసుకోవాలి**

**ప్రాజెక్టుల పనులు తీరుపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలి**

నల్గొండ జులై 18(సాక్ష్యం) రాష్ట్రంలోని అన్ని హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్టులలోని అన్ని యూనిట్లు వినియోగంలోకి తీసుకురావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,విద్యుత్ శాఖ



మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన నాగార్జునసాగర్ జెన్ కో పవర్ హౌస్ ను సందర్శించి రాష్ట్రంలోని హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై పై సమీక్ష నిర్వహించారు. ముందుగా అధికారులు అన్ని అధికారులు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఆయా పవర్ ప్రాజెక్టుల వారిగా ప్రస్తుత పరిస్థితిని వివరించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి అధికారులకు వివిధ అంశాలపై దిశ నిర్దేశం చేస్తూ అన్ని హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్ట్ లలోని అన్ని యూనిట్లు వినియోగంలో తీసుకురావాలన్నారు. నిర్దేశించిన సమయం ప్రకారం వాటిని పూర్తి చేయాలన్నారు. పవర్ ప్రాజెక్టు యూనిట్లు ఆలస్యం కాకుండా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం ఉండవద్దని అన్ని ప్రాజెక్టుల పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని, ఇందుకొక క్యాలెండర్ ను రూపొందించాలని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో దాని ప్రకారం ప్రతి వారం సమీక్షించాలి. ప్రతి సంవత్సరం పవర్ కు డిమాండ్ పెరుగుతున్నదని, సంవత్సర కాలంలోనే 2000 మెగావాట్ల పవర్ డిమాండ్ పెరిగిందని, పెరుగుతున్న పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని పవర్ ను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రపంచంలో వస్తున్న నూతన సాంకేతికతపై సిబ్బందికి అప్డేట్ అయ్యే విధంగా శిక్షణ ఇవ్వాలని, దీనిపై అధ్యయనం చేసి పెరుగుతున్న పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని అప్డేట్ అయ్యేలా చూడాలన్నారు. ఇందుకు పీరియాడికల్ సమీక్షలు నిర్వహించాలని,రాష్ట్రంలో ఉన్న జెన్కో సిబ్బంది సీఎండి మొదలుకొని కిందిస్థాయి వరకు కొత్త టెక్నాలజీ పై మూడు రోజులపాటు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో రెన్యూవబుల్ ఎనర్జీ పై దృష్టి సారించాలని, ప్రపంచవ్యాప్తంగా



రెన్యూవబుల్ ఎనర్జీకి వెళ్తున్న దృష్ట్యా దీనిపై దృష్టి సారించాలన్నారు. గడచిన సంవత్సరం కాలంలో జెన్కో సిబ్బంది ఒక పద్ధతి ప్రకారం పనిచేయడం వల్ల ఎలాంటి బ్రేక్ డౌన్లు, విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్ ను అందించగలిగామని, ఇందుకుగాను ఆయన శాఖలోని అధికారులు, సిబ్బందిని అభినందించారు. విద్యుత్ ఉత్పత్తి సరఫరాలో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిదీ విద్యుత్ పైన ఆధారపడి ఉన్నదని, రాష్ట్ర స్థూల ఉత్పత్తి విద్యుత్ పైన ఆధారపడిందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ హరీష్ ఆయా ప్రాజెక్టులపై వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అదనపు కలెక్టర్లు జే. శ్రీనివాస్, నారాయణ అమిత్, హైడల్ డైరెక్టర్ పి. బాలరాజు, సిఇ నారాయణ, ఎస్ఈ లు వెంకటరమణ,ఓ అండ్ ఎం డి ఎస్ ఈ రఘురాం, సివిల్ ఎస్ ఈ డి రామకృష్ణారెడ్డి, సి ఈ మంగేష్ కుమార్,ఈ ఉపేందర్ తదితరులు ఈ సమీక్షకు హాజరయ్యారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు

**మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు సహకారం**

**ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

కోదాడ జులై 18 (సాక్ష్యం) రేషన్ కార్డుల కోసం ప్రజలు దిగులు చెందాల్సిన అవసరం లేదని, అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం రోడ్డులో గల దేగ బాబు ఫంక్షన్ హాల్ నందు నూతన రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొని మాట్లాడారు. ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన ప్రజల కోరిక నెరవేర్చుతుండడం సంతోషంగా ఉందన్నారు. 4201 కొత్త రేషన్ కార్డులు లబ్దిదారులకు అందజేశారు. రేషన్ షాపుల ద్వారా రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. అనంతరం కాశినాథమ్ పంక్షన్ హాల్ నందు జరిగిన కోదాడ నియోజకవర్గం లోని 6 మండలాల మహిళా సమాఖ్య సభ్యులతో ఇందిరా మహిళ శక్తి సంబరాలు -2025 లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి కోదాడ శాసన సభ్యురాలు యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎవరి మీద ఆధార పడకుండా స్వయంగా ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఎస్ హెచ్ జి ల ద్వారా ప్రభుత్వం ఆర్థికంగా సహాయం అందిస్తుందని తెలిపారు. ఎస్ హెచ్ జి ల ద్వారా టైలరింగ్, డైరీ పారం, కోళ్ల ఫారం,ఇందిరా మహిళా శక్తి ద్వారా క్యాంటీన్స్, బస్సు లు, బ్యూటీ పార్లర్,మిల్క్ పార్లర్, ఫిష్ మొబైల్స్ వాహనాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ లాంటివి ఏర్పాటు చేసుకొనేందుకు రుణం అందించి స్వయంగా ఆర్థికంగా మహిళలు బలోపేతం కావాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతి





నిధులతో ఏర్పాటుచేసిన గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం నియోజకవర్గంలోని 260 మందికి మంజూరైన రూ.85.36 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పద్మావతి లబ్దిదారులకు అందజేశారు. అనంతరం పట్టణంలో కోదండరామాలయంలో జరిగిన పూజల్లో ఎమ్మెల్యే పద్మావతి పాల్గొన్నారు. దేవతలకు సారె అందజేసే పూజల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కోదాడ డివిజన్ రెవెన్యూ అధికారి సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, మోతె మండల తాసిల్దార్, సీనియర్ అసిస్టెంట్ శైలజ, డిటి సూరయ్య, ఆర్ఐ రాజేష్ ,జగదీష్, డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ,ఇందిరా మహిళా శక్తి డైరెక్టర్ సునీత,ఎ పి డి సురేష్, మాజీ శాసన సభ్యులు వేనేపల్లి చందర్ రావు, చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మార్కెట్ కమిటీ చైర్మన్. ఏపూరి తిరుపతమ్మ,వైస్ చైర్మన్ బషీర్, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రమీల రమేష్, వైస్ చెర్మన్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది పేదలకు పెన్నిధి

**- వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**

చౌటుప్పల్ జూలై 18 (సాక్ష్యం) సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని లక్కారంలో గల క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చొరవతో లబ్ధిదారులకు



సీఎం సహాయనిది చెక్కులు అందజేశారు. ఈ నేపథ్యంలో రెడ్డి బావి గ్రామానికి చెందిన నందగిరి జ్యోతికి 60 వేలు,పంతంగి గ్రామానికి చెందిన ఆనగంటి అనితకి 37 వేలు,జై కేసారం గ్రామానికి చెందిన గుత కాంతారెడ్డికి 20 వేలు,పెద్ద కొండూరు గ్రామానికి చెందిన గూడూరు యాదిరెడ్డికి,ముప్పిడి సత్తయ్య 60 వేలు, 16,500 రూపాయలు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, గ్రామ శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్, బోయినపల్లి అరుణ్ కుమార్, నాయకులు మాజీ ఎంపిటిసి బద్దం కొండల్ రెడ్డి, మాధగొని శేఖర్ గౌడ్, బోయ అంబేద్కర్, వీరమల్ల సత్తయ్య గౌడ్, ఊదరీ శ్రీనివాస్, కడగంచి జనార్ధన్, పల్లె వెంకటేష్ గౌడ్, నందగిరి పరమేష్ గౌడ్, బోయ యాదయ్య, గూడూరు బాలవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ ఎంట్రన్స్ లో ప్రతిభ కనబరిచిన ఆశ్రితకు పలువురి ప్రశంస

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్18: జేఈఈ ఎంట్రన్స్ 2025పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ఆశ్రితను శుక్రవారం పలువురు బిజెపినాయకులుఅభినందించారు.



ఆర్మూర్మున్సిపల్పరిధిలోనిమామిడిపల్లిలోనివాసముంటున్నప్రముఖ న్యాయవాది, బార్ అసోసియేషన్ ఆర్మూర్ ప్రధాన కార్యదర్శి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్ పెద్ద కూతురు జెస్సు ఆశ్రిత జేఈఈఅడ్వాన్స్-2025సంవత్సరంలోనిర్వహించిన ఎంట్రాన్స్ లో ఉత్తీర్ణత సాధించి బనారస్ హిందూ యూనివర్సిటీ ( బి హెచ్ యు ) వారణాసి ఐఐటి కి ఎంపిక అయినందుకు జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి అంకాపూర్ లోని తన స్వగృహానికిశుక్రవారంఆహ్వానించి తను భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సివిల్స్ పరీక్షలకు సన్నద్ధం కావాలని, తల్లిదండ్రులకు మంచి పేరుతేవడమేకాకుండా జన్మస్థలానికి సైతం మర్చిపోకుండా సేవా కార్యక్రమాలు చేయాలని ఆశీర్వదిస్తూ. భారత ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటు స్థానమైన వారణాసిలో ఐఐటి సీటు సాధించినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సన్మానం చేసి మిఠాయిని తినిపించి అభినందించారు.

# విద్యార్థులకు మెన్యూ ప్రకారం రుచికరమైన భోజనం వడ్డించాలి

సాక్ష్యం న్యూస్ సదాశివపేట: సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలంలోని శుక్రవారం రోజునమద్దికుంట గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలు ఇంగ్లీష్ మరియు ఉర్దూ మీడియం,ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రాథమికోన్నత పాఠశాల ఉర్దూ మీడియంలో ఉర్దూ ఇంగ్లీష్ తెలుగు వ్రాయించి,చదివించడం జరిగిందని అనంతరం ప్రాథమికోన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు తరగతి వారిగా గణితం సామర్థ్యాలను చేయించడం జరిగిందని, మధ్యాహ్న భోజనం వంటశాలను పరిశీలించి, రుచికరంగా వండి వడ్డించాలని తెలపడం జరిగిందని ఆవరణలో పెంచిన కిచెన్ గార్డెన్ బాగుందని హెచ్.ఎంను అభినందించడం జరిగిందని తెలిపారు. మండలంలోని మధ్యాహ్న భోజనము వండుతున్న పాఠశాలలో మెన్యూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని వండి వడ్డించాలని తెలపడం జరిగిందని,ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీలో వివిధ సబ్జెక్టుల లో విద్యార్థులను పరిశీలించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు,ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు భబిత సిరాజుద్దీన్, సిఆర్పి రాజేశ్వర్ మరియు టీచర్స్ పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఏఎన్ఏం పద్మ

చిట్యాల జులై 18(సాక్ష్యం): సీజనల్ పేదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎన్ఎం



పద్మ అన్నారు.చిట్యాల. మండలం తాళ్ళవేలంల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏవైనా అనారోగ్య సూచనలు కనిపిస్తే వెంటనే సంబంధిత వైద్యులని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఏం అయూబ్ పాషా, ఏఎన్ఏం శైలజ, ఆశా వర్కర్లు విజయ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా ప్రభుత్వం: ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ జులై 18 (సాక్ష్యం): జర్నలిస్టు కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి హామీ ఇచ్చారు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో నూతనంగా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా ఎన్నికైన



పిడమర్తి గాంధీని జిల్లా జర్నలిస్ట్ నాయకులు అంజన్ గౌడ్ తో కలిసి సన్మానించారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని పేర్కొన్నారు. సమావేశం ఏర్పాటు చేసి జర్నలిస్ట్ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సీపీఎం సీనియర్ నాయకుడు దొడ్డా నారాయణరావు మృతి పట్ల నివాళులు

కోదాడ జులై 18 (సాక్ష్యం ) చిలుకూరుకు చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు దొడ్డా నారాయణరావు ఇటీవల మృతి చెందడంతో, శుక్రవారం పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. బిజెపి సీనియర్ నాయకులు సుంకర లింగారెడ్డి, జిల్లా జనార్దన్ రావు, మట్ట నరసింహారెడ్డి, ఇస్లావత్ రవి నాయక్, సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశులు, దొడ్డ రమేష్, దొడ్డ సురేష్ బాబు గారు, ముసి శ్రీనివాస్ ముదిరాజ్ గారు తదితర నాయకులు పాల్గొనడం జరిగినది.


## పంతంగి టోల్ ప్లాజా వద్ద పోలీసుల నాకాబందీ

### సరైన పత్రాలు లేని పలు వాహనాలు సీజ్

చౌటుప్పల్ జూలై 18 (సాక్ష్యం ): చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద చౌటుప్పల్ ఏసిపి ఏసిపి పటోళ్ళ మధుసూదన్ రెడ్డి ,పోలీస్ సిబ్బందితో కలిసి



నాకాబందీ నిర్వహించి, విస్తృతం గా వాహనాలను తనిఖీలు చేశారు. సరైన పత్రాలను లేని పలు వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అక్రమ రవాణా, ప్రభుత్వ



నిషేధిత పదార్థాలు రవాణా, అనుమానిత వ్యక్తుల కట్టడి, నేరాల నియంత్రణే లక్ష్యం తో ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ నాకాబందీ లో చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్, రూరల్ సీఐ రాములు, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి లేని పాలకులు

### జూలై 22న కలెక్టరేట్ వద్ద ఆందోళన

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

వరంగల్ జులై18 (సాక్ష్యం న్యూస్ ) : సమస్యలతో సతమతమవుతున్న పేద మధ్యతరగతి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని రాజకీయాల కోసం హామీలు గుప్పిస్తూ ఆచరణలో గాలికి



వదిలేస్తున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆరోపించారు. ఎం సి పి ఐ యు వరంగల్ నగర కమిటీ సమావేశం కామ్రేడ్ ఎగ్గని మల్లికార్జున అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జిల్లాలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని జూలై 22న జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్నట్లు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వరంగల్ నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా వివిధ తరగతుల ప్రజానీకం అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి ఆచరణలో అరాకొర అమలు చేసి గొప్పలు చెప్పుకుంటున్నాయన్నారు. స్థానికంగా కనీస మౌలిక సదుపాయాలు సైతం కల్పించకపోవడం సిగ్గుచేటని అన్నారు. పేదలు ప్రభుత్వ భూములను గుర్తించి కాపాడాలని అలాగే నిలువ నీడ కోసం గుడిసెలు వేసుకొని పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని గత అనేక దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప పేద ప్రజలకు మాత్రం ఇండ్లు ఇండ్ల స్థలాలు పట్టాలు అందని ద్రాక్షగానే మిగిలాయని అన్నారు. పేదల నివసించే కాలనీలు వాడల్లో మంచినీటి సౌకర్యం డ్రైనేజీ రోడ్లు వీధిదీపాలు సైతం సరిగా లేని పరిస్థితి నెలకొన్నదని ఇలాంటి పరిస్థితుల్లో అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పేదల నివసించే కాలనీలలో సందర్శించి సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులు స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు వారి కుట్రలను గమనించాలని కోరారు. ఈ క్రమంలో పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించాలని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 22న కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టినట్లు బాధిత ప్రజానికం పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు ఆ దిశలో ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాలోత్ సాగర్ ముక్కెర రామస్వామి నగర నాయకులు ఐతం నాగేష్ మాలోత్ ప్రత్యూష గణిపాక ఓదెలు నలివెల రవి పరిమళ గోవర్ధన్ రాజు తాటికాయల రత్నం సింగారపు దాసు ఎండి అక్బరుద్దీన్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫామ్ ఆయిల్ పంట సాగుతో పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ

### మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ): రాష్ట్రంలోని రైతులందరికీ ప్రభుత్వం అండగా నిలిచి వివిధ పంటలు



పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందని, ఫామాయిల్ పంట సాగుతో రైతు పెట్టుబడి తక్కువ పెట్టి ఎక్కువ ఆదాయం పొందవచ్చని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా గోవిందరావుపేటమండలంలోని చల్వాయి గ్రామంలో పామాయిల్ పంట సాగు చేస్తున్న రైతులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్ర ల తో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పామాయిల్ పంట సాగు చేయడానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. పామాయిల్ పంట వేసిన పొలంలో ఇతర పంటలు వేసే అవకాశం ఉందని రెండు పంటల ద్వారా రైతుకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. జిల్లాలో పండించిన పామాయిల్ గింజలను ఇతర ప్రాంతాలకు తరలించకుండా ములుగు మండలం జంగాలపల్లి గ్రామ సమీపంలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం దేశంలోని ప్రజలందరూ సంతోషంగా ఉంటారని, ప్రకృతి కలుషితం కాకుండా చెట్లను కాపాడుకోవాలని తెలిపారు. గోవిందరావుపేట మండలంలో 70 ఎకరాలలో పామాయిల్ పంట సాగు చేయడం హర్షించదగ్గ విషయమని, మంత్రి చొరవ వల్ల మంజూరు కావడం జరిగిందని తెలిపారు.హాఆయిల్ ఫామ్ సాగును ఈ జిల్లాలో 2002-23వ సంవత్సరంలో 820 ఎకరాలు 2023-2024 సంవత్సరంలో 834 ఎకరాలు 2024-25 వ సంవత్సరంలో 99 ఎకరాలు ఇప్పటివరకు ఈ సంవత్సరం 246 ఎకరాలు సాగు చేయడం జరిగిందని తెలిపారు. నాలుగో సంవత్సరంలో మొదటి కోత 2 నుంచి 3 టన్నుల దిగుబడి, ఏడవ సంవత్సరం నుండి పదవ సంవత్సరం వరకు, పది టన్నుల దిగుబడి వస్తుందని తెలిపారు. అనంతరం చలవాయి పిఎస్ఆర్ గార్డెన్స్ వద్ద హరిత హారం లో భాగంగా మంత్రి సీతక్క కలెక్టర్ తో కలిసి మొక్కలను నాటారు. గోవిందరావుపేట



ఐదు ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతు బండమీది కుమారస్వామికి శుభాభినందనలు తెలిపారు. నాలుగు సంవత్సరాలు ఆయిల్ ఫామ్ తోటలు కాపాడితే 30 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం ప్రతినెల వస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలలను కె ఎన్ బయోసైన్స్ కంపెనీ కొని ఒక టన్నుకు రూ.17,463 నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని రైతులను మంత్రి కోరారు. రానున్న రోజులలో రైతులను ఒప్పించి పామాయిల్ పంట సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చని, బై బ్యాక్, ఏర్పాటు చేయగల పంట ఆయల్ ఫామ్ అని, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కూడా జిల్లా మండల లోని నిరుపేద కుటుంబ లబ్ధిదారులకు రేషన్ కార్డు పత్రాలను మంత్రి సీతక్క అందచేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి, డి. సంజీవ రావు, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, ములుగు డివిజన్ ఉద్యాన అధికారి శ్రీకాంత్ ఏటూర్ నాగారం డివిజన్ ఉ ద్యాన అధికారి కోపిరి లావణ్య, తహసిల్దార్ సృజన కుమార్, ఏఈఓ గోపాల్ రెడ్డి, ఆయిల్ ఫామ్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్ కుమార్ రెడ్డి, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ స్టాఫ్హాసురేష్, ప్రజా ప్రతినిధులు, ఆయిల్ ఫామ్ రైతులు, రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శివమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు.!

### తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా!!

సాక్ష్యం న్యూస్, శివంపేట: శివంపేట మండల కేంద్రంలోని చంది



గ్రామంలో బంగారు గని శివమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆ విషయమును స్థానికులు శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లారు. తక్షణమే గ్రామస్తుల కోరిక మేరకు తన సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం స్థానికుల ద్వారా అందజేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం రెడ్డి, మాజీ ఉ పసర్పంచ్ ఎల్లం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యనారాయణ యాదవ్, వెంకట్ రెడ్డి, శంకరయ్య సురేష్, మరియు పబ్బమహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాట్మెంటన్ షటిల్ కోర్టు ఎత్తు పెంచండి

మెట్ పల్లి (సాక్ష్యం న్యూస్) అంబేద్కర్ స్టేడియము లో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



జువ్వాడి నర్సింగ రావు స్టేడియంలో బ్యాట్మెంటన్ కోర్టు నిర్మించారు కానీ ఎత్తు తక్కువ ఉండటం వలన క్రీడాకారులకు ఆటల రూల్స్ ప్రకారం ఆడటానికి వీల్లేకుండా ఉంది షటిల్ ఆడినప్పుడు కాక్ ఇనుప రేకులకు ఇనుప పైపులకు తగులుట వలన క్రీడాకారులకు ఇబ్బంది కలుగుతుంది ఏ టోర్నమెంట్ కూడా ఆడడానికి వీలు లేకుండా ఉంది దయచేసి ఆటకు తగిన రూల్స్ ప్రకారం షటిల్ కోర్టు ఎత్తు పెంచగలరని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం సమర్పించడం జరిగింది.బ్యాట్మెంటన్ కోర్టు ను పరిశీలించిన జువ్వాడి నర్సింగ్ రావు బ్యాట్మెంటన్ కోర్టును పరిశీలించడం కోసం అధికారులను పంపిస్తాను అని తెలుపడం జరిగింది...ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్, జెరిపోతుల బాబు, ఆల్ రౌండర్ గంగాధర్, ప్రతాప్ రెడ్డి, మార్గం సురేష్, శ్రీకేశ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న యంజి గ్రూపు సభ్యులు

మెట్ పల్లి ( సాక్ష్యం న్యూస్) ఆషాఢమాస బోనాల సందర్భంగా పట్టణ శివారులోని మహాలక్ష్మీ



అమ్మవారికి యంజి గ్రూపు సభ్యులు మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ..మెట్ పల్లి పట్టణ,చుట్టూ ప్రక్కల అన్ని గ్రామాల ప్రజలందరూ చల్లగా ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కూరవాలని ప్రజలందరు పాడి పంటలతో సుభిక్షంగా,ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరుకొని మొక్కలు చెల్లించుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుమ్మనపల్లి రాంప్రసాద్,ఆకుల ప్రవీణ్,అంగడి పురుషోత్తం,పన్నాల మాధవ రెడ్డి,జెట్టి లక్ష్మణ్,బొడ్ల గౌతమ్, కోరుట్ల రాజు,బీరుకుల విజయ్,పొల్కం శివ,రమేష్ యాదవ్,దైవిక్ పటేల్, హిమాన్షు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## కనక ధారాకు శ్రద్ధాంజలి ఘటించిన జంగా రాఘవ రెడ్డి

హన్మకొండ జులై 18 (సాక్ష్యం న్యూస్ ) : హన్మకొండ పరిధిలోని కాజిపేటలో 63 వ డివిజన్ కు చెందిన మాజీ



కార్పొరేటర్ గుంటి క ం వ రా ర స్వా వి ం సతీమణి కనక ధారా మృతిచెందింది. విషయ తెలుసుకున్న తెలంగా ణా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి గుంటి కనక ధారా భౌ తిక ఖాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి తన ప్రఘాడ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.

## మహిళల భద్రతకు షీ టీంలు ఏర్పాటు

### వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ జులై18( సాక్ష్యం న్యూస్ ) : వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మహిళల భద్రతకు నాలుగు షీ టీం విభాగాలను ఏర్పాటు చేసినట్లు వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. షీ టీంపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం రూపొందించిన పోస్టర్లను శుక్రవారం వరంగల్ సీపీ పోలీస్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ ఆకతాయిలు ఎవరైనా మహిళలను వేధిస్తే తక్షణమే షీటీంను సంప్రదించాలన్నారు.



## విభజన కన్నా వైసిపితోనే విధ్వంసం

### జగన్ ఐదేళ్ల పాలనపై మండిపడ్డ నిమ్మల

విశాఖపట్నం,జులై18(సాక్ష్యం): రాష్ట్ర విభజన కంటే వైసీపీ పాలన కాలంలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగిందని మంత్రి నిమ్మల రామనాయుడు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ పాలనగాడిలో పెడుతున్నామన్నారు. వెంటిలేటర్ మీద ఉన్న ఆర్థిక వ్యవస్థను ఐసీయూలోకి తీసుకొస్తున్నామని



తెలిపారు. 2047 నాటికి తెలుగు జాతిని నెంబర్ వన్‌గా ఉంచాలని శ్రమిస్తున్నామని వెల్లడించారు. ప్రతిపక్ష హోదా లేని వ్యక్తి జగన్ అడుగడుగునా రాక్షసతత్వంతో అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్ట్ 41.5 నుంచి 45.7 మీటర్ల ఎత్తుపైన రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. పోలవరానికి విధ్వంసం తీసుకువచ్చింది జగన్ అంటూ విరుచుకుపడ్డారు.

2027, డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని.. 2025, డిసెంబర్ నాటికి డయాఫ్రంవాల్ పూర్తి చేస్తామని మరోసారి స్పష్టం చేశారు. 45.72 మీటర్ల ఎత్తులో ఎలాంటి మార్పు లేదన్నారు. సెకండ్ ఫేజ్‌లో నిర్వాసితులకు పూర్తిగా క్లియర్ చేసి అప్పుడు దాన్ని 45.7 నీటిని నిల్వ చేస్తామని వెల్లడించారు. పోలవరం నిధులను కూడా మళ్లించిన వ్యక్తి జగన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. పోలవరం ఈ ఏడాది లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా నీటిని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. పోలవరంలో, బనకచర్లలో వృధాగా పోయిన నీటిని, రాయలసీమకి పంపించాలన్నది తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. గోదావరిలో సుమారు మూడు వేల టీ-ఎంసీల నీరు సముద్రంలో కలిసిపోతుందన్నారు. వరద సమయంలో మాత్రమే 200 టీ-ఎంసీలు తరలించాలని ఆలోచన చేస్తున్నామన్నారు. రాష్ట్రాలు వేరు కావచ్చు పార్టీలు వేరు కావచ్చు కానీ తెలుగు ప్రజలందరూ ఒక్కటే అని.. ఆ నీటిని వినియోగించుకుని లబ్ధి పొందాలని చెప్తున్నామన్నారు. జగన్ పొరుగు రాష్ట్రానికి మేలు చేకూర్చే విధంగా మాట్లాడిన మాటలు విచిత్రంగా ఉన్నాయన్నారు. ఎగువ రాష్ట్రాల హక్కులు తీరిన తర్వాత వృధా జలాల సముద్రంలో కలిసిపోతున్నాయన్నారు. బనకచర్ల ప్రాజెక్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు- ప్రైవేట్ వ్యక్తులను కూడా భాగస్వామి చేస్తామని చెప్పారు. ఆ ప్రాజెక్టు ద్వారా కచ్చితంగా ఆదాయం సమకూరే మార్గాలని చూస్తామని తెలిపారు. హంద్రీనీవకు జగన్ ఒక తట్టమట్టి గానీ, ఒక రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రయత్నం చేస్తామన్నారు మంత్రి.

## స్థానిక సంస్థల బలోపేతానికి కృషి

### వాటి నిధులను వాటికే ఖర్చుచేస్తాం: ఆనం

నెల్లూరు,జులై 18(సాక్ష్యం): కేంద్రం నుంచి రావల్సిన నిధులు వస్తున్నాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల నిధులను వారికే కేటాయిస్తామని.. గత ప్రభుత్వం లాగా ఆ నిధులను కూటమి ప్రభుత్వం వాడుకోదని స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... సర్పంచ్‌లు జెడ్పీటీసీ, ఎంపీటీసీలు వారి ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. గతంలో సచివాలయాలు ప్రారంభించి పూర్తి చేయకుండా వదిలి వేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఈ వ్యవస్థను గాడిలో పెట్టడానికి చర్యలు చేపట్టిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను ఇంటింటికీ వెళ్లి అధికారులు పంపిణీ చేశారని.. వాలెంటరీ వ్యవస్థ లేకుండానే అమలు చేశారని చెప్పుకొచ్చారు. కేంద్రం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్‌లో 28 వేల కోట్లు-రూపాయలు ఇస్తామంటే, 2 వేల కోట్లు- కూడా గత ప్రభుత్వం వినియోగించు కోలేదని విమర్శించారు. తల్లికి వందనం కార్యక్రమంలో నిధులను తల్లి అకౌంట్‌లో జమ చేశారని తెలిపారు. మంత్రి లోకేష్ చిత్తశుద్ధిగా అమలు చేసిన తీరును అందరూ అభినందిస్తూ జెడ్పీ మీటింగ్‌లో అందరం తీర్మానం చేశామన్నారు. నాడు నేడులో భాగంగా జిల్లాలో అసంపూర్తిగా నిలిచిన పాఠశాల భవనాలను పూర్తి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## టిటిడి ఇవో పేరుతో నకిలీ ఫేస్‌బుక్ అకౌంట్

తిరుపతి,జులై18(సాక్ష్యం): ఫేక్ ఫేస్ బుక్ కేటుగాళ్లు. ఇప్పుడు టీటీడీ ఈవో శ్యామలరావు పేరుతో ఫేక్ ఫేస్ బుక్ అకౌంట్ క్రియేట్ చేశారు. ఫేక్ అకౌంట్ నుండి మెసేజ్ లు పంపి డబ్బులు అడుగుతున్నారని... భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి సూచించింది. ఈవో శ్రీ జె. శ్యామలరావు పేరుతో ఫేస్‌బుక్‌లో గుర్తుతెలియని వ్యక్తులు నకిలీ ఖాతాను సృష్టించి, భక్తులకు సందేశాలు పంపుతూ డబ్బులు కావాలని కోరుతున్నారని టీటీడీ దృష్టికి వచ్చిందని... ఇది పూర్తిగా మోసగాళ్ల నకిలీ చర్యగా గుర్తించడం జరిగిందని పేర్కొంది. భక్తులు ఇటువంటి నకిలీ అకౌంట్లకు దూరంగా ఉండాలని టీటీడీ కోరింది. ఎవరికైనా ఇలాంటి సందేహాస్పద సందేశాలు వస్తే వెంటనే టీటీడీ విజిలెన్స్ విభాగానికి చెందిన సెల్ నెం: 9866898630. లేదా టీటీడీ టోల్ ఫ్రీ నెం: 18004254141 కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని కోరింది.భక్తులు కేవలం అధికారిక వెబ్‌సైట్, సోషల్ మీడియా అధికారిక ఖాతాల ద్వారా వచ్చే సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని విజ్ఞప్తి చేసింది.

## ఎస్సి,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్ల వ్యవహారం

### రూల్ ఆఫ్రిజర్వేషన్లపై మంత్రుల కమిటీ సమావేశం

అమరావతి,జులై 18(సాక్ష్యం): ఎస్సి,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై మంత్రుల కమిటీ సమావేశమైంది. శుక్రవారం నాడు వెలగపూడి సచివాలయంలో మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, గుమ్మడి సంధ్యారాణి, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, పలువురు ఉన్నతాధికారులు సమావేశమై చర్చించారు. ఈ సంధర్భంగా ఇతర రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తీరు, పలు కేసుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులపైనా సమావేశంలో సుధీర్ఘంగా చర్చించారు. ఈ అంశంపై మరొకసారి సమావేశం కావాలని మంత్రుల కమిటీ-నిర్ణయించింది. ఈ అంశంపై మరింత అధ్యయనం చేసి ఎవరికి ఇబ్బందులు లేకుండా నిర్ణయం తీసుకుంటామని మంత్రుల కమిటీ తెలిపింది.

## ఉప్పాడ తీరప్రాంత కోతకు పరిష్కారం

### కేంద్రం సానుకూలంగా ఉందని పవన్ ఆశాభావం

కాకినాడ,జులై 18(సాక్ష్యం): కాకినాడ జిల్లా ఉప్పాడలో తీరప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దీని కోసం ఇప్పటికే కేంద్ర హోంశాఖకు సీఎం ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. రూ.323 కోట్లతో రక్షణ నిర్మాణాల విషయాన్ని ఎన్‌డీఆర్‌ఎఫ్ పరిశీలిస్తోందన్నారు. కాకినాడ ప్రజల ఆకాంక్షలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా గుర్తిస్తారని విశ్వసిస్తున్నా. ఏటా కోత వల్ల 12 మీటర్ల వరకు నష్టం వాటిల్లుతోంది. తీరప్రాంత గ్రామాలు, మత్స్యకారుల ఇళ్లు తీవ్రంగా ప్రభావితమయ్యాయని పవన్ పేర్కొన్నారు.

# గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో... గ్రీన్ హైడ్రోజన్‌కు పెరిగిన ప్రాధాన్యం

### ఉత్పత్తి...స్టోరేజీ వంటి అంశాలపై పరిశోధనలు

### గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు సూచనలు

అమరావతి,జులై18(సాక్ష్యం): గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు ఈ విషయంపై పరిశోధనలు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలని చంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా గ్రీన్ హైడ్రోజన్ కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది.. 500 గిగావాట్ల హరిత విద్యుత్ తయారీ చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యంగా నిర్దేశిరచుకున్నారు.. నీతి అయోగ్ కూడా దీనిపై దృష్టి సారించింది.. ఎనర్జీ తయారీకి ఖర్చును ఎలా తగ్గించాలి అని ఆలోచిస్తున్నాం అని అన్నారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు- చేసిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం పాల్గొని ఎనర్జీ కంపెనీల ఎండీ, సీఈవోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. మీ ఆలోచనలు వినడానికి, ఆవిష్కరణలు తెలుసుకోవడానికే ఇక్కడకు వచ్చాను.



విద్యుత్ సంస్కరణలు మొదట ప్రారంభించింది నేనే. సంస్కరణలు అమలు చేసిన కారణంగా అప్పట్లో అధికారం కోల్పోయాం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీపై దృష్టి సారించాలి. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలని అభిలషించారు. విద్యుత్ సంస్కరణలు దేశంలో తొలిసారి ప్రారంభించింది నేనే.. సంస్కరణలు అమలు చేసిన కారణంగా నేను అప్పట్లో అధికారం కోల్పోయాను.. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీపై ప్రధానంగా దృష్టి పెట్టాలని సూచించారు. రెండు రోజులు పాటు మీరు ఇక్కడ ఉంటారు.. మన ప్రధాని కూడా 500 గిగావాట్ తో డౌన్ స్ట్రీమ్ ఇండస్ట్రీగా గ్రీన్ ఎనర్జీపై కృషి చేస్తున్నారు.. ఏపీ హైడ్రోజన్ వ్యాలీగా మారాలని నిర్ణయించాం.. దానికి అవసరం అయినా టెక్నాలజీ మీరు తీసుకురావాలని సూచించారు. మీ అందరికి బెస్ట్ ప్లేస్ ఏపీలో ఉంది.. కాబట్టి మీరు అందరు ముందుకు రావాలని చంద్రబాబు కోరారు. గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు దీనిపై పరిశోధనలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ సభ్యుడు సారస్వత్ కూడా పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్స్‌పై ఉక్కుపాదం .. చట్టాలకు మరింత పదను

### వచ్చే అసెంబ్లీలో చట్ట సవరణ బిల్లు

### డిప్యూటీ స్పీకర్ కె. రఘురామకృష్ణ రాజు

అమరావతి,జులై 18(సాక్ష్యం): సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం మోపే విధంగా ప్రస్తుతం ఉన్న చట్టానికి మరింత పదును పెట్టే విధంగా వచ్చే శాసన సభా సమావేశాల్లో చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు- ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ అభిప్రాయ పడుతున్నట్లు ఆ కమిటీ చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- స్పీకర్ కె. రఘురామకృష్ణ రాజు తెలిపారు. పటిష్టమైన చట్ట రూపకల్పనకు హోం, ఐటి శాఖ కార్యదర్శులతో నేడు జరిగిన ఆంధప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- సమావేశంలో సమగ్రంగా చర్చించడం జరిగిదని ఆయన తెలిపారు. శుక్రవారం రాష్ట్ర శాసన సభ భవనంలోని తమ ఛాంబరులో కమిటీ-సభ్యులు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే పి విష్ణు కుమార్ రాజు మరియు చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ తో కలసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడిచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుచున్న సైబర్ -క్రై-మ్స్ నియంతణ్రకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే పలు ఆదేశాలు జారి చేయడం జరిగిందని, వారి ఆదేశాల మేరకు ఈ అంశంపై ఆంధప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు- తెలిపారు. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ వల్ల రాష్ట్రంలోని ఎంతోమంది



అమాయకులు మోసపోతున్నారని, వీటికి సంబందించి కేవలం 4 శాతం కేసులు మాత్రమే రిజిస్టరు అయ్యాయని, మొత్తం రూ.960 కోట్లు- మేర మోసం జరిగిందని, ఇందులో రూ.300 కోట్ల వరకూ రికవరీ చేయడం జరిగిందని గత ఏడాది నివేదికలు వెల్లడిచేస్తున్నట్లు- ఆయన తెలిపారు. ఈ లెక్కన ఏడాది దాదాపు రూ.30 వేల కోట్ల వరకూ సైబర్ క్రైమ్ మోసాలు జరుగుచున్నట్లు- ఆయన తెలిపారు. మోస పూరిత యాప్స్ ను రూపొందించే వారిపై మరియు సిస్టమ్స్ లో వాటిని లోడ్ చేసేవారిపై కేసులు పెట్టే అవకాశం ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం లేదని, అయితే ఆ చట్టానికి సవరణ చేయడం ద్వారా గ్రాస్ రూట్ లెవివ్ లో క్రైమ్ సిండికేట్ మొత్తాన్ని నియంత్రించే విధంగా నూతన చట్టాన్ని తీసుకురానున్నామన్నారు. ఇందుకు సంబందించి సమగ్రమైన నివేదికను తమ కమిటీ- త్వరలో శాసన సభ స్పీకర్ కు నివేదిదించనున్నట్లు- ఆయన తెలిపారు. డిజిటల్ అరెస్టు చేసినట్లు- మోసపూరితమైన కాల్స్, సందేశాలు రావడం వల్ల ఎంతో మంది అమాయకులు భయభ్రాంతులకు గురై ఆత్మహత్యలు కూడా చేసుకుంటు-న్న సంఘటనలు సమాజంలో చోటు చేసుకుంటున్నాయన్నారు. అసలు డిజిటల్ అరెస్టు అనే విధానమే లేదని, ఇటువంటి మోసపూరితమైన కాల్స్, సందేశాలకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఇటు- వంటి మోసాలకు సంబందించిన సమాచారాన్ని 1930 కు వెంటనే ఫిర్యాదు చేసిన-ల్గ÷టెతే తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 40 మంది ఆపరేటర్లు మూడు షిఫ్టుల్లో పనిచేసే విధంగా సి.ఐ.డి. శాఖ కాల్ సెంటర్ ను నిర్వహించడం జరుగుచున్నదని ఆయన తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖులతో పలు మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయించే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నామని, ఏడాది కాలంలో ఈ సైబర్ -క్రై-మ్స్ ను పూర్తి గా అరికట్టే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలనేది తమ కమిటీ- యొక్క ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. వాట్సాప్ గవర్నెన్సు కూడా ఎంతో పారదర్శకంగా పనిచేస్తున్నదని, లక్ష్యానికి మించి దాదాపు 10 లక్షల ట్రాన్జాక్షన్స్ ఈ వాట్సాప్ గవర్నెన్సు ద్వారా జరిగాయని, ఈ ఎ÷-లాట్ ఫార్మ్ ద్వారా కూడా సైబర్ - క్రై-మ్ నేరాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఆంధప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- సభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యంగా నాలుగు రకాలైన సైబర్ క్రైమ్స్ ద్వారా ప్రజలను మోసగించడం జరుగుచున్నదన్నారు. తక్కువ వడ్డీ ఋణాల యాప్స్, బెట్టింగ్ యాప్స్, కాల్ సెంటర్ల ద్వారా పోర్న్ వీడియోలు, లింకులు పంపించడం మరియు బ్యాంక్ ఓటిపిలను అడగం ద్వారా సైబర్ మోసాలు జరుగుచున్నాయన్నారు. ఇటు- వంటి నేరాలను నియంత్రించేందుకు ప్రభుత్వం తన వంతు కృషి చేస్తున్నదని, అయితే ప్రజలు కూడా వీటి విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరస్తుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన ఆయన కోరారు. అంతకు ముందుకు శాసన సభ కమిటీ హాల్లో చైర్మన్ మరియు ఆంధప్రదేశ్ శాసనసభ డిప్యూటీ- స్పీకర్ కె. రఘు రామకృష్ణ రాజు అధ్యక్షతన జరిగిన ఆంధప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- సమావేశంలో శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, డిప్యుటీ- సెక్రటరీ కె.రాజకుమార్, కమిటీ- సభ్యులు శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పల్లా శ్రీనివాసరావు, పి విష్ణు కుమార్ రాజు, గురజాల జగన్మోహన్, హోం శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం కుంభకోణంలో తుదిదశకు సిట్ విచారణ

**ఆధారాలతో అడ్డంగా దొరికిన గత పాలకులు**

**దోపిడీని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉంది**

**టిడిపిపి సమావేశంలో చంద్రబాబు**

అమరావతి,జులై18(సాక్ష్యం): వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో సిట్ విచారణ తుది దశకు చేరిందని సీఎం చంద్రబాబు అన్నారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

అన్ని ఆధారాలతో గత పాలకులు అడ్డంగా దొరికారు. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా దోచుకున్నారు. దోపిడీ ఏ స్థాయిలో జరిగిందో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది. కేసు విచారణ పారదర్శకంగా జరగాలనే ఇప్పటివరకు మాట్లాడలేదు. జగన్.. తాను చేసిన తప్పుల్ని కూడా మనమీదకు నెట్టేసే రకం. కేంద్రంలో తెదేపా కీలకపాత్ర పోషిస్తున్నందున ఎంపీల తీరు ఇంకా మెరుగుపడాలి.

రాష్ట్ర అంశాలే ప్రధాన అజెండాగా ఎంపీలు ఇంకా బాగా మాట్లాడాలి. రాష్ట్ర ప్రగతిని దేశస్థాయిలో వివరించాల్సిన బాధ్యత ఎంపీలదేనని చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉ



ండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ నెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టుల పరిష్కారం వంటి అంశాలపై చర్చించారు. 9 ప్రధాన అంశాలు అజెండాగా పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. వివిధ కేంద్ర పథకాల ద్వారా రుణాల మంజూరులో జాప్యం, మహిళా ప్రజా ప్రతినిధులపై సోషల్ మీడియాలో వైకాపా అసభ్య ప్రచారం వంటి అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు మీడియాతో మాట్లాడుతూ.. కూటమి పాలనలో అమరావతికి రూ.15 వేల కోట్ల నిధులు తెచ్చుకున్నామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయంపై ప్రస్తావించబోతున్నాం. ఎమర్జెన్సీ పాలనకు 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దానిపై చర్చిస్తాం. క్వాంటం వ్యాలీపై చర్చిస్తాం. భారత్ గౌరవ్ రైళ్లు, ఏరోస్పేస్ పాలసీపై పార్లమెంట్‌లో చర్చిస్తాం. పెండింగ్ ప్రాజెక్టుల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలని కోరతామని అన్నారు.

## తప్పలను కప్పి పుచ్చుకునేందుకే విమర్శలు

### అబద్ధాలే పునాదిగా పబ్బం గడుపుకునే యత్నం

### జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి పార్థసారథి

విశాఖపట్నం,జులై 18(సాక్ష్యం): గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం, పోలవరం, నీటిపారుదల ప్రాజెక్టుల అంశంలో తప్పిదాలపై ప్రజల దృష్టి మరల్చడానికి వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని మంత్రి పార్థసారథి విమర్శించారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం మీద విమర్శలు చేస్తూ.. అబద్ధాలే పునాదిగా చేసుకొని పబ్బం గడుపుకునేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని మంత్రి పార్థసారథి అన్నారు. కేవలం రాజకీయలబ్ధి కోసమే ఇదంతా చేస్తున్నారని ఆయన విమర్శించారు.తమిళనాడులో పార్టీలు రాజకీయంగా విభేదించినా.. రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి పని చేస్తాయని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఇక్కడ మాత్రం స్వార్థ పూరిత ప్రతిపక్ష ఉండటం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. గత టీ-డీపీ ప్రభుత్వ హయాంలో 70 శాతం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసినా.. గత జగన్ సర్కారు ప్రాజెక్ట్ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు.జగన్.. ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాడు.. దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు.. అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి.. ఆ ప్రయోజనాలు రైతన్నలు పొందేలా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. వైఎస్ జగన్ బాధ్యత గల రాజకీయ నాయకుడిగా పనిచేయాలని ఆయన హితవు పలికారు. రప్ఫా.. రప్ఫా నరికేస్తు.. పొడి చేస్తాం అంటు-న్నారు.. పోలీసులు సక్రమంగా పనిచేయకూడదని, విద్వేష పూరిత ప్రసంగాలు చేస్తున్నారు, పోలీసులుపై కించపరిచేలా మాట్లాడుతున్నారని మంత్రి విమర్శించారు. జగన్.. మీడియాను టిష్యూ పేపర్తో పోల్చారంటే.. మీడియాపై ఆయనకి ఎలాంటి గౌరవం ఉందో చూడండని మంత్రి అన్నారు. జగన్ కి ఏ వ్యవస్థ మీద గౌరవం లేదు.. ఈ రాష్ట్రానికి నిధులు, పెట్టు-బడుదారులు ఎవరూ రాకూడదని ఇలా చేస్తున్నారని మంత్రి చెప్పారు. ఈ విద్వేషాల్ని ప్రజలు గమనిస్తున్నారని, కూటమి ప్రభుత్వం వచ్చాక విశాఖలో అభివృద్ధి పరుగులు పెడుతోందని మంత్రి చెప్పుకొచ్చారు.

# టిడిపి ఎంపిలతో చంద్రబాబు సమీక్ష.. పార్లమెంట్‌లో సమావేశాలపై దిశానిర్దేశం

అమరావతి,జులై 18(సాక్ష్యం): రాష్ట్రానికి రావాల్సిన నిధులపై పార్లమెంటులో పోరాటం చేయాలని, అలాగే రాష్ట్రప్రయోజనాలకు సంబంధించి ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాని ఎంపిలకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశర చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టుల పరిష్కారం వంటి అంశాలపై చర్చించారు. 9 ప్రధాన అంశాలు అజెండాగా పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. వివిధ కేంద్ర పథకాల ద్వారా రుణాల మంజూరులో జాప్యం, మహిళా ప్రజా ప్రతినిధులపై సోషల్ మీడియాలో వైకాపా అసభ్య ప్రచారం వంటి అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం తెదేపా



పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు మీడియాతో మాట్లాడుతూ.. కూటమి పాలనలో అమరావతికి రూ.15 వేల కోట్ల నిధులు తెచ్చుకున్నామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయంపై ప్రస్తావించబోతున్నాం. ఎమర్జెన్సీ పాలనకు 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దానిపై చర్చిస్తాం. క్వాంటం వ్యాలీపై చర్చిస్తాం. భారత్ గౌరవ్ రైళ్లు, ఏరోస్పేస్ పాలసీపై పార్లమెంట్‌లో చర్చిస్తాం. పెండింగ్ ప్రాజెక్టుల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలని కోరతామని అన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## అర్హులందరికీ రేషన్ కార్డుల మంజూరు: రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క )

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ):
ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి



అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామ పంచాయతీ లో మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి రేషన్ కార్డు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా నూతన పథకాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. రేషన్ కార్డులు మంజూరు కోసం గతంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 222 రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా జిల్లా యంత్రాంగం పూర్తి చేసిందని సంబంధిత అధికారులను అభినందించారు. సన్న



బియ్యం ఉచితంగా పంపిణీ చేయడంతో కడుపునిండా తిండి తిని కంటి నిండా నిద్రపోతున్నారని హర్షం వ్యక్తం చేశారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి పలు వ్యాపారాల్లో అవకాశం కల్పిస్తూ మహిళా గ్రూపు సంఘాలకు ప్రభుత్వం 26 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందజేసిందన్నారు, పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు ఎవరు నిరాశ చెందవద్దని విడతల వారీగా నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ ఫలాలను చూసి ఓర్వలేక కొందరు రాజకీయం చేస్తున్నరని, గత పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. రానున్న రోజులలో సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని తొమ్మిది మండలాల్లోనీ నిరుపేదలు దరఖాస్తు చేసుకోగా వాటిని పరిశీలించి 6 వేల 207 కొత్త కార్డులను, 20 వేల 609 కార్డులో కుటుంబ సభ్యుల చేర్చడం జరిగినదని, అర్హులకు నూతన కార్డులను పంపిణీ చేయడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లాలో మొత్తం 97వేల 634 రేషన్ కార్డులు ఉండగా వారందరికీ మూడు నెలల సన్న బియ్యాన్ని సరఫరా చేయడం జరిగిందని అన్నారు. అంతకుముందు వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో కోటి 25 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన అంతర్గత సిసి రోడ్లకు డ్రైనేజీలను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్రలతో కలిసి ప్రారంభించారు. అనంతరం లక్ష్మీదేవి పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణం లో 5 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను మంత్రి ప్రారంభించారు. బూర్గుపేట మారేడుగొండ చెరువు నుండి నీటి విడుదలను చేశారు. అదవి రంగాపూర్ గ్రామంలో 3.5 కోట్ల అంచనా వ్యయం తో నిర్మించనున్న 33/11 కె వి విద్యుత్ ఉపకేంద్రం ను శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జీ, డి సి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేని, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ మన్సూర్ నాయక్, డి ఈ నాగేశ్వర రావు, ఇరిగేషన్ ఈ ఈ జగదీశ్వర్, తహసిల్దార్ గిరి బాబు, ఎంపి డి ఓ రాజు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రేషన్ కార్డు లబ్ధిదారులు, రైతులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపీ సత్తా చాటాలి

ఖానాపురం జులై18 (సాక్ష్యం న్యూస్ ) :
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపీ సత్తా చాటాలని,అందుకు కార్యకర్తలు కృషి చేయాలని బూత్ కమిటీల పరిశీలన ప్రత్యేక ఇంచార్జి బన్న ప్రభాకర్ అన్నారు. ఖానాపురం మండల పరిధిలోని 30 బూత్ కమిటీల పరిశీలిన ,సమీక్ష జరిగింది. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో బన్న ప్రభాకర్ మాట్లాడుతూ



ప్రతి గ్రామంలో బిజెపీ పార్టీ తరుపున అభ్యర్థులను బరిలో ఉంచి వారి గెలుపుకు కృషిచేయిలన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఏ విధంగా ముందుకు పోవాలి అనే దానిమీద దిశ నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు రాధారపు అశోక్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ జల్లి మధు, ప్రధాన కార్యదర్శులు కలకోటి సహదేవ్ అనుబతుల విజయ్ ఉపాధ్యక్షులు మండవ నరేష్ సీనియర్ నాయకులు శ్యామ మల్లా రెడ్డి కోరిటాల శ్రీనివాస్ బెల్లం రాజేందర్, షేక్ ఖలీల్ – సుల్తానా బేగం, బానోతు అనిల్ నాయక్ లవన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల ప్రార్థన సమయానికి చేరుకున్న డీఈవో.!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.
శివంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా



సందర్శించారు. ఉపాధ్యాయులు పిల్లలతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం తరగతుల నిర్వహణ, విద్యార్థుల సామర్థ్యాలు, వివిధ రిజిస్టర్లు పరిశీలించారు. తరగతి గదుల సుందరీకరణను అభినందించి, విద్యార్థుల స్పందనల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు లక్ష్మణ రావు, స్వప్న కుమారి, రాజేంద్ర ప్రసాద్లకు పలు సూచనలు చేసారు. ఆయన వెంట ఎంఈఓ బుచ్చా నాయక్ , కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బాలచంద్రం , క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రవీందర్ , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్బిఐ వారి సహకారంతో ఆత్మకూర్ పాఠశాలలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలంలోని ఆత్మకూర్ ఉన్నత మరియు



ప్రాథమిక పాఠశాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా–సదాశివపేట శాఖ వారి సహకారంతో నిర్మాణ్ సంస్థ వారు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని ముఖ్యంగా విద్యార్థులకు మంచినీటి కోసం ఆర్వో ప్లాంట్, కంప్యూటర్లు, ప్రింటర్ కం జిరాక్స్, మైక్ సెట్, 25 డ్యూయల్ డెస్కులు,2 అల్మారాలు, ఆఫీస్ ఫర్నిచర్, స్పోర్ట్స్ మెటీరియల్ అందించడం జరిగిందని, ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం టాయిలెట్స్ నిర్మాణం చేశారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు, ఇట్టి సహకారం అందించిన ఎస్బిఐ సదాశివపేట బ్యాంక్ మేనేజర్ శివాజీ రాథోడ్, నిర్మాణ్ సంస్థ అధికారి రంజిత్ కుమార్, పాఠశాల అభివృద్ధికి ముఖ్యకారకులు గ్రామ నాయకులు బింబాదర్ చారి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బ్యాంక్ మేనేజర్ శివాజీ రాథోడ్ మాట్లాడుతూ పాఠశాలకు అభివృద్ధికి మునుముందు కావల్సిన తనవంతు సహకారాన్ని అందిస్తారని తెలిపారని, నిర్మాణ సంస్థ అధికారి రంజిత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే ప్రతి కార్యక్రమంలో ముందుంటామని తెలిపారు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ యువ నాయకులు







బింబాదర్ చారి మాట్లాడుతూ పూర్వ విద్యార్థిగా తాను పాఠశాలకు అభివృద్ధిలో పాల్గొనడం సంతోషం కలిగించిందని,ఇట్టి కార్యక్రమానికి సహకరించిన ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ మరియు నిర్మాణ సంస్థ సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం నాగరాణి ఇన్చార్జి హెచ్.ఎం రామకోటయ్య,టీచర్స్ సిఆర్పి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## కొత్త రేషన్ కార్డుల జారీతో పేద కుటుంబాలలో ఆనందం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ జులై 18 (సాక్ష్యం న్యూస్ ) :
కొత్త రేషన్ కార్డుల జారీతో పేద కుటుంబాలలో ఆనందం కనిపిస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గీసుగొండ మండలంతో పాటు 15,16 డివిజన్ లకు చెందిన పేద కుటుంబాలకు పిఎస్ఆర్ గార్డెన్స్ యందు నూతన రేషన్ కార్డులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజల సంక్షేమానికి నా మొదటి ప్రాధాన్యత అని, కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి పథకాలను మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేకపోయిందన్నారు.
గత 10 సంవత్సరాల నుండి నూతన రేషన్ కార్డు ఇవ్వకపోవడంతో నిరాశతో పేదలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూశారని అన్నారు. పేదల కళ్ళలో ఆనందం చూస్తుంటే నాకు గర్వంగా ఉందన్నారు. కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్, సీఎంఆర్ చెక్కుల పంపిణీలో ముందంజలో ఉన్నామని అన్నారు. నీళ్లు నిధులు నియామకాల పేరుతో తెలంగాణ సెంటిమెంట్ తో ప్రజలను రెచ్చగొట్టిన కెసిఆర్ కుటుంబం వారి పాలనలో అందినంత దోచుకున్నారని విమర్శించారు. ఆంధ్ర నాయకత్వం దోచుకున్న దానికంటే కెసిఆర్ కుటుంబం అధికంగా దోచుకున్నారన్నారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు, పెట్రోల్ పంపులు నిర్వాహణ,పాల డైరీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం సమాజం ఆనందంగా ఉంటుందన్నారు.



## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

నారాయణఖేడ్ జూలై 18( సాక్ష్యం న్యూస్ ):
నారాయణఖేడ్ పట్టణంలోని ఐబి గెస్ట్ హౌస్ లో శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు లాటి తూటాలకు బలి అయ్యి స్వరాష్ట్రం సాధించాక గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం కేజీ టు పీజీ విద్యను అందిస్తామని ప్రగల్భాలు పలికి విద్యావ్యవస్థను పూర్తిగా



ప్రైవేటీకరణకు ప్రోత్సహించింది అన్నారు. అంతేకాకుండా గత 16 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కూడా గత ప్రభుత్వ చేసిన పొరపాట్లు చేస్తూ విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు ఎనిమిది వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండడం వలన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాల విషయంలో ఏమాత్రం సిద్ధ వహించకపోవడం దారుణం అన్నారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేసి విద్యార్థులని ఆదుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విద్య శాఖ మంత్రిని కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చైతన్య,జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి అశోక్ ఇసాక్ సతీష్ ప్రతాప్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గోల్ హనుమాన్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మహాలక్ష్మమ్మకు మొక్కులు చెల్లింపు

మెట్ పల్లి (సాక్ష్యం న్యూస్)
పట్టణంలోని గోల్ హనుమాన్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి డప్పు సప్పుల్లతో బోనం



సమర్పించినైవేద్యాలు, సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సంగు గంగాధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సంఘం తరపున అమ్మవారికి మొక్కులు చెల్లించి ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు కురవాలని అమ్మవారిని వేడుకున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సంగు గంగాధర్, ప్రధాన కార్యదర్శి ఓల్లాడపు లింబాద్రి, ఏశమేని గణేష్, బోడ్ల రాజేందర్, పుప్పాల ఆత్మారం, బోడ్ల రాహుల్, జెట్టి రూపేష్, బొడ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## శివంపేటలో పోచమ్మ బోనాల మహోత్సవమును విజయవంతం చేయండి.!

పంచాయతీ కార్యదర్శి కొమరవెల్లి రమాదేవి.!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.



శివంపేట మండల కేంద్రంలో ఆదివారం రోజు జరిగే గ్రామ దేవతలు అయిన పోచమ్మ మరియు ముత్యాలమ్మ దేవతల బోనాల మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని శివంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి గ్రామ ప్రజలకు, మరియు నాయకులకు విజ్ఞప్తి చేశారు. పోచమ్మ ముత్యాలమ్మ దేవతల దేవాలయాల వద్ద కావాల్సిన ఏర్పాట్లను చేపడుతున్నామని అన్నారు.

## గిరిజన తండాలో వీధి కుక్కల దాడిలో మూడేళ్ల బాలుడు మృతి.!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని రూప్ల తండాలో వీధి కుక్కల దాడిలో ఓ బాలుడు మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. రూప్లా



తండాకు చెందిన లావణ్య, ఒబ్యా దంపతుల మూడేళ్ల నితిన్ శుక్రవారం బయట ఆడుకుంటుండగా వీధి కుక్కలు దాడి చేశాయి అని, దాడిలో తీవ్రంగా గాయపడిన నితిన్ ను నర్సపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నితిన్ శుక్రవారం సాయంత్రం మృతి చెందారు.

## మన్నె కులం సంఘం బోనాలపండుగ జాతర ఉత్సవాలు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట:

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణంలో మన్నె కులం కమిటీ ఆధ్వర్యంలో ఆషాడం సందర్భంగా అమ్మవారికి ఈరోజు కల్వకుంట





లో బోనాలు తీయడం జరిగింది ఇందులో పాల్గొన్నవారు. గౌరవ అధ్యక్షులు మన్నె కృష్ణ పోలీస్. అధ్యక్షులు మన్నె పాపారావు. ఉపాధ్యక్షులు. మన్నె కృష్ణ మన్నె వేణుగోపాల్. ప్రధాన కార్యదర్శి మన్నె ప్రమోద్. సంయుక్త కార్యదర్శి మన్నే రాజేందర్. కోశాధికారి మన్య భాస్కర్. సహాయ కార్యదర్శులు. మన్నె రాజు ఆర్టీసీ మన్నె మొగులయ్య మన్నె వెంకట్. సుమారు బోనాల పండుగ కల్వకుంటలో అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది.

## ఓయూ లో ఘనంగా కొంగల పాండు జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 18:

ఓయూ జె ఎ సి నాయకులు,బండారు పీఠం వ్యవస్థాపకులు కొంగల పాండు జన్మదిన వేడుకలు ఓయూలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జన్మదిన వేడుకను ఘనంగా జరుపుకోవాలని వయసు పెరుగుదలతో పాటు మన అభివృద్ధినీ బేరిజు వేసుకోవాలన్నారు. మంచి ఆశయాల ధిషగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. జన్మదిన వేడుకలకు అతిధులుగా ప్రొ.రాములు కురుమ,ప్రొ. రామ్ షెపర్డ్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



## దుబ్బతండా అంగన్వాడి సెంటర్ శుభ్రమే.. పరిసర ప్రాంతాలు శుభ్రమే..

తొర్రూరు ఏ సి డి పి ఓ జి. విజయలక్ష్మి

**సాక్ష్యం న్యూస్ జులై 18 తొర్రూరు ప్రతినిధి :** తొర్రూరు పట్టణ కేంద్రంలోని దుబ్బ తండా అంగన్వాడి కేంద్రం పై ఓ పత్రికలో వచ్చిన అధ్వానంగా అంగన్వాడీ కేంద్రం అను కథనంతో అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించడం జరిగిందని అంగన్వాడీ సెంటర్ శుభ్రంగానే ఉంది... పరిసర ప్రాంతాలు కూడా శుభ్రంగానే ఉన్నాయని.. అంగన్వాడి సెంటర్ ఆయా ఉదయం 10:30 గంటల సమయంలో పిల్లలను తీసుకురావడానికి బయటకు వెళ్లిన క్రమంలో ఫోటో తీయడం జరిగిందని ఎలాంటి అవకతవకలు జరగలేదని తొర్రూరు ఏ సిడిపిఓ జి విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం దుబ్బతండా అంగన్వాడి కేంద్రంపై పేపర్లో వచ్చిన అద్వానంగా అంగన్వాడి కేంద్రం అను కథనంతో ఏ సి డి పి ఓ విజయలక్ష్మి సూపర్వైజర్ ఎస్ కే గౌసియాతో కలిసి గ్రామస్తులను గ్రామ పెద్దలు పిలిపించి అంగన్వాడి కేంద్రం పనితీరుపై విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీడీపీఓ జి విజయలక్ష్మి మాట్లాడుతూ ఆయా నిన్న గురువారం 17వ తారీకు జూలై ఉదయం



10:30 గంటలకు వచ్చి పిల్లల్ని తీసుకుని రావడానికి వెళ్ళినప్పుడు ఓ విలేకరి వచ్చి ఫోటో తీసుకోవడం జరిగిందని... ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి తో కూడా మాట్లాడడం జరిగిందని.. గ్రామంలో ఒక వ్యక్తి చనిపోవడం వల్ల అందరూ ఆ కార్యక్రమానికి వెళ్లడంతో పిల్లలు రాలేకపోయారని గ్రామస్తులు తెలిపారని అన్నారు. ప్రతిరోజు టీచర్ హెల్పర్ సెంటర్ కి వస్తున్నారని వారి సేవలు బాగానే ఉన్నాయని పిల్లలతో కూడా సత్ప్రవర్తనతో మెలుగుతున్నట్లే ప్రజలు తెలిపారని అన్నారు. అంగన్వాడి సెంటర్ పరిశుభ్రంగానే ఉందని అంగన్వాడి సెంటర్ పరిసర ప్రాంతాలు కూడా శుభ్రంగానే ఉన్నాయని అన్నారు.

## చెర్లపాలెం-గోపాలగిరి ఎంపీటీసీ క్లస్టర్ సమావేశం

**ముఖ్య అతిథిగా..టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి**

**గోపాలగిరి, చెర్లపాలెం గ్రామాలు నా రెండు కండ్లు లాంటివి.**

**గ్రామాల అభివృద్ధికి కట్టుబాటని హామీ**

సాక్ష్యం న్యూస్ జులై 18 తొర్రూరు ప్రతినిధి: తొర్రురు మండలం చెర్లపాలెం గ్రామంలో జరిగిన ఎంపీటీసీ క్లస్టర్ సమావేశం



ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి ని గ్రామస్తులు ఘనంగా స్వాగతించారు. డీజే సప్పులతో, పూల హారాలతో గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని వారికి గౌరవాన్ని చాటారు. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గోపాలగిరి, చెర్లపాలెం గ్రామాలు నా రెండు కండ్లు లాంటివని, నా జీవితానికి, రాజకీయ ప్రస్థానానికి బీజం పడిన ప్రదేశాలు ఇవే అని, ఐదు తరాలుగా మా హనుమాండ్ల కుటుంబం ఈ ప్రాంతానికి సేవలందిస్తోంది. ఈ సేవా పథం ఇకపై మరింత శక్తిగా కొనసాగుతుంది అని ఉద్వేగభరితంగా వ్యాఖ్యానించారు. నా సొంత గ్రామమైన చెర్లపాలెం, గోపాలగిరి కి





రావడం ఎంతో గర్వకారణం. మన గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే నా లక్ష్యం. ఇందుకోసం నా కోడలు ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి సహకారంతో సమష్టిగా పనిచేద్దాం. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడమే మనందరిమీద ఉన్న బాధ్యత అని ప్రజలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. సమావేశ అనంతరం గ్రామస్థులతో మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకున్న ఝాన్సి రాజేందర్ రెడ్డి స్థానిక సమస్యలపై చర్చిస్తూ వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ బలోపేతమే తన ప్రథమ లక్ష్యమని పేర్కొంటూ, ప్రజల ఆదరణతో ముందుకు సాగుతానని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐనపల్లిలో తీజ్ ఉత్సవాలలో విషాదం

### బంజారాలపై దూసుకెళ్ళిన బైక్

### ఒకరు మృతి, పలువురికి తీవ్రగాయాలు

ఖానాపురం జులై18 (సాక్ష్యం న్యూస్ ) : ఖానాపురం మండలంలోని వజీనపల్లిలో గురువారం రాత్రి తీజ్ ఉత్సవాల ముగింపులో తీవ్రవిషాదం అలుముకుంది. తీజ్ సంబరాలు జరుపుకుని బతుకమ్మను నిమజ్జనం చేసి తిరిగి వస్తుండగా ఆకస్మాత్తుగా అతివేగంగా బంజారులపై బైక్ దూసుకెళ్ళింది. దీంతో తీవ్రగాయాలపాలైన వాంకుడోతు వీరు(35 ) మృతిచెందగా, మరో నలుగురు క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం .. నెక్కొండ మండలం దీక్షకుంట్ల శివారు బద్దెగాని తండాకు చెందిన వాంకుడోతు వీరు భార్య బుజ్జీ తల్లిగారి గ్రామమైన వజీనపల్లిలో గురువారం తీజ్ పండుగను జరుపుకున్నారు. కాగా వాంకుడోతు వీరు – బుజ్జీ దంపతులు పిల్లలతో సహా వజీనపల్లికి వచ్చారు. బంజారులంతా ఎంతో సంతోషంగా డప్పు చప్పులు ,డ్యాన్స్ లతో తీజ్ ఉత్సవాలు జరుపుకున్నారు. తీజ్ ఉత్సవాలలో బాగంగా చివరి రోజు బతుకమ్మను ప్రధాన రహదారివెంట వజీనపల్లి – బుధరావుపేట మధ్యన గల సంగెం కాలువలో నిమజ్జనం చేశారు. ఎంతో సంతోషంతో పండుగను పూర్తి చేసుకుని ఇంటికి తిరిగి వస్తుండగా లక్ష్మిగణపతి హెూటల్ సమీపంలో బుధరావుపేటకు చెందిన కొడి రాకేష్ ద్విచక్రవాహనం ఆజాగ్రత్తగా ,ఆతివేగంగా నడుపుతూ బంజారులపై దూసుకెళ్ళాడు. దీంతో పలువురు తీవ్రగాయాలపాలయ్యారు. ఆసుపత్రికి తరలించగా వాంకుడోతు వీరు



మృతి చెందాడు. వజీనపల్లికి చెందిన గుగులోత్ రమేష్ ,భూక్యబాలు ,భూక్యమౌనిక ,గుగులోత్ గాయత్రిలకు తీవ్ర గాయాలయ్యాయి. వీరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సిహెచ్ రఘుపతి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వాంకుడోత్ వీరు మృతదేహానికి బిఆర్ ఎస్ నాయకులు నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఏఎంసి చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య, బుధరావుపేట మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్,మాజీ ఎంపీటీసీ మౌలానా, గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ యాకుబ్ పాషా,రాము,తదితరులు పాల్గొన్నారు.

## నాచారం ముంపు ప్రాంతంలో నీటిని సాఫీగా వెళ్లేందుకు కృషిచేసిన రాగిరి మోహన్ రెడ్డి

సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 18

నాచారం అంబేద్కర్ స్టాట్యూ, భవాని నగర్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కారణంగా కాలనీలు జలమయమయ్యాయి. కొత్తగా నిర్మించిన బ్రిడ్జి వద్ద వరద నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిలో బీజేపీ జిల్లా నాయకుడు రాగిరి మోహన్ రెడ్డి స్వయంగా వరద



నీటిలో నిలబడి, ప్రవాహంలో కొట్టుకొచ్చిన చెత్తను తొలగిస్తూ, వరద ప్రవాహాన్ని తగ్గించేందుకు కృషి చేశారు. అందరూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరే వరకు ఆయన నీటిలో ఉంటూ పని చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వారితో పాటు డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు ప్రకాష్, డివిజన్ అధ్యక్షులు నవీన్, ప్రతాప్ రెడ్డి, రవికాంత్, దయ గౌడ్, బస్వ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డిగ్రీ కళాశాల, శ్రీ మేధావి జూనియర్ కళాశాలలో ఘనంగా బోనాల వేడుకలు

సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 18

హబ్సిగూడలోని హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డిగ్రీ కళాశాల, శ్రీ మేధావి జూనియర్ కళాశాలలో శుక్రవారం బోనాల జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు చక్కగా బోనాన్ని తయారు చేశారు. విద్యార్థులు పోతరాజుల విన్యాసాలతో సందడి చేశారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు అందరూ అమ్మవారికి





బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కాలేజీ చైర్మెన్ సంజీవ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రతాప్ తదితరులు మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజించడం. బోనాలు సమర్పించడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. తెలంగాణ ప్రజల సాంస్కృతి సాంప్రదాయాలను ఈ బోనాలు ప్రతిబింబిస్తాయన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బోనాలను రాష్ట్ర పండుగా జరుపుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ హెచడి లెనిన్ కుమార్,సరోజిని, జయలక్ష్మీ,స్వాతి, దేవిక, కాలేజీ స్టాప్ పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ షెడ్ నిర్మాణం కోసం ఎంపీ ఈటల రాజేందర్ ని కలిసిన పోతగాని గోపాల్ గౌడ్

సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 18

నాచారం డివిజన్ వీరసావర్కర్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎంపీ ఈటల రాజేందర్ ను కలిశారు. మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను ఆయన నివాసంలో కలసి కాలనీ యొక్క కమ్యూనిటీ హాల్ షెడ్డు నిర్మాణం కొరకు వినతిపత్రం అందచేశారు. వారు వెంటనే స్పందించి ఎంపీ నిధుల నుంచి మంజూరు చేసే దిశగా సంభందిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గతంలో కలసినప్పుడు షెడ్డు నిర్మాణం కోసం సహకరిస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్న ఈటల రాజేందర్ కు సహకరించిన పోతగాని గోపాల్ గౌడ్ కు కమిటీ సభ్యులు,కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సావర్కర్ నగర్ రెసిడెంట్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు జి.ఎస్. రమేష్,శ్రవణ్ కుమార్,లక్ష్మారెడ్డి నగేష్,వీరప్రతాప్, కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు చంద్రమౌళి, గోపి, నవీన్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.



## అధికార పార్టీ అండదండలతో డబ్బున్న వారికే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

### ప్రభుత్వ ఇండ్లు నిరుపేదలకే కేటాయించాలి

### మరిపెడ మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు బింగి రమేష్ యాదవ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 18 (సాక్ష్యం న్యూస్): అధికార పార్టీ అండదండలతో డబ్బున్న వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తున్నారని మరిపెడ మండల బిజెపి మాజీ అధ్యక్షుడు బింగి రమేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలో మండల మాజీ అధ్యక్షులు బింగి రమేష్ యాదవ్ అధ్యక్ష తన సమావేశం జరిగినది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద



తెలంగాణకు అనేక ఇండ్లు మంజూరు చేశారని, మంజూరు చేసిన ఇండ్లనే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇల్లుగా పేరు మార్చి, తామే ఇస్తున్నట్టుగా ప్రచారం చేస్తున్నదని వారు అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఇండ్లను పేదలకు ఇవ్వకుండా, కొంతమంది నాయకులు అధికార పార్టీ అండదండలతో డబ్బున్న వాళ్లకి మాత్రమే కేటాయిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకి కేటాయిస్తున్న పరిస్థితి అక్కడక్కడ చూస్తున్నామని, ఇప్పటికైనా అధికారులు, స్థానిక శాసనసభ్యులు పేద ప్రజల పక్షాన నిలబడి వారికి ఇండ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మరిపెడ మండల శాఖ తరపున వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబిసి మోర్చా డోర్నకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆకుల హరికృష్ణ గౌడ్, బీజేపీ మండల నాయకులు మారబోయిన నాగరాజు యాదవ్ , రాసాల కుమార్ యాదవ్ యాదవ్, రాసాల లక్ష్మణ్ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.

## భౌతికాయానికి పూలమాలవేసి నివాళులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 18 (సాక్ష్యం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, ఎల్లారిగూడెం గ్రామానికి చెందిన రామడుగు లక్ష్మినరసింహారావు స్వర్గస్తులైనారు ఆయన భౌ



తికాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్ మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వారి వెంట రామడుగు అచ్యుత్ రావు, తాళ్ళపల్లి శ్రీను, గోపాల్ రావు, జాటోత్ బాలాజీ, గడ్డం వెంకన్న, రాంబాబు, రవీందర్, పనుగోత్ వెంకన్న, లూనావత్ వెంకన్న, లతీఫ్, మక్సుద్, తుమ్మ సత్యం, బోడ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ మర్యాదపూర్వకంగా కలిసిన మరిపెడ మండలకాంగ్రెస్ నాయకులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 18 (సాక్ష్యం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కమిషనర్ దయానంద్ ని



మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన9 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కారంపూడి ఉపేందర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధసిరి సోమన్న, షేక్ జానీ, మహుముద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్ల ఉపాధి కోసం దరఖాస్తులు ఆహ్వానం

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జూలై. 18 (సాక్ష్యం న్యూస్):



మహబూబాబాద్ జిల్లాలోని ట్రాన్స్ జెండర్లు, వికలాంగులు, వయో వృద్ధుల శాఖ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు నిరుద్యోగులైన ట్రాన్స్ జెండర్లకు ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు డ్రైవింగ్, ఫొటో, వీడియో గ్రఫీ, బ్యుటీషియన్, జ్యూట్ బ్యాగ్ మేకింగ్, టైలరింగ్, లాజిస్టిక్స్ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించబడునని జిల్లా ఇంచార్జ్ సంక్షేమ అధికారి శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. కావున, జిల్లా పరిధిలో అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్లో http://wdsc.telangana.gov.in నందు ఈ నెల 23లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

# నారాయణఖేడ్ లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

## మత రాజకీయాలకు చర్మ గీతం పాడాలి

నారాయణఖేడ్ జూలై 18 ( సాక్ష్యం న్యూస్ ) నారాయణఖేడ్ ఏరియా సిపిఎం పార్టీ నాయకత్వ క్లాసులు పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ప్రస్తుత రాజకీయ పరిస్థితులు పార్టీ విశిష్టత నిర్మాణం పై క్లాసులు నిర్వహించారు ఈ క్లాసులకు పార్టీ కార్యవర్గ సభ్యులు ఎం నర్సింలు అతిమేల మాణిక్యం గార్లు హాజరై బోధించడం జరిగింది. ఈ సందర్భంగా అతి మెల మాణిక్యం ఎం నర్సింలు మాట్లాడుతూ దేశంలో అధిక ధరలు పెంచి ప్రజలపై భారం వేస్తూ మత రాజకీయాలు చేస్తున్నారని వాటికి ప్రజలు దూరంగా ఉండాలని ఉన్నారు ప్రజల సంపాదన దోచుకొని బడా పెట్టుబడుదారులకు దారతత్వం చేస్తున్నారని అన్నారు విదేశాల్లో ములుగుతున్న నల్ల డబ్బులను దోచుకొచ్చి తెల్ల డబ్బు గా మార్చి ప్రతి భారత పౌరులకు వారి అకౌంట్లో 15 లక్షల చొప్పున వేస్తామని మోసం చేశారని సంవత్సరానికి కోటి ఉద్యోగాలు



ఇస్తామని ఉన్న ఉద్యోగాలు కూడా ఊడదీశారని అన్నారు దేశం మొత్తం దోసుకుంటున్న వారి భరతం పట్టేందుకు ప్రజలు ఉద్యమాలు చేయాలని గతంలో తెలంగాణ సాయుధ పోరాటం కొనసాగించి భూములు పేదలకు పంచిన పరిస్థితి ఉందని ఇప్పుడు అదే పరిస్థితి కోసం ఉద్యమాలు చేయాలని అన్నారు కేరళ మాదిరిగా మూడు గ్రామాల చొప్పున అన్ని సదుపాయాలు కలిగిన ప్రభుత్వ ఆసుపత్రి లను దేశంలో నిర్మించాలని అన్నారు దేశంలో విద్యా మొత్తం అంగట్లో సరుకుగా మారిందని డబ్బులున్నోడే చదువుకోవాల్సిన రోజులు వచ్చాయని ప్రభుత్వాలు కార్పొరేట్ విద్యా సంస్థలకే కొమ్ము కాస్తున్నారని దీనితో ప్రజలు వాళ్ళ పిల్లల్ని చదివించాలంటే ఆత్మహత్యలు చేసుకుంటున్నా పరిస్థితులు నెలకొన్నాయి అందరికీ విద్య అందే విధంగా కామన్ విద్యా విధానం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు నారాయణఖేడ్ లాంటి ప్రాంతాల్లో కంపెనీలు లేక లక్షలాది మంది విద్యార్థులు నిరుద్యోగులుగా మారి పట్టణాల బాట పట్టారన్నారు నారాయణఖేడ్ ప్రాంతం లాంటి ప్రాంతంలఅభివృద్ధి కావాలంటే పరిశ్రమలు ఏర్పాటు చేయాలని పరిశ్రమల కోసం యువకులు పోరాటాలకు రావాలని పిలుపునిచ్చారు ప్రపంచవ్యాప్తంగా ఎర్రజెండా చేస్తున్న పోరాటాలు చూసి ప్రజలు ఎర్రజెండా వస్తే బతుకులు మారుతాయి కొన్ని దేశాలలో ఎర్రజెండా ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకున్నారని దొంగ రాజకీయాలు ఎక్కువ కాలం నిలబడవని వాటిని చర్మ గీతం పాడడం అతి త్వరలో ఉందని దొంగ రాజకీయాలు మత రాజకీయాలు చేస్తున్న వారిని తరిమికొట్టేందుకు ప్రజలు ఆలోచిస్తున్నారని అలాంటి చైతన్యం రావాలని ఎర్రజెండా ఎదురు చూస్తుందని అన్నారు రాబోయే రోజుల్లో ప్రజలు కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ పార్టీ డివిజన్ కార్యదర్శి రమేష్ నాయకులు సతిష్ మైపాల్ ప్రశాంత్ రవి గణపతి బాబురావు నర్సింలు అంజయ్య బాలయ్య ఏసు రాజు చంద్రకళ శకుంతల ప్రవీణ్ కుమార్ శ్రీను రఘు సంజీవులు సంతోష్ తదితరులు ఉన్నారు

## మహిళా శక్తి పథకాలతో మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యం

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట జులై 18( సాక్ష్యం న్యూస్ ) :** ఇందిరా మహిళా శక్తి పథకాలతో



మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేటలోని సిటిజన్ క్లబ్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి మరియు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించి ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం వివిధ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. త్వరలోనే నర్సంపేట పట్టణ కేంద్రంలో పెట్రోల్ బంక్ మహిళల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు



తెలిపారు. మండల మహిళా సమాఖ్యలకు అందించిన ఆర్టీసీ బస్సుల నియోజకవర్గ ఆరు మండలాల మహిళా సమాఖ్యలకు ప్రతీ నెల రూ.70 వేల ఆదాయం వస్తుందని అన్నారు. అదే విధంగా నర్సంపేట నియోజకవర్గంలో మొదటి విడతలో నేడు 2064 నూతన రేషన్ కార్డులు,10209 కుటుంబ సభ్యుల అదనంగా నమోదు చేసి కార్డులు అందించినట్టు తెలిపారు. రేషన్ కార్డుల కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. అదే విధంగా మహిళా సంఘాల సభ్యులకు బ్యాంక్ లింకేజీ ఋణాలు, వడ్డీ లేని ఋణాల , ప్రమాద భీమా చెక్కులు అందిచారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ సత్యశారద ,జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి, డీఆర్డీఓ కౌసల్య దేవి, డీఎస్ఓ కిష్టయ్య, ఆర్డీఓ ఉమారాణి, మార్కెట్ చైర్మెన్లు పాలాయి శ్రీనివాస్, హరీష్ రెడ్డి, వైస్ ఛైర్మెను హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 18 (సాక్ష్యం న్యూస్): జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో జిల్లా కలెక్టర్



మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. నెల్లికుదురు మండలంలో కేజీబీవీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిసరాలను,రికార్డులను పరిశీలించారు. విద్యార్థినీ, విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలు ఫలితాలు, విద్య బోధనలపై పరిశీలన చేశారు. 2025-2026 విద్యా సంవత్సరంలో మహబూబాబాద్ జిల్లాలోని అన్ని కేజీబీవీ లలో విద్యార్థుల అభ్యసనా స్థాయిలను పెంచడం కోసం ఈ క్రింది వినూతన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు అందులో భాగంగా 1. ఖాన్ అకాడమీ 2. ఫిజిక్స్ వాలా 3. ఐఐటి-నెట్ శిక్షణ తరగతులు 4. సైకిల్ పార్ట్ టెస్టులు 5. న్యూ మెనూ విద్యార్థుల బోధన అభ్యసన కోసం ఐ ఎఫ్ పి ఎస్ ని ఉపయోగించడం ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యం గణనీయంగా అభివృద్ధి చెందుతుందని ప్రతి కేజీబీవీ కి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం ద్వారా ఆన్లైన్ పాఠలు వినిపించడం జరుగుతుందన్నారు. ప్రతి కేజీబీవీ లో ఉన్నటువంటి రిపేర్లను సరి చేయడం కోసం సివిల్ వర్క్స్ వేగవంతంగా జరుగుతున్నాయని, సివిల్ వర్క్స్ ద్వారా అన్ని కేజీబీవీ లలో అవసరమైన విద్యుత్తు పరికరాలతో పాటు శానిటేషన్ రిపేరు చేయడం జరుగుతుందని, వంటశాలలకు అవసరమైనటువంటి అన్ని రకాల సౌకర్యాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు, విద్యార్థులు శారీరక వ్యాయామం చేయడానికి అవసరమైనటువంటి స్పోర్ట్స్ మెటీరియల్ అధునాతనమైనటువంటి డ్యుయల్ డెస్కులు సమకూర్చడం ఈ వసతులన్నీ సద్వినియోగం చేసుకుంటూ గత విద్యా



సంవత్సరంలో పదవ తరగతిలో కేజీబీవీలు ఎస్ ఎస్ సి ఫలితాలలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచాయి ఈ సంవత్సరం కూడా ప్రథమ స్థానంలో రావడం కోసం ప్రారంభం నుంచే బోధనా అభ్యసన ప్రక్రియలు వినూత్న కార్యక్రమాలను సమర్థవంతంగా వినియోగించడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా నెల్లికుదురు కె.జి.బి.వి, ఉన్నత పాఠశాలను సందర్శించి స్టోర్ గదిని, సరకుల నిల్వను ప్రత్యేకంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థుల



యొక్క విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. వంట శాలను పరిశీలించి పరిశుభ్రమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. నెల్లికుదురు అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి భోదనను పరిశీలించారు. నూతన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు, అనంతరం పి.హెచ్.సి సందర్శించి రికార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాదులకు తగిన అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని, పేషెంట్ లకు అవసరమయ్యే ల్యాబ్ టెస్టులను చేయించాలని, నిత్యం వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ల వారీగా వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరి వైద్య రిపోర్టులను సిద్ధం చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్, ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫెషర్స్ డే వేడుక.. ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

### ఫ్రెషర్స్ డే వేడుకలలో ఎమ్మెల్యే మురళీ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 18 (సాక్ష్యం న్యూస్): నూతనంగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఉన్న ఖుషి పాఠశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతో



పాటు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభ చాటాలని సూచించారు. మంజుల గతంలో హోలీ యాంగిల్ స్కూల్ లో టీచర్స్ గా ఉండి ఎంతో మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్ది. కొత్తగా హైదరాబాద్ లో ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థను స్థాపిస్తున్నాం. మన ప్రభుత్వం కూడా ముందు చూపుతో ఉందన్నారు జీవితంలో దేనికి వెనుకడకూడదు. జీవితంలో గెలిచే వరకు పోరాడాలి ఈ సందర్భంగా తెలియజేశారు మనం అనుకున్న లక్ష్యాన్ని చేరాలని దానిపై అనేక పట్టుదల ఖుషి ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. స్కూల్ లో ఉపాధ్యాయులు చెప్పిన పాటలను నేర్చుకొని దాని పై పట్టు సాధిస్తే పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులవుతారు అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని అన్నారు. మన కన్నా ఊరు పుట్టిన ఊరికి సేవలు చేయాలని ఎంతో ఖుషి తో పట్టుదళతో సాధించ. కన్నా ఉరికి పుట్టిన గడ్డకు వైద్య సేవలు అందిస్తున్నానన్నారు ఖుషి పబ్లిక్ స్కూల్ ఒక గొప్ప పునాది తొలి మీరు అంచెల అంచెలుగా ఎదగాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయుల బృందం, పాఠశాల యజమాన్యం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఎస్సీ సెల్ నూతన కమిటీ ఎన్నిక

సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 18 తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి చెందిన ఎస్సీ విభాగం యొక్క సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కమిటీని నియమించారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ నాగరి గరి ప్రీతం ఉత్తర్వులు జారీ చేయగా సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ నియామక పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ గా ఎలుకాట్రా నవీన్, వైస్ చైర్మన్లు గా బౌత్ వినోద్, గణపురం దుర్గాప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఈ.ఏ. అనిల్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా గుంటి మహేష్ బాబు, ప్రధాన కార్యదర్శులుగా ఎస్. గుణాకర్, ఉప్పరి రఘు,ఎ. ఆనంద్,అల్లుగుల జనార్దన్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరూ సైనికుల్లా కష్టపడి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.



# ఆమె లక్ష్యం, గమ్యం...

# ఏడు ఖండాల్లో ఏడు శిఖరాలు






**సామాన్య కుటుంబంలో పుట్టిన ఆమె అసాధారణమైన మార్గాన్ని ఎంచుకున్నారు. ఏడు ఖండాల్లోని ఏడు పర్వతాల ఆరోహణ లక్ష్యంగా సాగుతున్న ఆమె ప్రయాణం... ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం నాడు అయిదో శిఖరాగ్రాన్ని చేరుకుంది. అర్జెంటీనాలోని అకాంగోవా పర్వతంపై భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి... 'భారత్‌మాతాకీ జైసామాన్య కుటుంబంలో పుట్టిన ఆమె అసాధారణమైన మార్గాన్ని ఎంచుకున్నారు. ఏడు ఖండాల్లోని ఏడు పర్వతాల ఆరోహణ లక్ష్యంగా సాగుతున్న ఆమె ప్రయాణం... ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం నాడు అయిదో శిఖరాగ్రాన్ని చేరుకుంది. అర్జెంటీనాలోని అకాంగోవా పర్వతంపై భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి... 'భారత్‌మాతాకీ జై**

ఆమె లక్ష్యం, గమ్యం... ఏడు ఖండాల్లో ఏడు శిఖరాలు: సామాన్య కుటుంబంలో పుట్టిన ఆమె అసాధారణమైన మార్గాన్ని ఎంచుకున్నారు. ఏడు ఖండాల్లోని ఏడు పర్వతాల ఆరోహణ లక్ష్యంగా సాగుతున్న ఆమె ప్రయాణం... ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం నాడు అయిదో శిఖరాగ్రాన్ని చేరుకుంది. అర్జెంటీనాలోని అకాంగోవా పర్వతంపై భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి... 'భారత్‌మాతాకీ జై' అంటూ ఆమె చేసిన నినాదం కొండ కోనల్లో ప్రతిధ్వనించింది. రెట్టించిన ఉత్సాహంతో మరో రెండు పర్వతాల అధిరోహణకు సిద్ధమవుతున్న తెలుగు యువతి పడమటి అన్విత సాహసోపేతమైన కథ ఇది...

''పర్వతారోహణకు ధైర్య సాహసాలతోపాటు వాతావరణ పరిస్థితులను తట్టుకొనే దారుఢ్యం, ఓర్పు, సమయస్ఫూర్తి ఉండాలి. దాని కోసం నిరంతరమైన సాధన అవసరం అవుతుంది. దక్షిణ అమెరికాలోని అర్జెంటీనాలో ఉన్న అకాంగోవా పర్వతారోహణ కూడా ఎన్నో సవాళ్ళు విసిరింది. ఈ నెల (2025 జనవరి) 10వ తేదీన మన దేశంలో బయలుదేరి... 12వ తేదీన అర్జెంటీనా చేరుకున్నాను. సముద్ర మట్టానికి 6,961 మీటర్ల ఎత్తులో ఉన్న అంకాగోవా పర్వతాన్ని ఎక్కడానికి అవసరమైన డాక్యుమెంటేషన్ పూర్తి చేశాను. మా బృందంలో మొత్తం తొమ్మిదిమంది ఉన్నాం. అయిదుగురు మహిళలం, నలుగురు పురుషులు. మేము 13వ తేదీన బేస్‌క్యాంప్ నుంచి పర్వతారోహణ ప్రారంభించాం. మైనస్ 25 నుంచి మైనస్ 30 డిగ్రీల అతి శీతలమైన వాతావరణంలో, తీవ్రమైన చలిగాలుల మధ్య మా యాత్ర సాగింది. బేస్‌క్యాంపనకు, గమ్యానికి మధ్య 70 శాతం భాగం మంచుతో కప్పేసి ఉంది. మిగిలిన భాగమంతా జారుడుగా ఉన్న రాళ్ళ మార్గం. దాదాపు 6 వేల మీటర్ల ఎత్తుకు చేరుకొనేసరికి... పరిస్థితులను భరించలేక ఆరుగురు వెనుతిరిగారు. ఇద్దరు పురుషులు, నేను మాత్రమే గమ్యాన్ని చేరుకోగలిగాం. 13 రోజులపాటు సాగిన మా ఆరోహణ.... మన గణతంత్ర దినమైన జనవరి 26వ తేదీ ఉదయంఅకాంగోవా శిఖరాగ్రం దగ్గర ముగిసింది. అక్కడ మన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశాను. 'భారత్ మాతాకీ జై' అని నినదిస్తూ మన దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపాను. ఆ క్షణంలో... నాలో ఏదో మహత్తరమైన భావోద్వేగం.

భువనగిరి ఖిల్లా మీద...

మాది తెలంగాణలోని యాదాద్రి-భువనగిరి జిల్లా భువనగిరి. నాన్న పడమటి మధుసూదన్‌రెడ్డి వ్యవసాయం చేస్తారు. అమ్మ చంద్రకళ అంగన్వాడీ టీచర్. నాలుగేళ్ళ క్రితం ఎంబీయే పూర్తి చేశాను. పర్వతారోహణ పట్ల నా ఆసక్తిని గమనించిన ట్రాన్సెండ్ అడ్వెంచర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎం.డి. ఎవరెస్టర్ శేఖర్‌బాబు ఆ దిశగా ప్రోత్సహించారు. ఆయన పర్యవేక్షణలో భువనగిరి ఖిల్లా మీద నా ప్రాథమిక శిక్షణ సాగింది. అప్పుడే ఏడు ఖండాల్లోని ఏడు ఎత్తైన పర్వతాలను అధిరోహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. దేశ, విదేశాల్లోని అనేక పర్వతాల ఆరోహణతో నా సామర్థ్యానికి మెరుగులు దిద్దుకున్నాను. ఆఫ్రికా ఖండంలో... సముద్రమట్టానికి 5,896 మీటర్ల ఎత్తులో ఉన్న ఖిలిమంజారోను 2020 జనవరిలో అధిరోహించడంతో నా సప్త ఖండాల పర్వతారోహణ మొదలయింది. 2021 డిసెంబరు 7న 5,642 మీటర్ల ఎత్తైన ఎల్‌బ్రస్ (యూరప్), 2022 మే 16న ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 8,848.86 మీటర్ల ఎవరెస్ట్ శిఖరం (ఆసియా ఖండం), 2022 డిసెంబరు 17న సముద్రమట్టానికి 4,892 మీటర్ల ఎత్తులో ఉన్న విన్సన్ (అంటార్కిటికా) పర్వతాలను అధిరోహించాను. అయిదవదిగా... దక్షిణ అమెరికా ఖండంలోని అకాంగోవా కూడా పూర్తయింది. దీనికి హైదరాబాద్‌కు చెందిన అన్విత కన్‌స్ట్రక్షన్స్ ఆర్థిక సాయం చేసింది. ట్రాన్సెండ్ అడ్వెంచర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రమోటర్‌గా వ్యవహరించింది. ప్రస్తుతం అన్విత ట్రాన్సెండ్ అకాడమీ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్‌గా పని చేస్తున్నాను. ఇంకా... ఉత్తర అమెరికా ఖండంలోని అలస్కాలో... సముద్ర మట్టానికి 6,990 మీటర్ల ఎత్తులో ఉన్న డెనాలీ పర్వతాన్ని, అస్ట్రేలియాలో సముద్రమట్టానికి 2,228 మీటర్ల ఎత్తైన ఖోజిస్కో పర్వతాన్ని అధిరోహించాలి. త్వరలోనే వాటిని కూడా ఎక్కి... నా లక్ష్యాన్ని నెరవేర్చుకుంటాను.''



# బాల్యంలోకి తొంగిచూద్దామా!

కార్పొరేట్ ప్రపంచంలో 'పని ఒత్తిడి' కామన్ అయిపోయింది. ఉద్యోగుల మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఈ క్రమంలో.. 'కిడల్టింగ్' వారికి భరోసా ఇస్తున్నది. పాశ్చాత్య దేశాల్లో ఎప్పటినుంచో ఉన్న ఈ ట్రెండ్.. మన దగ్గర ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్నది. పెద్దవాళ్లను బాల్యంలోకి తీసుకెళ్లే ఈ నయా ట్రెండ్ సంగతులివి..పార్క్‌లో వాకింగ్ చేస్తున్నప్పుడు.. పిల్లల ప్లేగ్రౌండ్‌లో ఒకరిద్దరు పెద్దవాళ్లు కనిపిస్తుంటారు. ఊయల ఊగుతూ..స్లైడింగ్‌పై నుంచి జారుతూ.. పిల్లల్లో చిన్నపిల్లల్లా కలిసిపోయి.. ఆడుకుంటూ ఉంటారు. ఆ క్షణం.. తమకున్న అన్ని టెన్షన్లనూ పక్కన పెట్టేస్తారు. మనస్తత్వ నిపుణులు చెబుతున్న 'కిడల్టింగ్ ట్రెండ్' అదే! పిల్లలతో కలిసి సైకిల్ తొక్కడం, బొమ్మలు గీయడం, క్యారమ్స్ ఆడటం, లెగోస్‌తో బొమ్మలు చేయడం.. ఇలాంటి చిన్ననాటి ఆటలు, పెద్దవాళ్ల గతాన్ని తవ్వితీస్తాయి. తాము స్వేచ్ఛగా, ఆనందంగా గడిపిన సమయంలోకి తీసుకెళ్తాయి. బాల్య జ్ఞాపకాల్ని తట్టిలేపుతాయి.ముఖ్యంగా నెలవారీ టార్గెట్‌లు, ఆడిట్ లాంటి ఒత్తిడిని పెంచే పనులు ఉన్నప్పుడు.. 'కిడల్టింగ్' ఉపశమనం ఇస్తుందని మానసిక నిపుణులు అంటున్నారు. వాకింగ్ తర్వాత కాసేపు పార్కులోనే ఆడుకోవడం, బోర్డ్ గేమ్‌లలో మునిగిపోవడం వంటి ఏ రకమైన చర్య అయినా.. మిమ్మల్ని ఉత్సాహపరుస్తుంది. అంతేకాకుండా.. చిన్నపిల్లల్లా ఆనందించడం వల్ల వారిలో 'నోస్టాల్జియా' భావాలు పెరుగుతాయి. ఇవి గతానికి-వర్తమానానికి మధ్య బలమైన సంబంధాన్ని ఏర్పరుస్తాయి. బాధలో ఉన్నవారికి ఓదార్పునిస్తాయి. భరోసానిస్తాయి. మానసిక ఆరోగ్యానికీ ఎంతో మేలుచేస్తాయి. కిడల్టింగ్.. శరీరంలో డోపమైన్ ఉత్పత్తిని పెంచుతుందట. ఇది.. మనిషిలో ఒత్తిడి, విచారం, కోపం, ఆందోళనను తగ్గిస్తుందట.



**సంస్థల ప్రోత్సాహం కూడా..**

కొన్ని కార్పొరేట్ సంస్థలు కూడా పెద్దవాళ్లను కిడల్టింగ్ దిశగా ప్రోత్సహిస్తున్నాయి. అమెరికాలో టాయ్ అసోసియేషన్ ఓ సర్వే నిర్వహించింది. అక్కడ పిల్లల బొమ్మలు, ఆట వస్తువులను కొనుగోలు చేసిన 2,000 మంది తల్లిదండ్రుల నుంచి వివరాలు సేకరించింది. వారిలో 58 శాతం మంది.. పిల్లల కోసం కాకుండా, తమ కోసమే బొమ్మలు, ఆట వస్తువులు కొనుగోలు చేశారని నివేదించింది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ప్రధాన నగరాల్లో పెద్దలు ఆడుకునేలా 'బల్లీ బాలర్సన్' కేంద్రాలను ఏర్పాటుచేశారు. వీటిని ప్రతినెలా వేలాదిమంది సందర్శిస్తున్నారు కూడా! మరెందుకు ఆలస్యం.. ఆఫీస్, ఆర్థిక, కుటుంబ సమస్యలన్నీ మరిచిపోండి. రోజులో కొంత సమయమైనా చిన్నపిల్లల్లా గడపండి. మళ్లీ బాల్యంలోకి వెళ్లండి.. ఒత్తిడిని జయించండి.


# చెప్పుల్లో సేఫ్టీ ఫీచర్!



ఎన్ని చట్టాలు వచ్చినా, ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా.. ఇప్పటికీ 'మహిళల భద్రత' గాలిలో దీపమే! దేశంలో రోజురోజుకూ మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతుండటం.. ఆందోళన కలిగించే అంశమే! ఈ క్రమంలో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఇద్దరు పాఠశాల విద్యార్థులు.. మహిళల భద్రతకు భరోసా ఇచ్చే లక్ష్యంతో ఒక ప్రత్యేకమైన ఆవిష్కరణ చేశారు. ఇంటిగ్రేటెడ్ ఎస్ఓఎస్ (సేవ్ అవర్ సోల్) సేఫ్టీ ఫీచర్‌తో.. సరికొత్త చెప్పులకు రూపకల్పన చేశారు.ఇవి ఆపదలో ఉన్న ఆడవాళ్లకు అండగా నిలుస్తాయని ఆవిష్కర్తలు అమృత్ తివారీ, కోమల్ జైస్వాల్ అంటున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన ఈ చెప్పుల్లో.. కాలికింద ఎస్ఓఎస్ బటన్‌ను ఏర్పాటుచేశారు. ఈ బటన్‌ను ప్రత్యేక యాప్‌ద్వారా ఫోన్‌కు కనెక్ట్ చేస్తారు.మహిళలు తమకు ఏదైనా ఆపద పొంచి ఉన్నట్టు భావిస్తే.. వెంటనే ఈ బటన్‌ను ప్రెస్ చేస్తే చాలు. యాప్‌లో అప్పటికే సేవ్ చేసి ఉన్న కుటుంబసభ్యులు, స్నేహితుల నెంబర్లకు హెచ్చరిక మెసేజ్‌లు వెళ్తాయి. సందేశం అందుకున్నవాళ్లు వెంటనే అప్రమత్తం అవుతారు. అంతేకాదు.. వారు ఉన్న లొకేషన్‌తోపాటు ఆడియోను రికార్డ్ చేసి మరీ పంపిస్తుంది. అలా.. ఆపదలో ఉన్నవారు ఎక్కడ ఉన్నారో? వారి చుట్టూ ఏం జరుగుతుందో తెలుసుకునే అవకాశం ఉంటుంది.ఇందులో మరో సేఫ్టీ ఫీచర్.. ఈ చెప్పులు 'స్టన్ గన్' మాదిరిగానూ పనిచేస్తాయి. దాడిచేసే వ్యక్తిని అడ్డుకోవడానికి చిన్న విద్యుత్ షాక్‌ను ఇస్తాయన్నమాట. భవిష్యత్తులో.. ఈ చెప్పుల్లో కెమెరాను ఇన్‌స్టాల్ చేయాలని భావిస్తున్నట్లు ఆవిష్కర్తలు చెబుతున్నారు. తద్వారా బాధితుల చుట్టుపక్కల ఏం జరుగుతున్నదో చూడొచ్చు.

# బడ్జెట్ లైఫ్

**'కాదేదీ కవితకు అనర్హం' కవి మాట. 'లేదేదీ పన్నుకు అనర్హం' విత్తమంత్రి పాట. బడ్జెట్ ఘడియలు సమీపిస్తున్న కొద్దీ.. దలాల్ స్ట్రీట్‌లో బుల్, బేర్‌లు రేసుకు సిద్ధమవుతుంటాయి. కనీవినీ ఎరుగని బడ్జెట్ అని సమర్థించుకోవడానికి అధికార పక్ష సభ్యులు లెక్చర్లు ప్రిపేర్ అవుతుంటారు. పసలేని నస అని కొట్టిపారేయడానికి విపక్షాలూ కత్తులు నూరుతుంటాయి. ఇక సగటు ఉద్యోగి దగ్గరికి వచ్చేసరికి పుచ్చుపట్టిన తన ఆదాయానికి ఈసారైనా పన్ను పోటు తగ్గుతుందేమో అని ఆశగా ఎదురుచూస్తుంటాడు. ఇంటిని నడిపే ఇల్లాలైనా, ఉద్యోగం చేస్తున్న అతివైనా.. బడ్జెట్ సమీపిస్తున్నప్పుడు ఏదో ఆశిస్తుంది. ఎందుకంటే.. బడ్జెట్ ప్రభావాన్ని పరోక్షంగా అందరికన్నా ఎక్కువగా ఫేస్ చేసేది వీళ్లే. కొద్ది గంటల్లో నయా బడ్జెట్ ప్రవేశిస్తున్న వేళ ఆమె మనసులో ఏముందో తెలుసుకుందాం..**



బడ్జెట్ మరుసటి రోజు నుంచీ.. ఆమెకు సవాళ్లు ఎదురవుతాయి. ప్రతి ఉదయం ఆప్యాయంగా పలకరించే పాలవాడు.. ఎందుకో ఆ పూట పాలివాడిగా కనిపిస్తాడు. ఆ ఇల్లాలి అనుమానాలను నిజం చేస్తూ.. 'ఇవాల్టి నుంచి లీటరుకు రెండు రూపాయలు ఎక్కువగా ఇవ్వాలమ్మా!' అని అడిగేస్తాడు. అన్నీ తెలిసినా 'ఏ.. ఎందుకు?' అని ప్రశ్నిస్తే.. 'బడ్జెట్' అంటాడంతే! లీటరుకు రెండు రూపాయలు.. రోజుకు లీటరున్నర.. నెలకు 90 రూపాయలు కృష్ణార్పణం అనుకుంటుంది. పాలవాడితో పేచీ పెట్టుకోవడం పెద్ద విషయం కాదామెకు. డిస్కషన్స్‌లో పడితే ఆఫీసుకు ఆలస్యం అవుతుంది. అందుకే, 'సర్లే చూద్దాం' అనేస్తుంది. ఎంతైనా మధ్యతరగతి గృహిణి, అందులోనూ ప్రైవేట్ ఉద్యోగిని ఇంతకన్నా ఏం చెప్పగలుగుతుంది?

పాలు గిన్నెలో పుచ్చుకొని వంటింట్లో ప్రవేశించడంతోనే.. నిండుకుంటున్న పప్పు దినుసులు, డబ్బాలో ఆఖరికొచ్చిన చాయపత్తా వెటకారంగా చూస్తాయి. తిరగమోత వేళ కాకముందే.. పోపులపెట్టెలో దాచుకున్న చిల్లర అల్లరి మొదలవుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యం అన్న విత్తమంత్రి మాటలకు కోరస్‌లా వినిపిస్తాయా నవ్వులు! ఎం.కామ్ చదివిన ఆ ఇల్లాలికి.. ఒక దేశం ఆర్థికంగా బలపడటానికి పాలకులు ఎంచుకునే వ్యూహం పన్ను అని తెలియనిది కాదు. కానీ, ఆ క్షణం మర్చిపోయినట్టు నటిస్తుంది. గుర్తుంటే గుండె బరువెక్కడం తప్ప ఏం చేయలేని పరిస్థితి.

పొయ్యి మీద టీ పొంగే సమయానికి వరండాలో ఆయనగారి పొగలు రింగులు చుడుతుంటాయి. సిగరెట్ల మీద ఏటా పన్నులు పెంచుతున్నా తాగేవాడు మానడే అని ఆమె ఫీలింగ్. ధరలు పెరిగాయని ధూమపానం మానేస్తారని అనుకోవడం హాస్యాస్పదం. బొక్కసం ఆదాయం పెంచుకునేందుకు సిగరెట్ల మీద ట్యాక్సు పెంచడం రివాజు. ధూమపానం అతనికే కాదు.. ఆ ఇంటి నెలసరి బడ్జెట్‌కు కూడా హానికరమే అని నిట్టూర్పు విడుస్తుంది! ఇక మద్యపాన ప్రియుల సంగతి సరేసరి! ఏటేటా పెరుగుతున్న పన్ను కడుతూ తామే సంక్షేమ సారథులని కాలరెగరేస్తున్న వారిని ఏమనగలం? ప్రజలను బలహీనతల నుంచి బయటపడేయకుండా.. పన్నులు పెంచి ఇదే కట్టడి మంత్రమని తరతరాలుగా విత్తమంత్రులు ప్రవచిస్తుండటం ఆ ఇల్లాలికే కాదు.. ఏ ఇంతికైనా కష్టమే అనిపిస్తుంది.

చదువుకున్నా, అక్షరం రాకున్నా.. పొదుపు సూత్రాలు అతివకు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మదుపులోనూ ఆమె సిద్ధహస్తురాలు. చిన్న మొత్తాలు పోగేసి.. భవితను బంగారం చేయడంలో మహిళది అందవేసిన చేయి. ఆ ఆశతోనే కొద్దికొద్దిగా కూడబెట్టి బంగారం కొనాలని ఆశపడని తల్లి ఉండదు. కానీ, ప్రతినెలా పద్దుల పుస్తకం చూసుకుంటే.. లోటు బడ్జెట్ వెక్కిరిస్తూ కనిపిస్తుంది. నిత్యావసర సరుకుల మీద 5-18 శాతం ఉండే జీఎస్టీ.. బంగారం మీద మూడు శాతంగా ఎందుకుందో సామాన్యులకైతే అర్థం కాదు. పైగా రోజురోజుకూ ధర పెరుగుతున్న బంగారంపై మోజు చంపుకొని ఇమిటేషన్ ఆభరణాలు కొందామంటే వాటిపై జీఎస్టీ 12 శాతం. ఈ నేపథ్యంలో ఆభరణాల విషయంలో ఆమెకు పెద్ద సంతృప్తి మిగలదు.

గుండె ధైర్యం చేసుకుని బతుకుతున్న ట్యాక్స్ పేయర్స్ గుండెల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఆదాయ పన్ను పరిమితుల్లో మార్పులు, పన్నుల తగ్గింపులు కోరుకుంటున్నారు. ఈసారి బడ్జెట్‌లో ఆ ఆశలేమన్నా తీరతాయేమోనని ఇల్లాలు ఆశపడుతూనే ఉంటుంది. హెల్త్ ఇన్సూరెన్స్‌తో ఖర్చులు తగ్గించుకోవాలని చూస్తుంటే ఆ ఇన్సూరెన్స్ మీదా ట్యాక్స్ ఉంది. అదన్నా తగ్గిస్తే మేలని సాధారణ గృహిణే కాదు ఉద్యోగాలు చేసే ఆడవాళ్లూ ఆశపడుతున్నారు. నిత్యావసర సరుకులపై విధించిన పన్నులు సడలించాలని ఆశగా ఎదురు చూస్తున్నారు.

భార్యాభర్తలు ఉద్యోగాలు చేస్తున్న ఇళ్లల్లో ఆర్థిక వ్యవహారాలు కాస్త అనుకూలంగానే ఉంటాయి. ఈ పన్నుల విధానంపై వారికి అంత కోపతాపాలు ఉండవని అనుకుంటే పొరపాటే. చింతల్లేని చిన్న కుటుంబం ఓ చిన్న కారు కొనుక్కుందామని వెళ్తే అక్కడ లగ్జరీ కారుకు, చిన్న కారుకు ఒకే ట్యాక్స్! సంపన్నులపై ఎందుకంత ప్రీతో అర్థం కాదు. ఉద్యోగులపై మరో పిడుగు పన్నుపోటు.

ఉద్యోగి ఆశించిన స్థాయిలో పన్ను పరిమితి పెరిగిన దాఖలాలు బడ్జెట్ చరిత్రలో లేదు. ఏటా పెంచే పరిమితి బెత్తెడైతే.. పెరిగే ద్రవ్యోల్బణం బారెడు. ఇన్నిట్లో ఏం మిగులుతుంది? ఇన్ని సంగతులు ఆలోచిస్తున్న ఆమెకు మర్నాడు దిన పత్రికల్లో విత్తమంత్రి కట్టుకున్న చీర రంగు, రకం వివరాలు ప్రత్యేకంగా ఇవ్వడం అదనపు క్షోభకు గురిచేస్తాయి అనడంలో సందేహం లేదు.



# పంత్ మాంచెస్టర్ టెస్ట్ ఆడతాడా?

## ఫిట్‌నెస్ పై నెలకొన్న సందిగ్ధత

లార్డ్స్ టెస్ట్‌లో 22 పరుగుల తేడాతో ఓడిపోయిన తర్వాత, భారత జట్టుకు మరో ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, జట్టు స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ వేలికి గాయం. ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టెస్ట్ సందర్భంగా జస్ప్రీత్ బుమ్రా వేసిన బౌన్సర్ పంత్ వేలికి తగిలింది, దీని కారణంగా అతను మొత్తం మ్యాచ్‌లో వికెట్ కీపింగ్ చేయలేకపోయాడు. ఇప్పుడు మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు అతని ఫిట్‌నెస్ గురించి సందిగ్ధత నెలకొంది. టీమ్ ఇండియా సహాయక కోచ్, రయాన్ టెన్ డోషెట్ గురువారం నాడు పంత్ ఫిట్‌నెస్ గురించి అప్‌డేట్ ఇచ్చారు. మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు పంత్ నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తాడని, అయితే అతని వికెట్ కీపింగ్ పరిస్థితి ఇంకా స్పష్టంగా లేదని ఆయన స్పష్టం చేశారు. టెన్ డోషెట్ మాట్లాడుతూ, “రిషబ్ లార్డ్స్ టెస్ట్‌లో వేలికి గాయంతో రెండు ఇన్నింగ్స్‌లలోనూ బ్యాటింగ్ చేశాడు. ఇప్పుడు అతని వేలి గాయం కాస్త తగ్గింది. మునుపటి కంటే మెరుగ్గా ఉంది. అతను మాంచెస్టర్‌లో అందుబాటులో ఉంటాడని మేము ఆశిస్తున్నాము. బ్యాట్స్‌మెన్‌గా అతని ఆడటం దాదాపు ఖాయం, కానీ కీపింగ్ గురించి తుది నిర్ణయం త్వరలో తీసుకుంటాం.” అని అన్నారు.

లార్డ్స్ టెస్ట్‌లో గాయపడిన రిషబ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ చేశాడు, దీనివల్ల భారతదేశం ప్లేయింగ్ 11లో సమతుల్యత దెబ్బతింది. జట్టు నిర్వహణ ఇప్పుడు అలాంటి పరిస్థితులను మళ్లీ కోరుకోవడం లేదు. అందుకే పంత్ వికెట్ కీపింగ్ విషయంలో ఎటువంటి రిస్క్ తీసుకోకూడదని భావిస్తున్నారు. టెన్ డోషెట్ మాట్లాడుతూ, “కీపింగ్ అతనే చేయాలని అనుకుంటున్నాం. మ్యాచ్ మధ్యలో జట్టు మళ్లీ కీపర్‌ను మార్చాలని మేము కోరుకోవడం లేదు. అందుకే మేము జాగ్రత్తగా ఉంటున్నాం.” అని అన్నారు. ఇప్పుడు ఉన్న సమాచారం ప్రకారం, రిషబ్ పంత్ తన గాయంతో ఎటువంటి ప్రాక్టీస్ చేయలేదు. వేలికి విశ్రాంతి ఇవ్వడం మంచిదని భావించాడు. మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు పూర్తిగా ఫిట్‌గా ఉండటమే దీని లక్ష్యం. అతను ఫిట్‌గా ఉంటే, మాంచెస్టర్ టెస్ట్‌లో ఆడతాడు. రెండు పాత్రలను(కీపింగ్, బ్యాటింగ్) పోషించవచ్చు. ప్రస్తుతం భారత్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-2తో వెనుకబడి ఉంది. అటువంటి పరిస్థితిలో, పంత్ ఉండటం జట్టుకు నిర్ణయాత్మకంగా మారవచ్చు, అది బ్యాట్‌తో పరుగులు సాధించడం లేదా స్టంప్స్ వెనుక అద్భుతాలు చేయడం. మాంచెస్టర్ టెస్ట్ ప్లేయింగ్ 11లో పంత్ పేరు దాదాపు ఖాయమని భావిస్తున్నారు, కానీ అతను వికెట్ కీపింగ్ కూడా చేస్తాడా, లేదా జట్టు మరే ఇతర ప్రత్యామ్నాయంతో బరిలోకి దిగుతుందా? తుది ఫిట్‌నెస్ పరీక్ష తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకుంటారు. భారత జట్టు ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడ్డాడు. సాయి సుదర్శన్ బంతిని అర్ష్‌దీప్ వైపు ఆడాడు, ఆపడానికి ప్రయత్నిస్తుండగా అతని ఎడమ చేతికి గాయమైంది. టీమ్ ఇండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్చేట్ అర్ష్‌దీప్ గాయాన్ని ధృవీకరించాడు. ద్యూచ్ మాట్లాడుతూ, ‘బౌలింగ్ చేస్తున్నప్పుడు బంతి అతని(అర్ష్‌దీప్) చేతికి తగిలింది. బంతిని ఆపడానికి ప్రయత్నిస్తుండగా అర్ష్‌దీప్ చేయికి గాయపడింది’ అని అన్నారు. అసిస్టెంట్ కోచ్ ఇంకా మాట్లాడుతూ, ‘గాయం ఎంత పెద్దదో చూడాలి. వైద్య బృందం అతన్ని డాక్టర్ వద్దకు తీసుకెళ్లింది, అతనికి కుట్లు అవసరమా లేదా అని చూద్దాం. రాబోయే కొన్ని రోజులు మన తదుపరి ప్రణాళికకు ముఖ్యమైనవి కానున్నాయి’. అన్నారు.




# జడేజా రాణించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది

ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన మూడవ టెస్ట్ మ్యాచ్ లార్డ్స్‌లో జరిగింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు 22 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు భారత్ గెలవడానికి 193 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. కానీ ప్రతిస్పందనగా భారత జట్టు 170 పరుగులు చేసి ఆలౌట్ అయింది. రెండవ ఇన్నింగ్స్‌లో టీం ఇండియా బ్యాట్స్‌మెన్ ఎవరూ క్రీజులో ఉండి బ్యాటింగ్ చేయలేకపోయారు. దీంతో చివరికి ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేయాలని ఇంగ్లాండ్ నిర్ణయించుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 387 పరుగులు చేయగలిగింది. ఇంగ్లాండ్ తరఫున జో రూట్ తొలి ఇన్నింగ్స్‌లో అత్యధికంగా 104 పరుగులు చేశాడు. అతనితో పాటు, జేమీ స్మిత్ 51 పరుగులు, బ్రైడాన్ కార్స్ 56 పరుగులు అందించారు. దీనికి ప్రతిస్పందనగా, టీం ఇండియా కూడా తొలి ఇన్నింగ్స్‌లో 387 పరుగులు చేయగలిగింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ తరఫున కెఎల్ రాహుల్ సెంచరీ సాధించగా, అతనితో పాటు రిషబ్ పంత్ 74 పరుగులు, రవీంద్ర జడేజా 72 పరుగులు చేశారు. ఇంగ్లాండ్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు, వారి బ్యాట్స్‌మెన్ అక్కడ కూడా ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయారు. రెండో ఇన్నింగ్స్‌లో, ఇంగ్లీష్ జట్టు వరుసగా వికెట్లు కోల్పోతూనే ఉంది. అక్కడ కూడా జో రూట్ జట్టు తరఫున అత్యధికంగా 40 పరుగులు చేశాడు. అతనితో పాటు కెప్టెన్ బెన్ స్టోక్స్ 33 పరుగులు, హ్యారీ బ్రూక్ 23 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ తరఫున వాషింగ్టన్ సుందర్ అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టాడు. జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ జట్టు 192 పరుగులు చేయగలిగింది. ఈ టెస్ట్ సిరీస్‌లో టీం ఇండియా బ్యాట్స్‌మెన్ ప్రదర్శన చూస్తుంటే.. 193 పరుగుల లక్ష్యాన్ని భారత్ చాలా సులభంగా చేరుకుంటుందని అంతా భావించారు. కానీ టెస్ట్ మ్యాచ్‌లో నాల్గవ ఇన్నింగ్స్ ఒత్తిడి వేరే స్థాయిలో ఉంటుంది. భారత్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు కూడా ఇలాంటిదే కనిపించింది. నాల్గవ ఇన్నింగ్స్‌లో, భారత బ్యాట్స్‌మెన్ ఒత్తిడికి లోనయ్యారు. యశస్వి జైస్వాల్ అయినా, శుభ్‌మాన్ గిల్ అయినా, కరుణ్ నాయర్ అయినా, ఎవరూ క్రీజులో ఉండి బ్యాటింగ్ లో రాణించలేకపోయారు. టాప్ ఆర్డర్‌లో కెఎల్ రాహుల్, లోయర్ ఆర్డర్‌లో రవీంద్ర జడేజా జట్టును గెలిపించడానికి తీవ్రంగా శ్రమించారు. కానీ వారికి మరే ఇతర బ్యాట్స్‌మన్ నుండి సపోర్ట్ లేకుండా పోయింది. చివరికి మొత్తం భారత జట్టు 170 పరుగులకే పరిమితమైంది. ఇంగ్లాండ్ తరఫున ఆర్చర్ రెండవ ఇన్నింగ్స్‌లో అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టగా.. బెన్ స్టోక్స్, బ్రైడాన్ కార్స్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. ఈ ఇన్నింగ్స్‌లో జడేజా హీరోగా నిలిచారు. 181 బంతుల్లో 61 పరుగులు చేసి అజేయంగా తిరిగి వచ్చాడు.

# రెజ్లింగ్‌లో భారత్‌కు స్వర్ణం!

పోలీయాక్ ఇమ్రే-వర్గా జానోస్ మెమోరియల్ 2025 రెజ్లింగ్ టోర్నీలో భారత రెజ్లర్ సుజీత్ కల్కల్ స్వర్ణ పతకం సాధించాడు. హంగేరీలోని బుడాపెస్ట్ వేదికగా గురువారం జరిగిన 65 కేజీల పురుషుల ఫ్రైస్టైల్ ఫైనల్లో సుజీత్ కల్కల్ 5-1 తేడాతో రహీమ్‌జాదేను ఓడించాడు. ఈ ఏడాది జరిగిన రెజ్లింగ్ ర్యాంకింగ్ సిరీస్‌ల్లో భారత్‌కు ఇదే తొలి స్వర్ణం కావడం విశేషం. అమ్మాన్, మంగోలియా వేదికగా జరిగిన రెజ్లింగ్ టోర్నీల్లో భారత రెజ్లర్లు పతకాలు సాధించకుండానే వెనుదిరిగారు. ఫైనల్లో సుజీత్ ఆరంభం నుంచే ఆధిపత్యం చెలాయించాడు. తొలి పిరియడ్‌లోనే ఒక యాక్టివిటీ పాయింట్ సాధించిన సుజీత్.. రెండో పిరియడ్ పూర్తయ్యేసరికి రెండు యాక్టివిటీ పాయింట్స్‌తో ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. ఆఖరి వరకు ఇదే జోరును కొనసాగించి విజయాన్ని సొంతం చేసుకున్నాడు. ఈ టోర్నీలో సుజీత్ తొలి రౌండ్‌లో 11-0 తేడాతో పారిస్ 2024 ఒలింపిక్స్ బ్రాంజ్ మెడలిస్ట్ అల్బేనియా రెజ్లర్




ఇస్లాం దుడాయేవ్‌ను ఓడించాడు. క్వార్టర్ ఫైనల్లో యూరోపియన్ రెజ్లర్, సిల్వర్ మెడలిస్ట్ ఖమ్జాత్ అర్సామెర్జూయెవ్‌ను చిత్తు చేశాడు. సెమీఫైనల్లో ఆర్మేనియాకు చెందిన వాజ్‌జెన్‌ను 6-1 తేడాతో ఓడించాడు. ఇదే టోర్నీలో పురుషుల 57 కిలోల విభాగంలో భారత్‌కు మరో పతకం దక్కింది. కాంస్య పోరులో భారత రెజ్లర్ రాహుల్ 4-0తో జర్మనీకి చెందిన నిక్లాస్ స్టెచెలేపై విజయం సాధించి బ్రాంజ్ దక్కించుకున్నాడు. అంతకుముందు జరిగిన క్వార్టర్-ఫైనల్లోరాహుల్ 5-3 తేడాతో కొరియాకు చెందిన కిమ్ సంగ్‌ను ఓడించాడు. కానీ సెమీఫైనల్లోరాహుల్ 6-7 తేడాతో అమెరికా రెజ్లర్ ల్యూక్ జోసెఫ్ చేతిలో ఓటమిపాలయ్యాడు. ఇతర పోటీల్లో భారత్‌కు చెందిన ఉదిత్(61 కిలోల విభాగం), విక్కీ(97 కిలోల విభాగం) ఓటమిపాలయ్యారు. ఈ టోర్నీలో పొందే ర్యాంకింగ్ పాయింట్స్.. ఈ ఏడాది సెప్టెంబర్‌లో క్రొయేషియాలోని జాగ్రెబ్ వేదికగా జరిగే వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో సీడింగ్ పొందేందుకు ఉపయోగపడుతాయి.

### సిరాజ్‌పై అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే

# ప్రశంసల జల్లు

టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్‌పై అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే ప్రశంసల జల్లు కురిపించాడు. సిరాజ్.. టీమిండియా బౌలింగ్ సింహం అని కొనియాడాడు. అతని అంకిత భావం, పోరాట స్పూర్తి అద్భుతమన్నాడు. సిరాజ్ వంటి ఆటగాడు జట్టులో ఉండటం టీమిండియా అదృష్టమని తెలిపాడు. ఎన్ని ఓవర్లు వేసినా అలిసిపోడని, జట్టు కోసం అదనపు బాధ్యత తీసుకునేందుకు ఎప్పుడూ ముందుంటాడని చెప్పుకొచ్చాడు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో సిరాజ్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడిన సిరాజ్ 32 సగటుతో 13 వికెట్లు తీసాడు. జస్ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో (6/70) ఆరు వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. లార్డ్స్ టెస్ట్‌లో బ్యాట్‌తోనూ జడేజాతో కలిసి టీమిండియా విజయం కోసం పోరాడాడు. కానీ దురదృష్టవశాత్తు ఆఖరి వికెట్‌గా వెనుదిరగడంతో భారత్‌కు ఓటమి తప్పలేదు. నాలుగో టెస్ట్ బుధవారం నుంచి మాంచెస్టర్ వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన ర్యాన్ టెన్ డస్కాటే.. సిరాజ్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుతూ ప్రశంసల జల్లు కురిపించాడు. ‘ మహమ్మద్ సిరాజ్ వంటి ఆటగాడు జట్టులో ఉండటం టీమిండియా అదృష్టం. ఒక ఫాస్ట్ బౌలర్‌గా అతని నుంచి మనం ఆశించే ఫలితం ఎప్పుడూ రాకపోవచ్చు. కానీ మనస్ఫూర్తిగా చెబుతున్నా అతను ఓ సింహం. అతను బంతిని అందుకున్న ప్రతీసారి ఏదో జరగబోతుందని అనిపిస్తుంది. అతను ఎప్పుడూ వర్క్‌లోడ్‌ను తగ్గించుకునేందుకు ప్రయత్నించడు.



అయితే అతని పనిభారాన్ని జాగ్రత్తగా సమన్వయం చేయాల్సిన బాధ్యత మాపై ఉంది. అతను అత్యుత్తమ ప్రదర్శన చేయడానికి కావాల్సిన ఫిట్‌నెస్‌తో ఉన్నాడా? అనేది మేం నిర్ధారించుకోవాలి. కొన్నిసార్లు అతను ఆడటానికి సిద్ధంగా ఉన్నా.. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా రెస్ట్ ఇవ్వాల్సి ఉంటుంది.’అని ర్యాన్ టెన్ డస్కాటే చెప్పుకొచ్చాడు. మాంచెస్టర్ వేదికగా జరిగే నాలుగో టెస్ట్‌తో చివరి మ్యాచ్‌కు సంబంధించిన బౌలింగ్ కాంబినేషన్‌పై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ర్యాన్ టెన్ తెలిపాడు. ‘మ్యాచ్ టైమ్ వరకు బౌలింగ్ కాంబినేషన్‌పై తుది నిర్ణయం తీసుకుంటాం. ముఖ్యంగా అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించే విషయాన్ని పరిశీలిస్తున్నాం. అతను మా ప్రణాళికలో ఉన్నాడు. కానీ పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తరహాలోనే సిరాజ్ ఎప్పుడూ ఎక్స్‌ట్రా ఓవర్ వేసేందుకు సిద్ధంగా ఉంటాడు. ఇలాంటి అటిట్యూడ్‌తో ఉండే ఆటగాళ్లు చాలా అరుదు. కొన్నిసార్లు సిరాజ్ బాధ్యత తీసుకునే ప్రయత్నం చేసినా.. అడ్డుకోవాల్సిన బాధ్యత మేనేజ్‌మెంట్‌పై ఉంది.’అని ర్యాన్ టెన్ డస్కాటే తెలిపాడు. 2023 నుంచి టీమిండియా 27 టెస్ట్ మ్యాచ్‌లు ఆడగా ఇందులో సిరాజ్ 24 మ్యాచ్‌లు ఆడాడు. అతను ఇప్పటి వరకు 569.4 ఓవర్లు బౌలింగ్ చేశాడు. మరే భారత బౌలర్ కూడా ఇన్ని ఓవర్లు వేయలేదు. ఈ రెండేళ్ల సమయంలో ప్రపంచ క్రికెట్‌లో సిరాజ్ కంటే ముందు ప్యాట్ కమిన్స్(721.2 ఓవర్లు), మిచెల్ స్టార్క్(665.1) మాత్రమే ఎక్కువ బౌలింగ్ చేశారు. ఈ గణంకాలే సిరాజ్ ఫిట్‌నెస్‌కు అద్దం పడుతున్నాయి.

# ఇషాన్ కిషన్‌కు సన్‌రైజర్స్ గుడ్ బై?

ఐపీఎల్ 2025 సీజన్‌లో తీవ్రంగా నిరాశపర్చిన సన్‌రైజర్స్ హైదరాబాద్ అప్‌కమింగ్ సీజన్‌పై ఫోకస్ పెట్టింది. టైటిలే లక్ష్యంగా జట్టును తయారు చేస్తోంది. ఇప్పటికే కొత్త బౌలింగ్ కోచ్‌గా టీమిండియా మాజీ పేసర్ వరుణ్ ఆరోన్‌ను నియమించింది. జట్టు ప్రక్షాళనపై కూడా ఫోకస్ పెట్టింది. జట్టులో కొనసాగించే ఆటగాళ్లతో పాటు రిలీజ్ చేసే ఆటగాళ్ల జాబితాను రూపొందిస్తోంది. రిటెన్షన్ ప్రక్రియకు ముందే ట్రేడింగ్ విండో ద్వారా ఆటగాళ్లను మార్చుకునే వెసులు బాటు కూడా పరిశీలిస్తోంది. ట్రేడింగ్ విండో ద్వారా కోల్‌కతా నైట్‌రైడర్స్ స్టార్ బ్యాటర్ వెంకటేష్ అయ్యర్‌ను జట్టులోకి తెచ్చుకోవాలని సన్‌రైజర్స్ భావిస్తున్నట్లు జాతీయ మీడియాలో పలు కథనాలు వచ్చాయి. వెంకటేష్ అయ్యర్‌కు బదులు ఇషాన్ కిషన్‌ను ఇచ్చేందుకు సన్‌రైజర్స్ హైదరాబాద్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరోవైపు వెంకటేశ్ అయ్యర్‌ను వదులుకునేందుకు కేకేఆర్ ట్రేడింగ్ విండో ఓపెన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో వెంకటేశ్ అయ్యర్‌ను కేకేఆర్.. రూ. 23.75 కోట్ల భారీ దరకు కొనుగోలు చేసింది. కానీ అతను దారుణంగా విఫలమయ్యాడు. 20 పరుగుల సగటుతో 142 పరుగులు మాత్రమే చేశాడు. మరోవైపు ఇషాన్ కిషన్ 354 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ ఉంది. అయితే చాలా మ్యాచ్‌ల్లో ఇషాన్ కిషన్ విఫలమయ్యాడు. అతని వైఫల్యం సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయవకాశాలను ప్రభావితం చేసింది. క్యాష్ డీల్ ద్వారా వెంకటేష్ అయ్యర్ తీసుకోవడానికి సన్‌రైజర్స్ ప్రయత్నం చేయవచ్చని కూడా ప్రచారం జరుగుతోంది. ట్రేడింగ్ ద్వారా సంజూ శాంసన్ తీసుకోవాలని సీఎస్‌కే ప్రయత్నిస్తున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. రిషభ్ పంత్ కోసం ఢిల్లీ ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ కథనాలపై సంబంధిత ఫ్రాంచైజీలు ఇప్పటి వరకు ఎలాంటి కామెంట్ చేయలేదు. ఆటగాళ్లను ఒక జట్టు నుంచి మరో జట్టుకు పరస్పర అంగీకారంతో మార్చుకోవడాన్ని ట్రేడింగ్ అంటారు. ఐపీఎల్‌లో ట్రేడింగ్ రెండు దశల్లో జరుగుతుంది. తొలి దశ.. ఐపీఎల్ సీజన్ ముగిసిన ఏడు రోజుల తర్వాత ట్రేడింగ్ విండో ఓపెన్ అవుతుంది. తదుపరి సీజన్ కోసం వేలం నిర్వహించే వారం రోజుల ముందుకు వరకు ఇది కొనసాగుతోంది. ఈ సమయంలో ఫ్రాంచైజీలు.. ఆటగాళ్ల




కోసం సంప్రదింపులు జరుపుకోవచ్చు. రెండో దశ.. ఐపీఎల్ వేలం ముగిసిన మరుసటి రోజు ఓపెన్ అవుతుంది. తదుపరి ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి 30 రోజుల ముందు వరకు కొనసాగుతోంది. ఆల్-క్యాష్ డీల్స్ : ఒక జట్టు కావాల్సిన ఆటగాడి కోసం అతని పాత జట్టుకు డబ్బు చెల్లిస్తుంది. గతంలో హార్దిక్ పాండ్యా(గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబైకి), కామెరూన్ గ్రీన్(ముంబై ఇండియన్స్ నుంచి ఆర్‌సీబీ) వంటి ఆటగాళ్ల ట్రేడ్‌లు ఈ విధంగానే జరిగాయి. ప్లేయర్ స్వాప్స్: రెండు జట్లు ఆటగాళ్లను ఒకరికొకరు మార్చుకుంటాయి. దేవదత్ పడిక్కల్, ఆవేశ్ ఖాన్ ఇలానే ఒక జట్టు నుంచి మరొక జట్టుకు మారారు. ఆటగాడిని ట్రేడ్ చేసినప్పుడు సదరు ఆటగాడి ధరను టీమ్ సాలరీ పర్స్ నుంచి కట్ చేస్తారు. అదే సమయంలో విక్రయించే జట్టుకు ఆ మొత్తం జమవుతుంది. అవసరమైతే ఎక్కువ జీతం ఇవ్వడానికి కూడా ఫ్రాంచైజీలు సిద్ధపడుతాయి. అయితే ఇందుకు బీసీసీఐ అనుమతి అవసరం. విదేశీ ఆటగాళ్లను ట్రేడ్ చేయాలంటే వారి దేశ క్రికెట్ బోర్డుల అనుమతి అవసరం.

# బుమ్రా ఆడినప్పుడే భారత్ ఎక్కువ మ్యాచ్‌ల్లో ఓడిపోయింది!

## ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ డేవిడ్ లాయిడ్

ఇంగ్లాండ్ పర్యటనలో మూడు మ్యాచ్‌ల తర్వాత ఆతిథ్య జట్టు 2-1తో లీడ్‌లో కొనసాగుతోంది. ఇక భారత్- ఇంగ్లాండ్ మధ్య జూలై 23న నాలగో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌కు ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియం వేదిక కానుంది. ఇందులో నెగ్గి సిరీస్‌ను సమం చేయాలని భారత్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా జట్టు కూర్పుపై అందరి దృష్టి నెలకొంది. అయితే స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వర్క్ లోడ్ కారణంగా ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌లే ఆడుతాడని మేనేజ్‌మెంట్ ఇప్పటికే చెప్పింది. చెప్పినట్లే తొలి మ్యాచ్‌లో ఆడిన బుమ్రా, రెండో టెస్టులో బెంచ్‌కు పరిమితమయ్యాడు. ఇక లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో మళ్లీ బరిలోకి దిగాడు. ఇక మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో బుమ్రా ఏదైనా ఒకే మ్యాచ్‌లో ఆడే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం వెనుకంజలో ఉన్న టీమ్‌ఇండియా సిరీస్ నెగ్గాలంటే తదుపరి రెండు టెస్టుల్లోనూ విజయం




సాధించాల్సిందే. ఈ లెక్కన బుమ్రా తదుపరి రెండింట్లో ఏ టెస్టులో ఆడతాడని ఆసక్తి నెలకొంది. అయితే ఇలాంటి పరిస్థితుల్లో బుమ్రా విషయంలో టీమ్‌ఇండియా తమ ప్లాన్ మార్చుకోవాలని ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ డేవిడ్ లాయిడ్ అన్నాడు. ఈ సిరీస్‌లో బుమ్రా మూడు మ్యాచ్‌లే ఆడతాడని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశాడు. అయితే ఈ సిరీస్‌లో ఇప్పటివరకు బుమ్రా ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ భారత్ ఓడిందని, ఎడ్జ్‌బాస్టన్‌లో విజయం సాధించిన టెస్టులో అతడు ఆడలేదని పేర్కొన్నాడు. “బుమ్రా ఐదింట్లో మూడు టెస్టులే ఆడతాడని గంభీర్ చెప్పాడు. అంటే వాళ్లకు అతడి విషయంలో ఓ ఛాయిస్ ఉంది. బుమ్రా ఇప్పటికే రెండు మ్యాచ్‌లు ఆడాడు. ఇంకా ఈ సిరీస్‌లో రెండు టెస్టులు ఆడాల్సి ఉంది. గంభీర్ చెప్పినట్లు బుమ్రా నాలుగో మ్యాచ్‌లో ఆడి, ఒకవేళ ఇందులో టీమ్‌ఇండియా నెగ్గితే సిరీస్ 2-2తో సమం అవుతుంది. అప్పుడు బుమ్రాను ఐదో టెస్టులోనూ ఆడించాలనుకుంటారు”“కానీ భారత్ ఓడిపోతే సిరీస్ 3-1గా మారుతుంది. అప్పుడు ఆఖరి మ్యాచ్‌లో బుమ్రా ఆడడు. అయితే ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే? బుమ్రా ఆడనప్పటి కంటే అతడు ఆడినప్పుడే టీమ్‌ఇండియా ఎక్కుగా ఓడిపోతుంది. అయినా అతడు ప్రపంచంలో అత్యుత్తమ బౌలర్. కానీ, అతడి బౌలింగ్ యాక్షన్ ఇబ్బందిగా ఉంటుంది” అని లాయిడ్ అన్నాడు.

కాగా, ఈ సిరీస్‌లో బుమ్రా రెండు మ్యాచ్‌ల్లో 12 వికెట్లు పడగొట్టాడు. ఇందులో రెండుసార్లు 5 వికెట్ల ప్రదర్శన చేశాడు. అయిచతే దరదృష్టవశాత్తు టీమ్‌ఇండియా ఈ టెస్టుల్లోనూ ఓటమిపాలైంది. దీంతో బుమ్రా తదుపరి రెండింట్లో ఏ మ్యాచ్‌లో ఆడతాడని ఆసక్తి నెలకొంది. ఇక 2018లో బుమ్రా టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. ఇప్పటిదాకా 47 టెస్టుల్లో టీమ్‌ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. అయితే అందులో భారత్ 20 మ్యాచ్‌ల్లోనే నెగ్గింది. 23 టెస్టుల్లో ఓడింది. ఇక బుమ్రా డెబ్యూ తర్వాత అతడు లేకుండా టీమ్‌ఇండియా 27 మ్యాచ్‌లు అడితే అందులో 19 నెగ్గింది.




# గ్రామీణ నేపథ్యంతో వచ్చిన... కొత్తపల్లిలో ఒకప్పుడు మూవీ

అప్పుడప్పుడూ పరిమిత వ్యయంతో రూపొందుతున్న సినిమాలూ విడుదలై అదృష్టాన్ని పరీక్షించుకుంటూ ఉంటాయి. వినూత్నమైన కథలే వీటి బలం. ఆ తరహాలో పరిమిత వ్యయంతో రూపొందిన సినిమానే 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. 'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపశ్య' సినిమాల నిర్మాణం వెనక ఉన్న ప్రవీణ పరుచూరి... మెగాఫోన్ చేతపట్టి ఈ సినిమాని తెరకెక్కించారు. రామకృష్ణ (మనోజ్ చం) ఇంటర్ వరకూ చదువుకున్న కుర్రాడు. కొత్తపల్లిలో అందరికీ వడ్డీలకు అప్పులు ఇచ్చే అప్పన్న (రవీంద్ర విజయ్) దగ్గర సహాయకుడిగా పనిచేస్తుంటాడు. ప్రత్యేకంగా రికార్డింగ్ డాన్స్ స్టూడియో కూడా ఉంటుంది. ఊరి పెద్ద అయిన రెడ్డి (బెనర్జీ) మనవరాలు సావిత్రి (మౌని) అంటే రామకృష్ణకు ఇష్టం. తన ప్రేమకి సాయం చేయాలని... తామిద్దరినీ కలపాలని సావిత్రి స్నేహితురాలైన అందం అలియాస్ ఆదిలక్ష్మి (ఉషా బోనె)ని కోరతాడు. ఆ విషయం గురించే ఊళ్లోని గడ్డి వాము దగ్గర కలిసి మాట్లాడుతుండగా కథ అడ్డం తిరుగుతుంది. రామకృష్ణకీ, అందంకీ మధ్య సంబంధం ఉందని, ఇద్దరికీ పెళ్లి చేయాలని పంచాయతీ తీర్మానం చేస్తుంది. అందంతో పెళ్లికి ఏమాత్రం ఇష్టపడని రామకృష్ణ ఏం చేశాడు? తాను ప్రేమించింది సావిత్రినని చెప్పాడా, లేదా? రామకృష్ణకి ఈ విషయంలో సాయం చేసేందుకు వచ్చిన వ్యక్తి ఎవరు? వడ్డీలకి అప్పులు ఇస్తూ జలగలా పీల్చిన అప్పన్న ఊరి జనాలకి దేవుడు ఎలా అయ్యాడు? తదితర విషయాలు తెలియాల సమాహారంగా కథ నడుస్తుంది. గ్రామాల్లోని సామాజిక, రాజకీయ స్థితిగతులు, విశ్వాసాల్ని ప్రతిబింబిస్తూ సాగే కథ ఇది. వ్యంగ్యం, సామాజిక వ్యాఖ్యానం ఇందులో కీలకం. గ్రామీణ నేపథ్యం, అక్కడ అమాయకత్వం నింపుకొన్న పాత్రలు, అవి పండించే స్వచ్ఛమైన హాస్యం, డ్రామా చాలావరకూ సినిమాని ఆసక్తికరంగా మార్చేశాయి. దేవుడంటే నిజమో, అబద్ధమో కాదు... నమ్మకం అని చెప్పిన తీరు, సృష్టించడమే కాదు, నాశనం చేయడం కూడా కష్టమే అని అని చెప్పిన వైనం ఆలోచింపజేస్తుంది. చాలావరకూ నిజాయతీగా చేసిన ఓ మంచి ప్రయత్నం అనిపిస్తుందీ సినిమా. అయితే చెప్పాలనుకున్న విషయాన్ని గాఢంగా, లోతుగా చెప్పడంలోనే తడబాటు కనిపించింది. అటు హాస్యానికి, ఇటు–సామాజికాంశాలకు సమన్యాయం చేయలేకపోయింది. ప్రథమార్ధం అంతా ఊరినీ, అందులోని పాత్రల్ని పరిచయం చేస్తూ సరదాసరదాగా సాగుతుంది. గడ్డివాము దగ్గర వ్యవహారం, విరామానికి ముందు సన్నివేశాలతో కథలో చోటు–చేసుకునే మలుపులు సినిమాని ఆసక్తికరంగా మార్చేస్తాయి. ద్వితీయార్ధంలో తాత్వికత ఎక్కువగా కనిపిస్తుంది. హాస్యం పాళ్లు తగ్గడం, కథ ఓ థ్రిల్లర్‌గా మలుపు తిరగడం, అవి వాస్తవికతకి దగ్గరగా లేకపోవడంతో సినిమా గాడి తప్పినట్టుగా అనిపిస్తుంది. అప్పన్నని దేవుడిగా మార్చే సన్నివేశాలు, నమ్మకాన్ని నాశనం చేయాలని కథానాయకుడు చేసే ప్రయత్నాలు, అవి బెడిసికొట్టే వైనం సినిమాటిక్‌గా అనిపిస్తాయి. ప్రేక్షకుడి కాలక్షేపానికి మాత్రం లోటులేదు.




# సప్త లోకాలను దాటుకుంటూ పోయాం

చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర' సినిమా స్టోరీపై ఇప్పటికే ఎన్నోసార్లు రూమర్స్ వచ్చాయి. తాజాగా వాటికి చెక్ పెడుతూ దర్శకుడు వశిష్ఠ దీని స్టోరీ లైన్ చెప్పేశారు. మనకు మొత్తం 14 లోకాలు ఉన్నాయి. పైన 7, కింద 7 ఉంటాయి. ఇప్పటి వరకూ ఈ 14 లోకాలను ఎవరికి తోచినవిధంగా వాళ్లు చూపించారు. యమలోకం, స్వర్గ, పాతాళలోకం.. ఇలా అన్నిటినీ చూశాం. విశ్వంభరలో నేను వీటన్నిటినీ దాటి పైకి వెళ్లా. బ్రహ్మదేవుడు ఉండే సత్యలోకాన్ని ఇందులో చూపించా. ఈ 14 లోకాలకు అదే బేస్. హీరో డైరెక్ట్‌గా ఆ లోకానికి ఎలా వెళ్తాడు? హీరోయిన్‌ను ఎలా తిరిగి తెచ్చుకుంటాడు?' అనేదే ఈ సినిమా కథ అని దర్శకుడు వివరించారు. ప్రస్తుతం ఈ విషయాన్ని చిరు అభిమానులతో పాటు సినీ ప్రియులు షేర్ చేస్తున్నారు. వాస్తవ ప్రపంచాన్ని తలపించేలా సెట్స్ వేసినట్లు గతంలోనే దర్శకుడు ఓ సందర్భంలో చెప్పారు. ఇప్పుడు కథను వివరించారు. దీంతో ఈ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రపంచంలోనే టాప్ వీఎఫ్ఎక్స్ కంపెనీలు దీనికోసం పనిచేస్తున్నాయి. ప్రపంచస్థాయి విజువల్ ఎఫెక్ట్స్ అందించాలన్నదే తపనతో పనిచేస్తున్నట్లు- వశిష్ఠ ఇప్పటికే తెలిపారు. వీఎఫ్ఎక్స్ సాయంతో సరికొత్త ప్రపంచాన్ని వెండితెరపై ఆవిష్కరించామని చిరంజీవిని ఇప్పటివరకూ చూడని పాత్రలో చూస్తారని అన్నారు. పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ సినిమాలో చిరంజీవి సరసన త్రిష, ఆషికా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే వీరిద్దరితో పాటు- నాగిని సీరియల్‌తో ఆకట్టుకున్న నటి మౌనీరాయ్‌తోనూ చిరు స్టెపులు వేయనున్నట్లు- సమాచారం. చిరంజీవి సూపర్ హిట్ సినిమా 'ఖైదీ'లోని రగులుతోంది మొగలిపొద.. పాట రీమేక్‌కు నాగినితో కలిసి చిరు మరోసారి మెస్మరైజ్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై అధికారిక ప్రకటన కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.

## రొమాంటిక్ సాంగ్ ఆఫ్ ది ఇయర్ 'నువ్వుంటే చాలే' - ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని లిరిక్స్ తో వివేక్ & మెర్విన్ మ్యూజిక్ లో అనిరుధ్ రవిచందర్ పాడిన 'ఆంధ్రా కింగ్ తాలూకా' ఫస్ట్ సింగిల్ రిలీజ్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని యూనిక్ ఎంటర్టైనర్ ఆంధ్రా కింగ్. మహేష్ బాబు పి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రానికి వివేక్ & మెర్విన్ సంగీతం అందించారు. ఫస్ట్ ట్రాక్ నువ్వుంటే చాలే ప్రోమోస్ పాట పై చాలా బజ్ క్రియేట్ చేశాయి. మేకర్స్ లిరికల్ వీడియోను రిలీజ్ చేయడంతో మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించారు.

ప్రేమకు హార్ట్ బీట్ ఉంటే అది 'నువ్వుంటే చాలే' లాగానే వుంటుంది. ఈ మెస్మరైజ్ సాంగ్ ఫస్ట్ నోట్ నుంచే మనల్ని అలరిస్తోంది. మ్యూజికల్ మ్యాజిక్, ఆర్కెస్ట్రేషన్, అకౌస్టిక్స్ అద్భుతంగా వున్నాయి. ఇది వెంటనే ఆల్–టైమ్ ఫేవరెట్ లవ్ సాంగ్స్ ప్లేలిస్టు లో చేరుతుంది.

రామ్ పోతినేని తొలిసారిగా లిరిక్ రైటర్ గా మారారు. నువ్వుంటే చాలే పాటలోని సాహిత్యం పోయెటిక్ గా వుంది. ప్రతి లైన్ మనసుని తాకుతుంది.



ప్రేమ నిజమైన నిర్వచనాన్ని కనుగొనడానికి హీరో చేసే ప్రయాణంలా అనిపిస్తుంది. ప్రేమని నిర్వచించలేమని, కేవలం అనుభవించగలమని తెలియజేస్తోంది. ఈ పాట ఒక చిన్న కథలా అనిపిస్తుంది. ఇది భావోద్వేగాలతో ప్రయాణించే అనుభూతిని ఇస్తుంది. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ వోకల్స్ కట్టిపడేశాయి. కోరస్‌లోని వోకల్ లేయర్స్ అద్భుతంగా వున్నాయి. హుక్ ఫ్రేజ్ మెమరబుల్ గా వుంది.

అద్భుతమైన రియల్ లోకేషన్స్ షూట్ చేసిన ప్రతి ఫ్రేమ్ ఒక పెయింటింగ్ లాగా కనిపిస్తుంది. రామ్ చర్మిషా, భాగ్యశ్రీ ఎలిగెన్స్ కలిసి, వారి కెమిస్ట్రీ ప్రేమని అనుభూతి చెందేలా చేసింది.మ్యూజికల్ ప్రమోషన్స్ లో భాగంగా రిలీజ్ చేసిన ఫస్ట్ సాంగ్ తోనే బ్లాక్ బస్టర్ కొట్టారు. నువ్వుంటే చాలే పాట అదిరి పోయింది.రామ్ పోతినేని బ్యూటిఫుల్ లిరిక్స్, అనిరుధ్ రవిచందర్ మెస్మరైజింగ్ వాయిస్, వివేక్ & మెర్విన్ సోల్ ఫుల్ కంపోజిషన్ తో సాంగ్ హ్యూజ్ బ్లాక్ బస్టర్ అయ్యింది. మనసుని కదిలించే ఈ పాట రొమాంటిక్ సాంగ్ ఆఫ్ ది ఇయర్ గా అలరిస్తోంది. కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తుండగా, రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# రామయణంలో సీతగా సాయిపల్లవి

### గ్లామర్ పాత్రలకు దూరంగా ఉన్నందునే ఎంపిక

భారతీయ పురాణేతిహాసం రామాయణం దశాబ్దాలుగా ఇటు వెండితెరపై, అటు బుల్లితెరపై ప్రేక్షకుల్ని అలరిస్తూనే ఉంది. ఇప్పటికే తెలుగుతో పాటు– వివిధ భారతీయ భాషల్లో రామాయణగాథ పలుమార్లు దృశ్యమానం అయిన విషయం తెలిసిందే. తాజాగా నితేశ్ తివారీ దర్శకత్వంలో 'రామాయణ' పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రంలో సీతారాముల పాత్రల్లో సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తున్నారు. రావణాసురుడిగా కన్నడ అగ్ర నటుడు యష్ కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే తొలిభాగానికి సంబంధించిన యాభైశాతం చిత్రీకరణ పూర్తయింది. పౌరాణిక ఇతిహాసాన్ని అత్యాధునిక టె–క్నాలజీతో తెరపైకి తీసుకురాబోతున్నారు మేకర్స్. 2026 దీపావళి కానుకగా తొలి పార్ట్ విడుదల చేయనున్నారు. ఇండియన్ సినిమా హిస్టరీలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రామాయణ' ఇప్పటికే అన్ని వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పౌరాణిక చిత్రంలోని పాత్రల ఎంపిక, –టె–క్నికల్ టీ–మ్, విజన్ అన్ని కలిపి గ్రాండ్ లెవల్లో రూపొందుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన చిన్న గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. ఇటీ–వల చిత్ర యూనిట్ కీలక విషయాలు వెల్లడించింది. ఇందులో ముఖ్యంగా రణ్‌బీర్ కపూర్ మరియు సాయిపల్లవి ఎంపికపై ఆసక్తికర విషయాలు తెలియజేశారు. రణ్‌బీర్‌ను రాముడిగా తీసుకోవడం వెనుక కారణం ఆయనలో ఉన్న అద్భుత నటనా నైపుణ్యం, సహజమైన ప్రశాంతత, ఆత్మవిశ్వాసం. రాముడి పాత్రక ఆయన సరిపోయాడని మేకర్స్ తెలిపారు. సాయిపల్లవిని సీతాదేవిగా ఎంపిక చేయడం వెనుక కారణం ఏంటంటే ఆమె గ్లామర్ పాత్రలకి దూరంగా ఉండటం, అందం కోసం ఎలాంటి సర్జరీలు చేయించుకోకపోవడం వంటి కారణాలే ప్రధానమని చెప్పారు. కృత్రిమ అందంకన్నా సహజత్వమే పెద్దదని, ఆమె రూపం ఆ పాత్రను నమ్మదగినదిగా చేస్తుందని పేర్కొన్నారు. రెండు పార్ట్‌లుగా రూపొందుతున్న రామాయణ మొదటి భాగం 2026లో దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రెండో భాగం 2027 దీపావళికి విడుదల కానుంది అని ఇప్పటికే నిర్మాతలు ప్రకటించారు. 'రామాయణ' కోసం దేశం మొత్తం ఎదురు చూస్తోంది. పాత్రల ఎంపిక, కథా నిర్మాణం, టెక్నికల్ డిపార్ట్‌మెంట్ పై భారీ నమ్మకం నెలకొంది.





# 8న విడుదలవుతున్న బకాసుర రెస్టారెంట్

తెలుగు సినీ ప్రియులకు ఈ ఆగస్టు 8న 'బకాసుర రెస్టారెంట్' పేరుతో ఓ ప్రత్యేక విందు సిద్ధమవుతోంది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరికీ మంచి విందు భోజనం ఆరగించిన అనుభూతి కలుగుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. తన నటన, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు పొందిన క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న ఈ చిత్రంలో వైవా హర్ష –టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య ప్రియ, ప్రాచీ ఠాకూర్, జబర్దస్త్ అప్పారావు తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



# లెజెండరీ 'గరివిడి లక్ష్మి'గా ఆనంది ఫస్ట్ లుక్ రిలీజ్ చేసిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ

ఇంటెన్స్ స్క్రీన్ ప్రెజెన్స్ ఆకట్టుకునే ఆనంది తన అప్ కమింగ్ మూవీ 'గరివిడి లక్ష్మి'లో అద్భుతమైన పాత్రలో కనిపించనుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం ఒక డీప్ కల్చర్ ని ప్రజెంట్ చేయబోతోంది. అర్థవంతమైన సినిమాలని రూపొందించడంలో పేరుపొందిన ఈ నిర్మాణ సంస్థ ఇటీవలే ఉత్తరాంధ్ర సంప్రదాయాలను అందంగా చూపిస్తూ జానపదం 'నల జిలకర మొగ్గ'తో అందరి మనసులు గెలుచుకుంది. ఇప్పుడు మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.



ఆనందిని లెజెండరీ 'గరివిడి లక్ష్మి' పాత్రలో పరిచయం చేశారు. హాఫ్ శారీ ధరించి, రిక్షాలో కూర్చున్న ఆనంది, ఒడిలో సంగీత వాయిద్యం హార్మోనియంతో చిరునవ్వుతో కనిపించడం ఆకట్టుకుంది. గరివిడి లక్ష్మి ఒక గొప్ప బుర్రకథ కళాకారిణి. 1990లలో ఉత్తరాంధ్ర ఫోక్ సాంప్రదాయాల్ని బతికించి, ప్రజల్లోకి తీసుకెళ్లినందుకు ఆమెకి ప్రత్యేకమైన గుర్తింపు వచ్చింది. ఆమె పేరే ఇప్పుడు ఆ ప్రాంత చరిత్రలో నిలిచిపోయింది.

'గరివిడి లక్ష్మి' గ్రామీణ జీవనానికి, సంగీత వారసత్వానికి అద్భుతమైన ట్రిబ్యూట్ లా ఉంటుంది. ఇది ఓ ఎమోషనల్ జర్నీ, మన సంస్కృతి మీద ప్రేమతో చేయబడ్డ ఎంటర్టైనర్.చరణ్ అర్జున్ సంగీతం అందించిన ఈ సినిమా, ఉత్తరాంధ్రని ఆవిష్కరిస్తూ మనసుని తాకేలా ఉంటుంది. జె. ఆదిత్య ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్.



## "కింగ్డమ్" సినిమాలోని 'అన్న అంటేనే..' పాట భావోద్వేగానికి గురిచేసింది - ఆనంద్ దేవరకొండ

విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న కింగ్డమ్ సినిమా ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇటీవల ఈ చిత్రం నుంచి 'అన్న అంటేనే..' అనే పాటను విడుదల చేశారు. అన్నాదమ్ముల అనుబంధం నేపథ్యంగా సాగే ఈ పాట ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. ఈ పాట వినగానే తను ఎమోషనల్ అయ్యానని తాజా ఇన్ స్టాగ్రామ్ పోస్ట్ లో ఆనంద్ దేవరకొండ పేర్కొన్నారు. 'నేను ఏదైనా సాధించగలను అని నాకన్నా ఎక్కువగా నమ్మి అండగా నిలబడే వ్యక్తి మా బ్రదర్. అన్నాదమ్ముల మధ్య ఉండే అనుబంధాలను గుర్తుచేసేలా ఈ పాట ఉంది..' అని తన పోస్ట్ లో పేర్కొన్నారు ఆనంద్ దేవరకొండ. ఈ పోస్ట్ లో సోదరుడు విజయ్ తో తీసుకున్న చిన్నప్పటి ఫోటోస్ షేర్ చేశారు.

## సార్ మేడమ్‌గా వస్తున్న నిత్యా, విజయ్ సేతుపతి

తమిళ నటుడు విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యా మీనన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తలైవన్ తలైవి'. తెలుగులో ఈ సినిమాను సార్‌మేడమ్ పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756